## అనుబంధం - 1

# అర్ధఫ్యూడల్ గురించి

దీనితో జరపరచిన అంశాలు భారతదేశంలో గ్రామీణ ప్రాంతాలలో భూస్వామ్య సామాజిక వ్యవస్థలో వచ్చిన మార్పులను అర్ధంచేసుకోవటానికి ఉపయోగపడుతుంది.

## భారత చరిత్రలో భౌగోళిక అంశాలు

భారతదేశంలో సంస్కృతుల అభివృద్ధి తీరును, వివేచనాత్మకంగా అవగాహన చేసుకోవడానికి భౌగోళిక అంశాలతో ఆరంభించాలి.

పశ్చిమ ఆసియా, ఉత్తర ఆఫ్రికాలోని నదీలోయ ప్రాంతాలు ఆఫ్రేషియా ప్రాంతంగా నాగరికత చిగురింపజేసిన ప్రధాన ఖండభాగాలుగా వున్నది. ఈ ప్రాంతంలోని సాంస్కృతిక అభివృద్ధి కారణంగా ప్రజలు తూర్పు ప్రాంతాలకు వలసవచ్చారు. భారతదేశ భౌగోళిక స్థితినిబట్టి యూరేషియాకు ఆనుకుని వుండడం వలన నిత్య ప్రవాస ప్రాంతంగా మారింది. ఇండియాలోని గంగాసింధూ మైదానాలు భౌతికంగా వున్న సరిహద్దు అవరోధాలు అసౌకర్యాలను అడ్డుపడకుండా జేశాయి. ఈ ఉపఖండంలో మానవ జీవితం ఆరంభమైన తీరుతెన్నులు దేశంలోని ఆదిమానవుడినిబట్టి, మానవ పరిణామాన్నిబట్టి ఊహించవచ్చు. దండయాత్ర చేసివచ్చిన వారంతా గంగా సింధూ మైదానాలలో తమ వ్యక్తిత్వాన్ని కోల్పోయి దేశ సంస్కృతులలో మిళితమైపోయి తమతోపాటు తెచ్చిన సంస్కృతులను భారతీయ సంస్కృతిలో విడదీయరానివిగా చేశారు. ఇందుకు మచ్చుతునకగా సింధు నాగరికతను పేర్కొనవచ్చు. తొలిదశలో పశ్చిమ ఆసియాతో సన్నిహిత సంబంధం గల యీ నాగరికత సింధులోయ ముద్ర పడి వికసించింది. ఉత్తరోత్తరా భారతీయ నాగరికతాభివృద్ధిపై దీని ప్రగాఢ ప్రభావం కనిపించింది.

**కోస్తాతీరాల ప్రభావం :** భారతదేశ సుదీర్ఘ కోస్తాతీరం అనేక అనుకూల రేవులతో ప్రధానాంశంగా వున్నది. పశ్చిమ ఆసియాలు, మధ్యధరా తీరానికి సంస్కృతుల మార్పిడితో యీ తీరప్రాంతం ప్రధాన పాత్ర వహించింది.

**ఏకాకి ప్రాంతాలు :** దేశంలోని మైదాన ప్రాంతాలు విశాలమైనవి. పశ్చిమ ఆసియాకు సింహద్వారాలుగా యీ ప్రాంతం వున్నది. ద్వీపకల్పంలో యీ మైదానప్రాంతాలు కొండలను, అడవులనూ చీల్చుకుంటూ నదీలోయలను వేరుచేస్తూ వుండడంతో తొలుత నివసించినవారు యితరులతో సంబంధంలేకుండా యీ ఏకాకిప్రాంతాలలో వున్నారు.

ఒకవైపున యూరప్‌కూ, మరోవైపున ఆఫ్రికా-ఆస్ట్రేలియాలకూ మధ్యస్త తీరుగా భారతదేశం పై లక్షణాలను కలిగివున్నట్లు చెప్పవచ్చు. పశ్చిమ ఆసియా, మధ్యధరా ప్రాంత సాంస్కృతిక ప్రభావాలు యూరప్‌పై నిరంతరంగా వుండేది.

ఆఫ్రికాలో విశాలమైన సహారా, కాలహారీ ఎడారుల మధ్య భూమధ్యరేఖ అడువులు వుండడంతో ఖండంలోని చాలాభాగం విడిపోయినట్లయి, అక్కడ నివసించేవారు ఆదిమ వ్యవసాయం, వేట స్థాయికి మించిపోలేకపోయారు. హిందూ మహాసముద్రం, మధ్యధరా తీరం తాకిన ప్రాంతాలవారు యీ స్థితి నుండి తప్పించుకున్నారు. ఉత్తర ఆఫ్రికా ప్రాంతాన్ని బాగా వాడుకున్నారు. రోమన్ సామ్రాజ్యానికి ముందు మానవులు ప్రకృతికి తోడై ఆ ప్రాంతాన్ని ఎడారిగా మార్చి నాగరితకు దూరంచేశారు. ఆస్ట్రేలియా ఏకాకిగా అయిపోయినప్పటికీ యూరప్ వలన విస్తరణతో ఈ ఏకాకితనం పోయింది. దీవులలో వున్న కొద్దిమందికే యీ ఏకాకితనం పరిమితమైంది.

**నదీముఖద్వారాలు :** ఇండియాలో, సింధు, గంగా, నర్మదా, తపతి, గోదావరి, కృష్ణా కావేరీ నదులు ప్రధానమైనవిగా వుండడం, వ్యవసాయదారులు భారీయెత్తున వీటిని వినియోగించుకోవడం ఆ ప్రాంతంలోని ఆదిమవాసులను కొండల్లోకీ, అడవుల్లోకీ నెట్టివేయడం జరిగింది. 20-40 అంగుళాల వర్షపాతం వున్న ప్రధాన నదీ ముఖద్వారాలాను ఆక్రమించుకుని వలసలుగా మార్చుకున్నారు. వర్షపాత ప్రాంతాలకూ,

పంటలకూ వున్న సంబంధాన్ని దేశపటంలో గమనించవచ్చు.

**ఏకాకి ప్రాంతాలు :** పై ప్రాంతాలతో పోల్చితే ఏకాకిగా వున్న కొన్ని ప్రాంతాలు గమనించవచ్చు. రవాణా రాకపోకలకు దూరంగానూ, భిన్నరీతులలో అభివృద్ధ చెందిన రీతులనూ యిక్కడ గమనించవచ్చు. ఆకర్షిత ప్రాంతాలతో పోల్చితే విడిగా వున్న యీ ఏకాకితనాన్ని కూడా స్వల్పంగా యిటీవల పోగొట్టారు.

**భౌతిక సంస్కృతి అభివృద్ధి రీతులు :** భౌతిక సంస్కృతి అభివృద్ధి తీరు అంతా ఉన్నత సంస్కృతుల వ్యాప్తిగా గ్రహించవచ్చు. క్షుద్ర సంస్కృతుల తొలగింపు తగ్గించివేయడం, ఏకాకిగా చేయడం, దేశంలోని భిన్న ప్రాంతాలలో, భిన్న సమయాలలో భిన్న సాంస్కృతిక స్థాయిలో జరిగింది. విభిన్న ప్రాంతాలలో భారీయెత్తున వ్యవసాయ సమూహాలు చూపెట్టిన సాంస్కృతిక వైవిధ్యమే యీ భిన్నత్వానికి కారణం. కాలానుగుణంగానూ, ప్రంతాలవారీగానూ, పెంపొందిన సంస్కృతి భౌగోళిక పరిస్థితుల దృష్ట్యా ప్రభావితమైంది. దీనికి సహజ అవరోధాలూ, మానవుల ఆటంకాలూ కూడా తోడ్పడ్డాయి. భారతీయ సంస్కృతిలో కనిపించే భిన్నత్వంలోని ఏకత్వం ఆసక్తికరంగా వుంటుంది.

ఈ సమాజంలో పరస్పర రక్షణ, నైతిక, భౌతిక సమైక్యత, ఉత్పత్తి మార్పిడి మొదలైన తీరులు గమనించవచ్చు. ఇదొక క్లిష్టమైన ఆర్థికరీతి.

**ప్రాంతీయాల భావన :** పశ్చిమ కోస్తా నుండీ, గంగా మైదానాల వరకు వింధ్య విభాగంగా పేర్కొనవచ్చు. ఇందులో సాత్పుర, వింధ్య, మహదేవ్ కొండలు, గవాళీగడ్, మైకెల్ హజారీబాగ్ శ్రేణులు, ఛోటా నాగపూర్, సింగూగెమ్, మాల్భూమ్ పీఠభూములు వున్నాయి. ఇక్కడ ఆదివాసులు ఎక్కువగా వున్నారు. వీరిలో బిల్లులూ, దంగులూ, గోండ్లు, సంతాలులు, ఒరియనులూ, బైగాలు, గడబలూ, మరియాలు పేర్కొనదగినవారు. పశ్చిమ ప్రాంతంతో ఢిల్లీ వరకూ వున్న ఆరావళీ పర్వతాలూ, సహ్యాద్రీ, పశ్చిమ కనుమలూ వున్నవి. ఇందులో భిల్లులూ, దంగులూ, ఒర్లితోడాలు, గురుంబర్, ఖదర్, కులియన్, మరుములూ వున్నారు. తూర్పు ప్రాంతంలో వింధ్యను తాకుతూ తూర్పుకనుమలు తూర్పుతీరాన వున్నవి. ఇవి దక్షిణాదిలో పశ్చిమ కనుమలు తాకుతున్నవి. వీటిలో నవరులూ, బైగాలు, చెంచులు, రెడ్లు, యానాదులూ వున్నారు.

దేశంలో జాతి అధ్యయనాలు ఆధునిక పద్ధతులలో తగినంతగా సాగలేదు. దట్టమైన అరణ్యాలకూ, వర్షపాతం గల అడువలకూ ఆదిమవాసి కేంద్రాలుగా సన్నిహిత సంబంధం చూడవచ్చు. భౌతిక, సాంస్కృతిక పరిసరాలలో మనుగడ సాగించిన ఆదివాసులు అందులో పొందికగా యిమిడిపోయారు. ఈ అడవుల, కొండల ప్రధాన్యతను గమనించవలసి వుంటుంది. మైదాన ప్రాంతల ప్రజల విస్తరణ ఒతితడికి తటుటకుని ఆదివాసులు నిలవగలిగారు.

పశ్చిమాన ఆరావళీ, మధ్య వింధ్య, తూర్పున గంగా మైదానం, మాల్యా పీఠభూములు, అంతా చంబల్, బానస్, సిప్రా, సోనా నదులతో జలమయమై త్రిభుజాకారంలో వుంటుంది. వింధ్యకు దక్షిణాన కృష్ణా, గోదావరి నదీ తీరాలూ, మహారాష్ట్ర దక్కన్ ప్రాంతాలూ వున్నవి. ఈ రెండు నదుల మధ్య ఆంధ్ర వున్నది. కృష్ణాకు దక్షిణాన, తూర్పు పశ్చిమ కనుమల మధ్య త్రిభుజాకారం మైసూరు ప్రాంతాన్ని కర్ణాటకగా పేర్కొంటున్నారు. దక్షిణాన కావేరి నది వున్నది. నాగర్ కొండలు, పులికాట్ సరస్సు, తూర్పు ప్రాంతాన్ని కేరళగా పేర్కొంటారు. మహానది లోయ పరిసరాలను ఒరిస్సా అంటున్నారు. పశ్చిమ తీరప్రాంతంలోని ఉత్తర భాగాన్నీ, ద్వీపకల్ప ప్రాంతాన్ని సౌరాష్ట్రగానూ, రాజస్థాన్ సరిహద్దు ప్రాంతాన్ని గుజరాత్‌గానూ పేర్కొన్నారు. ఆరావళీ పర్వశ్రేణుల యిరువైపుల మేవార్, మార్వార్ వున్న గంగాతీర ప్రాంతంలో బీనస్ నది మేవార్ ప్రాంతాన్ని ఆవరిస్తున్నది. పర్వతశ్రేణికి పశ్చిమాన మార్వార్ వున్నది.

**భాష, భౌగోళిక ప్రాంతాల సమన్వయం :** పైన పేర్కొన్న ప్రాంతాలు ఇరుగుపొరుగు ప్రాంతాలలో కలుస్తూ పోతున్నవి. దేశంలోని భాషా ప్రాంతాలకు ఇవి సరిపోతున్నవి. సమాజ సంప్రదాయం నుండి భాష పుట్టింది. ఆలోచనా రీతులకనుగుణంగా అది స్పందిస్తుంది. ఆధునిక భాషా ప్రాంతాలు భౌగోళిక స్థితిగతుల ననుసరించి జనించాయి. రాజకీయ వాతావరణంలో నేడున్న స్థితికి జేరుకున్నాయి. దీని ఫలితంగానే కృష్ణా, గోదావరీ ప్రాంతాల కలయికగానూ, గుజరాత్ ప్రాంతంగానూ రూపొందాయని తెలుసుకోవాలి. కృష్ణా, గోదావరి లోయలకు ఒకవైపున మహారాష్ట్ర మరొకవైపున ఆంధ్ర వున్నవి. స్పేట్ ఇలా రాశాడు: హైదరాబాదు రాష్ట్రం

మరత్వాడా, తెలంగాణాగా విభజన కావడం చలా అరుదైన గుర్తింపుగా భావించాలి. మరాఠీ భాష రెండు సరిహద్దుల్లో (హైదరాబాద్ రాష్ట్రం) వున్నది.

అలా కలిసిపోయిన చోట సాంస్కృతిక శక్తుల సమైక్యతా, వికాసం గమనించవచ్చు. ఆంధ్రాలో చాలాభాగం నాలుగు శతాబ్దాలు పరిపాలించిన తూర్పు చాళుక్య సామ్రాజ్యంలో భౌగోళిక శక్తుల కారణంగా అక్కడి వ్యక్తిత్వ వికాసం చూడవచ్చు. 8, 11 శతాబ్దాల సాహిత్య పుటలలో తెలుగుభాష కనిపించి సాహిత్య స్థాయిని సమకూర్చుకున్నది. ఆంధ్రుల సాంస్కృతిక సమైక్యతకు యిది దారితీసింది.

## ఉపఖండంలో భిన్నత్వం - ఏకత్వం

భారతదేశం ఏకాకిగా వు,డడం ఒక సాపేక్షక సమస్య. అట్లా విడిగా వుండడంవలన సముద్రాలు పర్వతాల మధ్య క్లిష్టమైన హిందూ సంస్కృతి పెంపొందినది. బయట ప్రభావాలు లేకుండా ప్రాచీన భారత నాగరికత, దేశవాళి ఆచారాలు కొన్ని యీనాటికి వుండడం చూడవచ్చు. హిందూమతం ఈ ఉపఖండంలో అందరికి చెందినది. కొన్ని సామాన్య విషయాలను అందించింది. అందులోనే ఎంతో భిన్నత్వం కూడా వున్నది. ఆదిమ తెగలు, ప్రాచీన విశ్వాసాల అవశేషాలు, జైనులు, పార్శీలు, కొచ్చిన్‌లో యూదులు, సెయింట్ థామస్ కాలం నుండి సంప్రదాయాలను నెలకొల్పిన సిరియన్ క్రైస్తవులు వున్నారు. వీటిని ముఖాముఖి ఎదుర్కొంటూ ఆసియాలో మద్దతును సమకూర్చుకుంటూ ఇస్లాం కూడా పోటీ మత వ్యవస్థగా రూపొందింది. ప్రజలు, సంస్కృతులు, చొచ్చుకువచ్చిన ద్వీపకల్పంలో మరెటూ పోకుండా వీరంతా యిక్కడే వుండిపోయారు. ప్రాచీన పాలనా రీతులను అట్టేపెట్టుకుంటూ నిరంతరం ప్రతిస్పందిస్తూ మిళితమవుతూ, కులవ్యవస్థ పట్టులో చిక్కుకుపోయారు. సమాజంలో బహుళార్థ సమస్యలను విశిష్టంగా పరిష్కరిస్తున్న యీ వ్యవస్థ బహులరీతులను ఒక మార్గంలో పెట్టుగలుగుతున్నారు. భారతదేశ,లో ఆటవిక ప్రజల నుండి ఆర్థికాభివృద్ధిలో ఒక స్థాయికి వచ్చినవారు ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో గుత్తాధిపత్యంలో పెట్టుబడిదారీ వ్యవస్థను పాటించేవారు వున్నారు. విభిన్నమైన యీ వ్యక్తుల సమూహానినె ండు జాతులుగా విడదీయడం ఎ,త కష్టమో ఊహించుకోవచ్చు.

భారత జీవనరంగంలో భిన్నత్వాల మధ్య వ్యక్తమయ్యే ఏకత్వం ఒకటి వుంది. అదే క్రమబద్ధంగా వస్తున్న రుతులువులు, భారతీయులు ఎపధానంగా వ్యవసాయదారులు. 15,000 గ్రామాల్లో నివసిస్తూ శ్రమిస్తున్నారు. వీరి గత వైభవంపై సామ్రాజ్యాలు నిర్మించడం జరిగింది. ప్రజలలో జీవితాలలో పచ్చని పైర్లతో నిండిన డెల్టా ప్రాంతాలు నిర్జీవమైన ఎడారులు కనిపిస్తున్నప్పటికీ ఏటా క్రమబద్ధంగా వచ్చే రుతువులు వర్షపాతం వారి జీవనాలను ప్రభావితం చేస్తూనే వున్నది. సాలీనా అస్సాం ప్రాంతంలో 450 అంగుళాల వర్షపాతం వున్నా, పంజాబులో 15 అంగుళాలలోపే వున్నా దక్షిణాదిన తమిళానాడులో మరోతీరుగా వున్నా వీటన్నిటి మధ్య రుతువుల తీరు మాత్రం ఒకేతీరుగా వున్నది. సాధారణంగా మనం భారతదేశాన్ని సమీశీతోష్ణ మండలంగా పేర్కొంటున్నా యిక్కడి జనాభా, ప్రాంతం కర్కాటరేఖకు ఉత్తరాన కూడా సగం వున్న సంగతి మర్చిపోరాదు. పంజాబులో రాత్రిళ్ళు చిలలో గడ్డకట్టుకుపోయే వాతావరణం జనవరిలో వుండగా మే నాటికి ఎండలు, నిర్మలమైన ఆకావం సమశీతోష్ణ వాతావరణం కనిపిస్తుంది. హిమాలయాల వెలుపల వ్యవసాయమంతా సమశీతోష్ణ మండల ప్రభావంతోనే వుంటుంది. ఏ పంటను పండించాలనేది శీతోష్ణస్థితినిబట్టి కాక వర్షాన్నిబట్టి వుంటుందన్న సంగతిని విస్మరించరాదు.

## భారతీయ భిన్నత్వంలోని ఏకత్వం

భారతదేశం రెండు స్పష్టమైన ప్రాంతాలుగా విభజితమైనట్లు చూడవచ్చు. మహారాష్ట్ర నుండి బీహార్ వరకు, ఒరిస్సా నుండి బెంగాల్ వరకు స్థూలంగా యీ ప్రాంతాలు ఒకదానిలో నుండి మరొకటి చొచ్చుకునిపోయాయి కూడా. ఈ ప్రాంతంలోని అనేక భౌతిక లక్షణాలు పరస్పరం మిళితమైపోయి అనేక తీరులుగా ఆకృతిలోనూ ఆచరలోనూ మార్పులకు తావిచ్చింది.

ఉత్తరాది, దక్షిణాది గ్రామాల మధ్య స్థూలంగా గ్రామ విధానంలో తేడా గమనించవచ్చు. ఉత్తరాదిలో తీరుతెన్ను లేని సమూహాలుగా విసిరినట్లు గ్రామాలు వుంటుండగా, దక్షిణాది గ్రామాలు ఒక నిర్ణీత పథకం

ప్రకారం తీర్చిదిద్దిన వీధులతో వున్నాయి.

భౌగోళిక వర్గీకరణ చేయడానికి నాగలి కూడా ఒక ప్రతీకగా వినియోగించుకోవచ్చు. అయితే ఉత్తర దక్షిణ నమూనాలుగా వీటిని చూడవీలు లేదు. దక్షిణాదిన వున్న తీరుతెన్నులు బీహార్ వరకు విస్తరించిన సందర్భం లేకపోలేదు. ఈశాన్య, వాయువ్య ప్రాంతాల్లో కొన్ని కేవలం కొన్ని స్థానిక నమూనాలు లేకపోలేదు. ఎడ్లబండి చక్రాలబట్టి కూడా యిలాంటి ప్రాంతీయ విచక్షణను చూడవచ్చును. ఈ తేడా కూడా నాగళ్ళలో వున్న తేడాల వంటివే.

భారతదేశంలోని నమూనాలు పొరుగుదేశాలతో పోలివున్న సందర్భాలూ లేకపోలేదు. నాగలి, కాడి, కావడి, మొదలైనవన్నీ మన దేశంలో వలె తక్కిన ఆసియా దేశాల్లో జరగవచ్చు. గృహనిర్మాణంలో భారతదేశానికి, సుమిత్రాకు పోలికలున్నాయి.

కుండలు చేయడం, యితర మట్టిపాత్రల విషయంలో అనుసరించే పద్ధతుల గురించి ప్రస్తుతం తెలుసుకోవడానికి అవకాశం దొరుకుతున్నది.

ఈ అంశాల గురించిన సమాచారాన్నిబట్టి భారతదేశానికి ఆగ్నేయాసియా, పశ్చిమాసియా దేశాలతో పోలికలు చెప్పవచ్చు. కొన్ని శతాబ్దాలుగా యీ దేశాలతో భారతదేశానికి సంబంధాలు వున్నవి. చరితకు పూర్వం నుండే యీ సంబంధాలు కనిపిస్తున్నాయి. నగర నాగరికత ఆవిర్భవించకపూర్వమే మట్టిపాత్రలు చేయడం, వంటల తీరుతెన్నులన్ని యీ దేశాలలో పరస్పరం పోలికలతో వున్నవి. సాంస్కృతిక సంబంధాలు చూడడానికి యివన్నీ తోడ్పడతాయి.

ఉదాహరణకు, కులం, ఉత్పత్తి వ్యవస్థలను స్వీకరించవచ్చు. ఇంతవరకు జరిగిన కృషినిబట్టి ఉత్తర దక్షిణాది కులవ్యవస్థలో ఒక తేడా కనిపిస్తుంది. పోలికలు చాలా వున్నాయి. ఈ విచక్షణలను సన్నితమైన తేడాల ఆధారంగా చూపవచ్చు. సర్వసాధారణంగా భౌతిక సంపదల తేడానుబట్టి పరిశీలించడం జరుగుతున్నప్పటికీ కులవ్యవస్థ ఉన్న తీరునుబట్టి సున్నితమైన తేడాలు కనిపిస్తున్నాయి. జీవిత రంగంలో నియమాలు హక్కుల ఆధారంగా వ్యక్తుల ఆస్తి సంక్రమణ, విధులు పరిశీలించవచ్చు. జీవితంలో ఉన్నతస్థాయికి చేరుకున్నప్పుడు ఆవిరాగిలూ, విశ్వాసాలూ, కళలు సాధించినవారికి భౌతిక జీవితస్థాయి ప్రాధాన్యత తగ్గిపోతుంది. ఈ విషయంలో భారత నాగరికత ఒక ప్రత్యేక స్వభావాన్ని పొందింది. నమ్మకాలు ఆశయాలతో ఐక్యత కనిపిస్తున్నది.

భౌతిక సంస్కృతిలో కొన్ని స్థాయిలలో తేడాలనేవి భాషా సరిహద్దులను దాటిపోతున్నవి. భారతీయ వైవిధ్యంలో ఐక్యత చాలా వున్నది.

## భారతదేశంలో వ్యవసాయ ప్రాంతాల గుర్తింపు

**కోస్తా ఆంధ్ర :** శ్రీకాకుళం, విశాఖపట్టణం, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు, నెల్లూరు.

**అంతరాంధ్ర :** ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్.

**తెలంగాణా :** వరంగల్, ఖమ్మం నల్గొండ, మహబూబ్‌నగర్, హైదరాబాద్.

**రాయలసీమ :** కర్నూలు, అనంతపురం, కడప, చిత్తూరు.

### భారతదేశ ఐక్యత

హైందవ సాంప్రదాయంలో భారతీయ ఐక్యత ఒక ప్రధాన భావనగా వస్తున్నట్లు అనేకమంది హిందూ రచయితలు సూచించారు.

మతపరమైన సిద్ధాంతపరమైన ఐక్యత, మాతృభూమిపై మమకారంతో అది అందించే పవిత్ర సంస్కృతిని దృష్టిలో పెట్టుకున పెంపొందగా కులరీత్యా సాంఘిక విచక్షణ కూడా యిమిడివున్నది. ఈ విధానంలో పొందికైన భావన అంటూ ఏమీ లేదు. హిందూమత గ్రంథాలలో వీటికి పునాదులున్నాయేమో

తెలియదు. ఇందులో అన్ని విధాలైన జాతి, వృత్తి విచక్షణలు గందరగోళంగా యిమిడివున్నాయి. కులాంతర వివాహాలు నిషిద్ధంగావడం, కులం ఒక వృత్తికి అంటిపెట్టుకుని వు,డడం అనేవి నిర్ధారణగా వుండేవి. సమానత్వానికి యిది వ్యతిరేకం. ఆస్తి సంక్రమణ ప్రాతిపదికగా అసమానత్వాల వ్యవస్థ పెంపొందుతుంది. అన్ని సమాజాలలోనూ పనిచేసే తీరులో తేడాలుంటాయి. కులం తప్పనిసరి కాదు. కాని కులం అవలంబించే పద్ధతులూ అదుపుపెట్టే తీరుమాత్రం గుర్తింపు పొందింది. బ్రాహ్మణ పురోహితుడుగా గుర్తించడానికి అతడి తండ్రి బ్రాహ్మడు కావడమే కారణం. అలాగే కసాయివారు, పారిశుద్య పనివారూ, నేతపనివారూ, రజకులూ కూడా పుట్టుకతోనే నిర్ధారితమవుతున్నారు. పుట్టుకే సర్వస్వం.

కులానికి మత పద్ధతి వుంది. హిందూమతం దాని జటిలమైన సామాజిక నిర్మాణం నిరంతరంగా కులవ్యవస్థను సాగిస్తూ వచ్చింది. హిందూమతంలో వ్యక్తి మేధస్సులోగానీ, మార్మిక సిద్ధాంతంలోగానీ 1 విషయాన్ని అంగీకరించినా, అంగీకరించకపోయినా, పుట్టుకనుబట్టి కుల హెచ్చు తగ్గులలో యిమిడిపోయి సంప్రదాయ విధులను పాటిస్తూ కట్టుదిట్టాలకు లోబడి నడుచుకోవాలి. ప్రతి కులం తన సొంత ఆసక్తులను పెంపొందించుకున్నది. తన చుట్టూ గిరిగీసుకున్నది. ఇతర కులాలతోనూ, రాజకీయ వ్యవస్థతోనూ కులానికి గల సంబంధాలు, తేడాలూ నిర్ధారించింది. ఒకవైపున భారతదేశాన్ని హిందూమతం ఐక్యపర్చగా మతాధారంగా పెంపొందిన సాంఘిక వ్యవస్థ ఈ ఐక్యతను ముందుకు పోనివ్వకుండా చీలికలు తెచ్చిపెట్టింది. ఆర్థికాభివృద్ధి ఒత్తిడులు వుంటే బహుళ ఆటంకాలు తొలగిపోయాయేమో! గ్రామ స్థాయిలో ఆర్థిక వ్యవస్థ స్థిరపడింది. స్వయం సంపూర్ణ గ్రామ వ్యవస్థలో వ్యవసాయం, చేతివృత్తులూ మిళితమయ్యాయి. స్వల్ప స్థాయిలో జరిగిన ఉత్పత్తి వినిమయానికి వినియోగించారు. కాని మార్పిడికి కాదు. సాంకేతికంగా వెనకబడి వుండడం రవాణా రాకపోకలు సరిగా లేకపోవడంతో డబుగి అవసరం అట్టే వుండేదికాదు. ఆచారాలరీత్యా సంకుచిత ధోరణులన్నీ నర్ధారితమయ్యాయి.

అలాంటి పరిస్థితులలో భారత జాతిని భారతీయ రాజ్యంగా రూపొందించే రాజకీయ వ్యవస్థ ఆవిర్భవించలేదు. తరచు సరిహద్దులు మారాయి. సామ్రాజ్యాలు తలెత్తి పతనమయాయ్యి. దేశంలో ఏదో ఒక మూల యుద్ధాలూ, దురాక్రమణలూ జరుగుతుండేవి. అయితే ప్రజాజీవనం వీటివలన ప్రభావితం కాలేదంటే రాజ్య నియమాలకు బదులు కులవ్యవస్థ, కుల నియమాలూ స్వయం ప్రతిపత్తి గల స్థానిక, గ్రామ గిల్డు కారణం అనవచ్చు.

బ్రిటీషు ఆక్రమణ వలన అనేక మార్పులు అమలులోకి వచ్చాయి. విడిగా చూస్తే యివన్నీ విప్లవాత్మకాలే. మూడువేల సంవత్సరాలుగా కొనసాగుతున్న నాగరికతా పునాదులను కొన్ని దశాబ్దాలలోనే యీ మార్పులు కదిలించివేశాయి. భూస్వామ్య విధానం, శిస్తుపద్ధతి, పరిపాలనలలో కొత్త పద్ధతులు వచ్చాయి. రైల్వేలు నిర్మించారు. వాణిజ్యాన్ని ప్రోత్సహించారు. మార్కెట్లు విస్తృతమయ్యాయి. ద్రవ్య ఆర్థిక విధానంలోకి వేగంగా పోయే పరిస్థితి ఏర్పడింది. ఒకే విధమైన నాణాల పద్ధతి వచ్చింది. ప్రాచీన బంధాలు తెగిపోయేటట్లు, డబుగిను వినియోగించే రీతులు అలవడ్డాయి. ఆచారాల స్థానే చిరకాలంగా భారతదేశాన్ని అట్టిపెట్టిన సంప్రదాయాల స్థానే చట్టాలు వచ్చాయి.

భారతదేశంలో ప్రస్తుతం ఏర్పడిన ఐక్యత వలన దేశంలో మారుమూల గ్రామంతో సహా ప్రత్యక్ష, తక్షణ అజమాయిషీకి అవకాశం ఏర్పడింది. అశోకుడు, అకగిర్ కాలంనాటి లాంఛనప్రాయమైన ఆధిపత్యానికీ, దీనికీ తేడా వున్నది.

## భారతీయ ఫ్యూడలిజం, దాని లక్షణాలు

భారత వ్యవసాయాభివృద్ధి వలన భూమికి సంబంధించి బహుళార్థ సమస్యలు తలెత్తాయి. గ్రామంలోని రైతులు సంప్రదాయరీత్యా కోరే హక్కులు, దళారీలు అడిగే ప్రాతినిధ్యపు హక్కులు, సార్వభౌమత్వ హక్కులు అనేవి మూడు సమస్యలుగా కనిపిస్తున్నవి.

### *భారత ఫ్యూడలిజం, దాని లక్షణాలు*

భారత దేశంలో వ్యవసాయాభివృద్ధి భిన్న రీతులలో సాగడానికి మూడు కారణాలున్నవి : 1. రాజరికపు అధికారం భావనలలోనే తేడాల మూలం వున్నది. యూరోపు ఫ్యూడలిజంలో రాజుకు వ్యక్తులపైనా,

రాజ్యంలోని అన్నింటిపైనా అధికారం వున్నది. రాజు అధికారాలు యితడికి విధేయులుగా వున్నవారు సంక్రమింపజేసుకున్నప్పుడు వివిధ స్థాయిలలో వివిధ పెత్తనాలు తలెత్తుతున్నవి. ఉన్నత అధికారుల నుండి హక్కులూ, పెత్తనం కింది వారికి సంక్రమిస్తున్నవి. ఈ అధికారం భూములకూ, వ్యక్తులకు సంబంధించినవి.

భారతదేశంలో రోమన్ ఆధిపత్యానికి పోలిక అధికారం సంక్రమణ లేదు. సార్వభౌమత్వ అధికారం వ్యవసాయ భూములపై తిరుగులేనిదనిగానీ, అపరిమితమైనదనిగానీ భావించలేదు. భూమిపై రాజు సర్వాధికారా కాదు గనుక అతడు సామంతులను సృష్టించలేదు. మధ్యవర్తులకు సంక్రమింపజేసిన హక్కులు జీవన్కం, శిస్తు వసూళ్ళకు మాత్రమే సంబంధించినవి.

ఇంగ్లాండులో వలె రాజుకూ, రైతులకూ సంఘర్షణ ఇండియాలో జరగలేదు. రాజు సర్వాధికారిగానూ, రైతులు సార్వభౌమత్వ అధికారంలో వాటాదారులుగానూ భావించలేదు. తొలుత నుండి రాజు పక్షాన పన్నులు వసూలుచేయడానికి కొందరికి స్పష్టమైన అధికారాలుండేవి. వారు తమ అధికారాలను తేల్చుకోడానికి ఒకొక పర్యాయం ఆయుధాలు చేపట్టి శక్తి వుంటే సింహాసనాన్నే ఆక్రమించేవారు. రాజుకూ, ఫ్యూడల్ అధికారులకూ జరిగిన సంఘర్షణలు కొత్త రాజ్యాన్ని సృష్టించాయేగాని, రాజకీయ రాజ్యాంగపరమైన అభివృద్ధికి దోహదం చేయలేదు.

2. ప్రభువులు కోరే అధికారాలను నిరోధించాలంటే పొందికైన సూత్రం కావాలి. మధ్యవసూళ్ళు చేసేవారికా అలాంటి సూత్రాలు లేవు. వివిధ స్థాయిలలో భిన్న అధికారాలతో వేరువేరు పరిస్థితులలో యీ దళారీ వసూలుదార్లు వుంటుండగా, వారి విధేయత ఒక వ్యక్తికో, ఒక సంస్థకో కేంద్రీకృతం కాలేదు. విశాల భూభాగంలో వీరు విస్తృతంగా ఎక్కడెక్కడో వుండేవారు. సంఘటిత శక్తితో వీరంతా ప్రభువును నిరోధించి అతడిపై అదుపు విధించే అవకాశం లేదు. అందరూ విధేయత ప్రకటించిన ఒక ప్రభువంటూ కూడా లేడు. వసూళ్ళు చేసేవాళ్ళ విభిన్న చారిత్రిక కారణాలుగా చెల్లాచెదురై వుంటూవచ్చారు.

ఏవో కొన్ని సందర్భాలలో తప్ప వసూలుదార్లు రైతులతోనూ, గ్రామంతోనూ వున్న సంబంధాలదృష్ట్యా భూమిపై ఆధిపత్యపు హక్కులు పొందే అవకాశమే లేదు. యూరోపులో వలె గ్రామీణ వ్యవసాయ రీతులను ప్రభావితంచేసే సందర్భం కూడా వీరికి లేదు. భారతీయ ఫ్యూడలిజం డబుగి వసూళ్ళ రూపంలోనూ సైనిక స్వభావంలోనూ వున్నది. రైతుల భూములు ప్రభువుల భూములతో కలిసిపోయే అవకాశం లేదు. వ్యవసాయ పనులలో కూడా పరస్పర ఆధారితం లేదు. రైతు ఏనాడూ రాజుకు సేవకుడు కాదు. సాగులో ప్రభువుకు ప్రత్యక్ష ఆసక్తి లేదు. కనుక భూమి సాగు, అమ్మకంలోనూ, పనులలోనూ యూరోపుకు సంబంధంచినంత వరకూ 12 నుండి 18వ శతాబ్దం వరకూ ప్రభువులకూ రైతులకూ సంఘర్షణ వుండేది. ఇండియాలో అలాంటిది లేదు.

సంఘర్షణ వాటిల్లినప్పుడు, రైతుకూ, ప్రభువుకూ వ్యవసాయోత్పత్తిలో వాటా గురించి సమస్యలు వచ్చేవి. దీని వలన వ్యవసాయానికి ముప్పు వాటిల్లలేదు.

బీడు భూములను పచ్చి మైదానాలుగా మార్చి ఆదాయాన్ని పెంచే ఆశ కనిపించలేదు. గ్రామీణ ఆర్థికతలో మౌలిక మార్పులు ప్రవేశపెట్టిన సందర్భాలూ లేవు. 18వ శతాబ్దం వరకూ కావలసినంత భూమి లభించేది. వత్తిడివున్న రైతు గంగా మైదానాలకు వెళ్ళేవాడు. ఉత్పత్తిలో కొంతభాగాన్ని స్వీకరించి ప్రభువు సతృప్తిపడేవాడు. ఉత్పత్తి పెంచడంలో ఆర్థిక, సాంకేతిక సమస్యలను యీ ప్రభువులెన్నడూ పట్టించుకోలేదు.

గ్రామాలకూ, రైతులకూ హక్కులూ, సంరక్షణలూ లేవు. ఆచారాలరీత్యా సంక్రమించినవే వారికున్నాయి. హక్కు లేక విధి దృష్ట్యా వారు భూమిని దున్నడంలేదు. తమ పూర్వీకుల వృత్తిగా వారాపని స్వీకరించారు. అలాంటి నూముల నుండి సాగుదార్లను ఎవరూ వెళ్ళగొట్టరు. సాగుచేసుకోవాలంటే చాలా భూమి వున్నది. యజమానులకు కావలసింది రైతు భూమి కాదు. వారి అదనపు విలువ మాత్రమే.

భారత చరిత్రలో గ్రామంపై హక్కులు సాధించడానికి సంఘర్షణలు జరగలేదు. రైతుల నుండి భూములను లాక్కోవడానికి గాక వారి నుండి వసూళ్ళుచేసే హక్కుల నిమిత్తమే ప్రభువుల మధ్య పోరాటాలు జరిగాయి. ఇందుకు భిన్నంగా యూరోపు చరిత్రలో రైతులకూ, ప్రభువులకూ పోరాటాలు సంభవించాయి.

నిరగింధ పనిలో వ్యవసాయ రీతులను కట్టుబాటుచేయడం, సాగులో కొత్త పంథాలను అవలంభించడం, ఉత్పత్తిలో వాటాకోరిన కారణంగా యూరోపులో అలా జరిగింది. ఇండియాలో రైతుల నుండి ఆదాయాన్ని రాబట్టడం ఒక్కటే ధ్యేయం తప్ప సాగు పద్ధతులు పట్టించుకోలేదు. కత్తి పట్టినా, నాగలి పట్టినా భారతదేశంలో యీ ఉభయపక్షాల మధ్యా యాజమాన్యం కోసం పోరాటాలు, మాత్రం సాగలేదు. కత్తిపట్టిన వివిధ శక్తుల మధ్య సంఘర్షణలు సంభవించాయి. రైతులూ గ్రామస్థులు ఉదాసీనంగా చూస్తూ వున్నారు. దోచుకున్న ఫలితాన్ని పరస్పరం సంఘర్షించుకున్నవారు పంచుకోవడంలో తలపడ్డారు.

భారతదేశంలో ఉత్పత్తి విధానం ఒక దశ నుండి బయటపడకపోవడానికి కారణాలను గ్రామ సమాజం దృష్ట్యా వివరించవచ్చు.

గృహ పరిశ్రమ, వ్యవసాయాన్ని మిళితం చేయడం వలన, గ్రామం పొందికగా వుంటూ విచ్ఛిన్నకర ప్రభావాలను ఎదుర్కోగలిగింది.

గ్రామ వ్యవస్థలో బానిసత్వంగానీ, ఫ్యూడల్ దోపిడీగానీ లేదు. కనుక దీని అంతర్గత నిర్మాణం సుస్థిరతో జయప్రదంగా సాగింది. 19వ శతాబ్దంలో సైతం భారీ ఉత్పత్తికి తట్టుకుని గ్రామ వ్యవస్థ నిలబడగలిగింది. ఆ తరువాత రాజకీయ, ఆర్థిక మార్పుల ఒత్తిడికి గ్రామం లొంగిపోయింది.

చిరకాలంగా గ్రామం నిలదొక్కుకోవడానికి యివే కారణాలు.

భారతదేశంలో సైతం వృత్తి వాణిజ్య గిల్డులుండేవి. దక్షిణ భారతదేశంలో అనేక శతాబ్దాలాపటు వాణిజ్య గిల్డు సమాఖ్యలు వుంటూవుండేవి.

యూరోపులో వర్తకులూ, చేతివృత్తులవారూ బూర్జువావర్గం నగరాల్లో రాజకీయాధికారాన్ని చేజిక్కించుకున్నారు. గిల్డులలో ఆ పని జరగలేదు. ఇండియాలో నగరం రాజ్యంలో ఒక పాలనాకేంద్రంగా, కేంద్రం నిమించిన సంఘ పాలనలో వుండేది.

ఇండియాలో వ్యవసాయ విధానానికి నీటి సాగు తదితర ప్రజా సంబంధమైన కార్యక్రమాలు అత్యవసరమైనవి. రాజ్యాధికార వ్యవస్థ, ఒనరులు వుంటేనే అవి సాధ్యపడతాయి. ప్రజాసంబంధమైన పనులు అదుపులో పెట్టి క్రమబద్ధంచేసి పర్యవేక్షించడానికి భూమిశిస్తు వసూలు చేయడానికి రాజ్యం వివిధ నగరాలలో తమ ప్రతినిధులను అట్టిపెట్టుకోవలసి వచ్చింది.

ఫ్యూడల్ యూరప్-భారతదేశం కన్నా సంపూర్ణ వ్యవసాయ సమాజమే. కాని నీటిసాగు, నీటిపారుదల పనులకు ప్రాధాన్యత యివ్వలేదు. నగరాలు న్యాయ పరిపాలన ఆయువుపట్లుగా ఉండేవి. ఉత్పత్తి వ్యవస్థతో వాటికి సంబంధం లేదు. పారిశ్రామిక వాణిజ్య శక్తులు యీ కేంద్రాలను వశపర్చుకున్నాయి. ఐనా, గ్రామీణ ఉత్పత్తుల సుస్థిరతకు ఎలాంటి ముప్పు వాటిల్లలేదు. పైగా అదొక ప్రేరణగా తోడ్పడింది. ఇండియాలో రాజ్య భవిష్యత్తుకీ భూమికి సంబంధం వున్నది. కనుక రాజ్యానికి ముప్పు వచ్చినప్పుడు నగరాలపై వున్న పట్టును సడలించకుండా అక్కడి నుండే చర్యకు ఉపక్రమించేవారు.

నగరాలలోని జనాభాకు వస్తువులు కొనాలి. సేవలు అవసరమయ్యాయి. దీనివలన వాణిజ్యం, పరిశ్రమ పెంపొందించారు. భారత బూర్జువావర్గం గ్రామాల వ్యతిరేకతను ఎదుర్కోలేక మార్కెట్టుక నిమిత్తం అక్కడికే వెళ్ళారు. యూరోపు బూర్జువావర్గం వినియమ వర్గంగా నగరాలలో ముఖ్యమైన పాత్ర వహిస్తూ వచ్చారు. భారత బూర్జువావర్గ తమ సంపదకు అంటిపెట్టుకుని వున్నారు. ఈ కారణాలుగా భారత ఆర్థిక పరిణామం కుంటుపడింది. పెట్టుబడిదారీ విధానం తలెత్తడం అసంభవమైపోయింది.

## గ్రామ సమాజాలు

ప్రాచీన సాక్ష్యాధారాలను పరిశీలిస్తే సాంప్రదాయ భారత వ్యవసాయరంగంలో వ్యక్తిగత భూ యాజమాన్యం సాధారణ లక్షణం కాదని తేలిపోతుంది.

క్షత్రియులకూ, యితర పాలకులకూ దండయాత్ర వంటి పద్ధతులున్నవి. దాడిచేసిన తరువాత గృహాలూ, పొలాలూ, వ్యక్తులూ ఎవరికి చెందాలనే సమస్య వస్తుంది. జయించినవారికి పన్నులు స్వీకరించే

హక్కు తప్ప యాజమాన్యపు హక్కు లేదు. పూర్వ మీమాంసలో పేర్కొన్నట్లు దేశమంతా రాజుకూ, రాష్ట్రమంతా సామంతులకూ దానంగా లభించదు. గ్రామాలూ, పొలాలూ అన్నీ ఆయా భూస్వాముల హక్కుగా వుంటాయి. రాజు పన్నులు వసూలుచేసేవరకే పరిమితుడవుతాడు. రాజు చేసిన భూదానాన్ని బట్టి భరణాన్ని సృష్టించడమే తప్ప భూమి యిచ్చివేసినట్లు అర్థం చేప్పుకోరాదు. రాజు నుండి ఇళ్ళనూ పొలాలను కొనుక్కుంటే అప్పుడు యజమాన్య సమస్య జనిస్తుంది.

గుప్తుల కాలంలో రాగి శాసనాలు జిల్లా కార్యాలయాలలో సమోదైన రీతులలో ముద్రలను బట్టి వ్యక్తిగత యాజమాన్యం ఉన్నదని స్పష్టపడుతున్నది.

ఉత్తరోత్తరా ఫ్యూడల్ వ్యవస్థలో పన్నుల విధానంలో మార్పులు వచ్చినా వ్యక్తిగత యాజమాన్యం సర్వత్రా పెంపొందలేదు. మొఘల్ కాలం వరకూ దేశంలో విస్తారంగా భూమిపై ఉమ్మడి యాజమాన్యం వుండేది. విల్క్స్ యిలా అన్నాడు :

''ఔరంగజేబు కొలువును సందర్శించిన 17వ శతాబ్దపు యూరోపు యాత్రికులు భారతదేశంలో వ్యక్తిపరమైన భూయాజమాన్యం లేదన్నారు. ఇలాంటి నిర్ధారిత ఆధారాలు స్పష్టంగా వున్నవి.

సంప్రదాయ భారత సామాజిక విధానంలో తెగల లక్షణం వున్నట్లు కనుగొన్నాం భారతీయ గ్రామసామాజాలే అందుకు ఉదాహరణలు. ఈ సమాజాలలో సహకార జీవనం, భూమిపై ఉమ్మడి యాజమాన్యం తెలగ విధానంలో అవశేషంగా కనిపిస్తున్నది.

ఆదాయమంతా గ్రామానికి చెందనది. దీనిని రెండు భాగాలుచేసి, ఒకటి, రాజుకూ, మరొకటి సాగుదార్లకూ యిస్తారు. వాటాలలో నిష్పత్తులు వేసి, స్థానిక జ్యోతిష్కునకూ, పురోహితునికీ, న్యాయమూర్తికీ, కంసాలికీ, వడ్రంగికీ, కుమ్మరికీ, చాకలికీ, మంగలికీ, వైద్యునికీ, దేవదాసీలకూ, సంగీత విద్వాంసులకూ, కవులకూ యిస్తారు. ఈ ఏర్పాటు స్థిరమైనదీ, మారనిదీ. రాజకీయ విప్లవాలు యీ హైందవ సంప్రదాయాలను తాకకుండా కొనసాగాయి.

## చరిత్ర బోధనలు

ముస్లిం బ్రిటీషు ప్రభావాల వలన వచ్చిన మార్పులను వదిలేస్తే, హిందువుల కాలంలో మార్పులు లేవనడం సరికాదు. బ్రాహ్మణ యుగంలో వేదసభ ప్రభావం తగ్గిపోవడం, మౌర్య సామ్రాజ్యవాదంలో స్థానిక సభలు పంచాయితీల పాలనా పెత్తనం కుదించివేయడం, తొలుత లేఖకుడు లేకున్నా ఉత్తరోత్తరా ఆ పదం సృష్టిట కావడం వాలభికాలం వరకు పెద్దల సభ అనేది లేకపోవడం గమనించవచ్చు. మన గ్రామ సమాజాల్లో బయటి లోపల శక్తులు మార్పులను తెస్తున్నట్లు చరిత్ర చెప్తుంది. మహమ్మదీయుల ప్రభావం శక్తివంతమైనది కానందువలన సంస్థలు కొనసాగినప్పటికీ వాటి పెంపుదల ఆగిపోయి సామర్థ్యం బలహీనపడింది. బ్రిటీషు ప్రభావం ఆధిపత్యం అన్ని కోణాల నుండి గ్రామ సంస్థలను హతమార్చింది. గ్రామ పెద్దకు ప్రాధాన్యత పోయింది. లేఖకుడి వంశపారంపర్యత లేదు. గ్రామ సభ కనపించకుండా పోయింది. పంచాయితీ వినిపించలేదు. గ్రామ నిధి అదృశ్యమైంది. గ్రామజీవనం చాలావరకు అదే విధంగా వుంది. ప్రజలు తమ భూముల్ని సాగిచేసుకుంటూ పాత పద్ధతుల్లో పండించుకుంటూవచ్చారు. అయితే యీ రంగంలో మార్పులు త్వరగానే వచ్చాయి. భారత గ్రామ సమాజాలు మారవనడం సరికాదని చరిత్ర పాఠాలు చెపుతున్నాయి.

**సమాజాలు - రిపబ్లికులు కాదు**

మన గ్రామ సమాజాలు మెట్‌కాఫ్ భావించినట్లుగా ఏనాడూ రిపబ్లిక్కులు కాదని చరిత చూపుతున్నది. వేదకాలంలో ప్రతి గ్రామం స్వతంత్ర రిపబ్లిక్‌గా వున్నదేమోగాని చారిత్రిక కాలమంతటా విశాల రాజకీయ పరిధిలో ఒక భాగంగానే గ్రామం వుంటూవచ్చింది. జాతకకాలంలో పన్నులను కేంద్ర ప్రభుత్వానికి పంపేవారు. కొందరి నేరస్థులను కూడా కేంద్రానికి అప్పజెప్పేవారు. మౌర్యకాలం సామ్రాజ్యవాదం కనుక అది పరిగణనలోకి తీసుకోనక్కరలేదు. వారభి, చాళుక్య, రాష్ట్రకోట, యాదవ రాజుల కాలంలో గ్రామాలు రాజ్యంలో భాగాలేగాని రిపబ్లిక్కులు కావు. కేంద్రప్రభుత్వ అదుపు వున్నట్లు అధికారుల ఉత్తర్వులు స్పష్టంగా

తెలుపుతున్నాయి. గ్రామాలు రిపబ్లిక్కులు అయినట్లయితే గ్రామ కూటులను ఉద్దేశించి ఉత్తర్వులు వుండేవి. జిల్లా, ప్రాంతీయ అధికారులైన రాష్ట్రకూటులు, విశ్వపతులు ప్రస్తావనలో వుండడంవలన గ్రామ పాలనపై వారి అజమాయిషీ వున్నదనుకోవాలి. స్మృతులు ప్రస్తావి,చినట్లు పది గ్రామాలకు అధిపతులుగా వున్న వ్యక్తికి గ్రామాధికారి తీవ్రమైన నేరాలను నివేదించాలి. అతడు ఇరవై గ్రామాలకు అధిపతిగా వున్న వ్యక్తికి వీటిని నివేదించాలి. శుక్రనీతిలో రాజు గ్రామాలను పర్యవేక్షించాలి అని వుంది.

కేంద్రప్రభుత్వ యిష్టాయిష్టాలనుబట్టి అవసరాలనుబట్టి భూమి మారుతూవచ్చింది. కేంద్రప్రభుత్వం, పోలీసు, సైనిక శాఖలు సమాజరక్షణ ఏర్పాటు చూస్తూవుండేవి. కేంద్రప్రభుత్వం నుండి ప్రజావసరాల నిమిత్తం అందే సహాయం కూడా యీ ధోరణిలో సాగేది. కనుక గ్రామం స్వతంత్ర రిపబ్లిక్ అనడం సమర్థించదగిన వాస్తవం కాదు.

సమాజం స్వయంపాలికమేగాని ప్రజాస్వామ్యం కాదు : రిపబ్లిక్ అనే పదం దురదృష్టకరమైనది. అందులో ప్రజాస్వామ్య సమాన హక్కులు సాధారణ ఎన్నికలు అనేవి యిమిడివున్నాయి. మన గ్రామ సమాజంలో అలాంటిది లేదు. సమానత్వం అసలే లేదు. మన గ్రామ సమాజాల్లో ప్రజాస్వామిక భావన లోగడ ఎన్నడూ లేదని నేడు మనం విస్మరించకూడదు.

## సాంఘిక వ్యవస్థ

ఈ గ్రామాల స్వయంప్రతిపత్తి స్వభావం గురించి చాలామంది వివరించారు. ''గ్రామ పెత్తందారుల అజమాయిషీ గృహాలకూ, వీధులకూ మార్కెట్లకూ, దేవాలయాలకూ, బావులూ, చెరువులూ, పోరంబోకులూ, అడవులూ, వ్యవసాయ భూములకు విస్తరిస్తుంది. గ్రామ సమితి గ్రామ రక్షణ చూస్తూ, గ్రామకలహాలను పరిష్కరిస్తూ ప్రజలకు సంబంధించిన పనులను నిర్వహిస్తుంది. అల్పసంఖ్యాకుల పట్ల ధర్మకర్తగానూ ఉంటుంది. ప్రభుత్వ పన్నులు వసూలుచేసి ఖజానాకు జమకడుతుంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామ సభల ద్వారా ప్రజాసేవలు అందిస్తుంటాయి. గ్రామ సభల నిర్ణయాలకు విలువ వుంటుంది. వీరు ప్రజా ప్రతినిధులు, స్థానిక పాలనాధికారులు వంశపారంపర్య సేవకులు, కేంద్ర పాలనా రంగంలో వీరు సభ్యులు కారు. కేంద్ర ప్రభుత్వంతో ఘర్షణ వచ్చినప్పుడు స్థానిక సంఘాన్నే వీరు సమర్థిస్తారు. ప్రభుత్వ విధులన్నీ యీ స్థానిక సంఘాల ద్వారా సాగిపోతుంటాయి. సైన్యాన్ని సమకూర్చడం, విదేశీ విధానాల నిర్ణయం, యుద్ధాలు ప్రకటించడం, నిర్వహించడంలో స్థానిక సంఘాలకు సంబంధం లేదు. స్థానిక ప్రతినిధుల మాటకు బలం వుంటుంది. గ్రామ సమాజాలు స్వతంతమైనవీ, శక్తివంతమైనవి. రాజు ఎన్ని పన్నులు విధించినా చివరకు గ్రామసభలు వసూలుచేయడానికి ఒప్పుకున్నవే వసూలవుతాయి.

భారతదేశంలో గ్రామ సమాజ వ్యవస్థ ఎందుకు వచ్చింది? దేశ భౌగోళిక విశిష్ట లక్షణాలను దృష్టిలో పెట్టుకుని సామాజిక అభివృద్ధిపై, వ్యవసాయ ఆర్థికతపై వాటి ప్రభావాన్ని పరిగణనలోకి తీసుకోవాలి. భారతదేశంలో గ్రామ సమాజ వ్యవస్థకు దోహదంచేసిన విషయాలెన్నో వున్నవి. అందులో భూగోళ పాత్ర అంతర్గతంగానూ, బాహ్యంగానూ నిరంతరం కనిపిస్తుంది.

భారత వాతావరణ, భౌగోళిక స్థితిగతులు కారణంగా, వ్యవసాయ ఆర్థికతకు కాలువల ద్వారా నీటి సరఫరా తప్పనిసరైంది. విశాల ప్రాంతాలు, ప్రజలలో వైవిధ్యం, సామాజికంగా విభిన్నత్వం, వికేంద్రీకరణ కారణంగా, సాంఘిక అవసారలు తీర్చడానికి వ్యక్తిపరమైన కృషి కుదరలేదు. అప్పటికే పొలంలో సాగువిధానం అమలులోకి రావడం, నాగలి వినియోగం ఉన్నప్పటికీ వ్యక్తివాదం అమలులోకి రాలేదు. కనుక గ్రామ సమాజ విధానం పరిష్కార మార్గం అయ్యింది. మార్క్స్ యిలా రాశాడు :

''సహారా మొదలు అరేబియా, పర్షియా, ఇండియా, టార్టరీ, ఆసియాలో పీఠభూములు వాటి వాతావరణ భౌగోళిక స్థితిగతుల కారణంగా పంటకాలువల వ్యవసాయంపై ఆధారపడవలసివచ్చింది. ఇది ప్రాశ్చ్య వ్యవసాయ రీతి అయింది. ఈజిప్టు ఇండియాలోవలె మెసపోటేమియా, పర్షియాలో కూడా ముంపు వలన పొలాలు సారవంతం కావడం కనిపించింది. పంట కాలువకు ఎగువ నుండి నీరు లభించే వనరులు వాడుకున్నారు. ఫ్లాండర్స్, ఇటలీలో వలె ప్రాశ్చ్యదేశాలలో నీటిని ఉమ్మడిగా, పొదుపుగా వాడుకున్నారు. ఇందుకుగాను, స్వచ్ఛంద సంఘాలు వ్యక్తిగత చొరవ కనబరిచారు. నాగరికత తక్కువ స్థాయిలోనూ, భూ

విస్తరణ ఎక్కువగానూ వున్న కారణంగా కేంద్ర ప్రభుత్వాల జోక్యం కూడా వుండేది. ఆసియా ప్రభుత్వాలలో ప్రజలకు అవసరమైన పనులు అందించే ఆర్థిక విధి నిర్వహణ గూడా గమనించవచ్చు.''

గ్రామ సమాజానికి చిరకాలంగా సుస్థిరత ఎలా లభించింది. ఆర్థిక, సాంఘిక ఆదర్శాల దృష్ట్యా యీ విషయాన్ని పరిశీలించాలి. గ్రామానికి సంబంధించినంతవరకూ ఒక దృక్పథంలోనూ, అంతర్గత వ్యవహారాలలో మరొక రీతిగానూ యీ సంబంధాలనవగాహన చేసుకోవాలి. ఆర్థిక స్వభావం ప్రధానంగా వున్న గ్రామ తీరులో స్వతంత్ర ప్రతిపత్తి, స్వయం సంపూర్ణత కారణంగా సమాజంలోని యీ గ్రామాలు సుస్థిరతకు దోహదం చేశాయని మర్చిపోకూడదు. మార్క్స్ యీ విషయాన్ని గుర్తించారు. ఛార్లెస్ మెట్‌కాఫ్ 19వ శతాబ్దంలో యీ విషయాన్ని నొక్కి వక్కాణించాడు.

''గ్రామ సమాజాలు చిన్న రిపబ్లిక్కులు. బయట సంబంధాలు లేకుండా స్వతంత్రించి వుండేవి. కావలసినవన్నీ అక్కడ సమకూరేవి. అవి చిరకాలంగా కొనసాగుతూండేవి. సామ్రాజ్యాలెన్నో పతనమయ్యాయి. విప్లవాలు వచ్చిపోయాయి. హిందువులు, పఠానులూ, మొగలులూ, మహారాష్ట్రులూ, సిక్కులూ, ఇంగ్లీషువారూ పరిపాలించారు. కాని గ్రామ సమాజాలు అలాగే వున్నాయి. చిక్కులు వచ్చినప్పుడు వారు సాయుధులై తమను కాపాడుకునేవారు. ప్రత్యర్థి సైనికదళాలు గ్రామాలలోగుండా పారిపోతుండేవి. అప్పుడు గ్రామస్తులు తమ పశువులను చేరవేసుకుని శత్రువుల్ని పురికొల్పకుండా పోనేచ్చేవారు. దోపిడీ, బీభత్సం ప్రజలను ఆవరించినప్పుడు ప్రజలు తన వృత్తులను కొనసాగించేవారు. గ్రామప్రాంతాలు దోపిడీకి, ఊచకోతకు గురైనప్పుడు చెల్లాచెదురైన గ్రామస్తులు శాంతియుత పరిస్థితులు నెలకొన్నప్పుడు తిరిగి యథాస్థానానికి చేరుకునేవారు. ఒక తరం అలా గడిచిపోయినా, తరువాతి తరంవారు తిరిగి వచ్చేవారు. తండ్రుల స్థానంలో కుమారులు గ్రామంలో అదే యిళ్ళల్లో, అదే పొలాలను చేసుకుంటూ మళ్ళీ స్థిరపడేవారు. కల్లోల పరిస్థితులలో గూడా దోపిడీలనెదుర్కొంటూ వీరు కొనసాగేవారు.

ప్రతి గ్రామం ఒక ప్రత్యేక కేంద్రంగా రూపొంది విప్లవాలూ, మార్పుల మధ్య దేశప్రజల సమైక్యతను కాపాడుతూ వచ్చాయి. ఈ కేంద్రాలు ప్రజల స్వేచ్ఛనూ, సుఖసంతోషాలనూ అనుభవించడంలో ప్రధాన పాత్ర వహించాయి.

ఈ విధమైన గ్రామాల ఉనికికీ, అవి తిరిగి తలెత్తిడానికీ, శతాబ్దాల తరబడి రాజకీయ ఒడిదుడుకుల మధ్య మార్పులేని సాంఘిక శక్తిగా తోడ్పడడానికీ, ఏది ప్రధానాంశంగా నిలబడింది? భారత సమాజ నిర్మాణంలో జాతి విభజన అనేది గ్రామ సమాజ వ్యవస్థలో అంతర్గతంగా వుంటూ, స్థిరత్వాన్ని సమకూర్చిపెట్టింది.

భారత సమాజంలో (హిందూ సమాజంలో) జాతి విభజన అనేది మార్పులేని సాంఘిక కేంద్రాల కూడలిగా వున్నది. ఇందులో వంశపారంపర్య వృత్తులూ, గోత్ర వివాహాలూ, యితరులపై ఆధారడపడడం అనేవి తరతమ బేధాలతో ఏర్పర్చారు. దేశంలో వివిధ ప్రాంతాలలో ముఖ్యంగా బెంగాల్, మహారాష్ట్ర, తమిళనాడు, పంజాబులలో యీ పదధతులు చూడవచ్చు. ఈ జాతులు కులవిధానాన్ని ప్రతిబింబించాయి.

భారత సామాజిక వ్యవస్థను గ్రామ సమాజరీతితోపాటు యిక్కడ చూడవచ్చు. ఆర్య సమాజంలో బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్ర అనే వర్ణవిభజన వున్నది. ఇది పుట్టుకను ఆధారం చేసుకుని వచ్చిన సాంఘికరీతి మాత్రమే. ఇతర ప్రపంచంలో యిలాంటిది లేదని సెనార్ట్ పేర్కొన్నాడు.

కులవ్యవస్థ, గ్రామ సమాజం ఒకదాని వెంట మరొకటి పెంపొందాయి. గ్రామ సమాజం భౌతిక అవసరాలు తీర్చగా, కులం సాంఘిక ప్రాతిపదికలు కల్పించింది. సాంఘిక జీవనంలో పరస్పర విరుద్ధ ఆశయాలతో సంఘర్షణలు రాగా గ్రామ సమాజం విచ్ఛిన్నంగాకుండా వుండాలని సంకల్పించారు. ప్రతివారూ, ఏ స్థితిలో వున్నా సరే, నిర్దుష్టమైన సాంఘిక, మానసిక కార్యనిర్వహణ చేయాల్సివుంటుంది. అనేక తరాలుగా గ్రామ సమాజంలో వ్యక్తులు, కుటుంబాలు ఒకే స్థితిలో వుంటూవచ్చాయి. బ్రాహ్మణ పురోహితుడి కుమారుడు పురోహితుడయ్యాడు. జ్యోతిష్యుని కురాడు అంతే. అలాగే యితర వృత్తుల విషయం కూడా. కంసాలి స,తానం కంసాలి వృత్తి అవలంభించారు. కళాకారులు, వర్తకులు, రైతులు, బెస్తవారు, వేటవారు, నీచవృత్తులవారు యిదే తీరులో సాగారు. ఒక గ్రామం మితిమీరిపోతే, వివిధ కులాలవారు మరో గ్రామం ఏర్పర్చుకునేవారు. లోగడ గ్రామాన్ని పోలి, వీరి ఎగామం వుండేది. వృత్తులలో, కులాలలో సామరస్యత

పోయేదికాదు. నాగలి వ్యవసాయం, వృత్తుల ఉత్పత్తిరీత్యా ఆర్థిక జీవనంలో స్థిరత్వం ఏర్పడిన తరువాత నాగరికత వ్యాపించి కొత్త గ్రామాలు ఏర్పడేవి, దానితోపాటు జాతి, సాంస్కృతిక తేడాలతో వున్న కులవ్యవస్థ వివిధ వృత్తులను అవలంభిస్తుండేది. గ్రామ సమాజంలో కొత్త వలసలు కనిపిస్తుండేవి.

జాతి విభజన కారణంగా భారతదేశంలో గ్రామాలకు పునాదులేర్పడుతుండేవి. సమాజంలో శ్రమవిభజన మారేది కాదు. ఈ శ్రమ విభజన క్రమబద్ధంగా వుంటూ ప్రకృతి నియమానుసారం కొనసాగేది.

గ్రామ సమాజ విధానం జా విభజనతోపాటు కర్మసిద్ధాంతరీత్యా పునర్జన్మ సుకృతం వలన ప్రస్తుత స్థితి ఏర్పడిందనీ, సమాజనీతికి లొంగివుండాలనీ పేర్కొన్నారు. పుట్టిన కులాన్నిబట్టి పనులు చేయాలనీ, కుల నియమ నిబంధనలు పాటించాలనీ చెప్పారు. చేసిన పనులనుబట్టి వచ్చే జన్మలో కులస్థితి అధ్వాన్నంకావడమూ, మెరుగుపడడమో జరుగుతుందన్నారు. ఈ సిద్ధాంతాన్నిబట్టి సమాజంలో వున్న పొందికలో అట్టే మార్పు వుండదు. ఎవరైనా తెలివితక్కువగా సిద్ధాంతాన్ని ప్రశ్నించినా, యీ జన్మలోనే పరిస్థితిని మెరుగుపర్చుకోవాలనుకున్నా, చట్టరీత్యా అతడిని నోరు మూయించవచ్చు. అతడి నేరం తీవ్రమైనదైతే వెలివేస్తారు. అతడు అన్ని విధాల మృతప్రాయుడవుతాడు. గ్రామం ఉండి వెలివేసిన వ్యక్తి గతి ఏమిటో ఊహించుకోవచ్చు. ఆర్థిక, సాంఘిక, ఆధ్యాత్మిక అవసరాలలో అతడికి ఎవరూ తోడ్పడరు.

ఆ విధంగా, సమాజాభివృద్ధిలోని ఒక దశలో కులవ్యవస్థ, సాంఘిక, ఆర్థికావసరాలను తీర్చింది. చాలా ప్రధాన పాత్ర నిర్వహించింది. భారత జీవనంలో గ్రామం ప్రధాన పాత్ర వహించినంతకాలం ఇలాగే జరిగింది. కులం, గ్రామ సమాజం అనే రెండు సంస్థలూ కలిసి, స్వయంగా పెంపొందే సాంఘిక జీవనాన్ని మారని సహజస్థితికి దిగజార్చినవి. భారత ప్రజల దృష్టిలో యిది స్పష్టమైన విషయం.

## గ్రామ విజయయం


గ్రామంలో స్వయంసంపూర్ణ ఉత్పత్తి వుండేది. వారికి ఇండో-గ్రీకు పాలకుల నాణాలుగానీ, వేరే వెండినాణాలుగానీ పట్టేవిగావు. ధాన్యరూపేణా పన్ను చెల్లించేవారు. కనుక నాణేలతో వారికి నిమిత్తంలేదు. సంవత్సరాలు గడిచిపోతున్నా గ్రామస్తులకు పట్టేదికాదు. గ్రామంలో ఉత్పత్తి అయిన పంటను తింటూ (పన్నులు చెల్లించగా మిగిలింది), వచ్చే ఏడాదికి సిద్ధంగా వుండేవారు. కనుక బ్రాహ్మణ జ్యోతిష్కుడు సంవత్సరాలతో నిమిత్తం లేకుండా, తిధుల గురించి వాదోపవాదాలు చేస్తుండేవారు. రాముడు లంకపై దండెత్తిన కాలం గురించి వాదించేవారు. జైన రచనలలో సంవత్సరం, శకం ప్రస్తావన వున్నది. వ్యాపారస్తులు వార్షికా జమాఖర్చులు చాలాకాలం అట్టేపెట్టేవారు. గ్రామంలో అసమాన్య వ్యక్తి వుంటే అతడిని రాజు కొలువుకు పంపేవారు. అతడి కథల్ని గాధల్ని జ్ఞాపకాలుగా గ్రామస్తులు చెప్పుకునేవారు. కొత్తవారిని గురించి తెలుసుకోవడమంటే, ప్రయాణం, యుద్ధం, వాణిజ్యం వుండేవన్నమాట. యాత్రాలరూపేణా వుండే ప్రయాణాలు ఏమంత ముఖ్యం కావు. సాయుధులు కాని గ్రామస్తులకు యుద్ధ ప్రస్తావనే వుండదు. వాణిజ్యం కొద్దిమంది వృత్తి నిపుణులకు పరిమితమై వుండేది. గ్రామ పురోహితుడికి గాధలే క్రమేణా వాస్తవమయ్యేది. కింది కులాలలో పొరుగున ఏమి జరిగినా అతడికి పట్టేదికాదు. వారితో సామాజిక సంబంధాలు పురోహితుడికి ఉండేవి కావు. స్థిరమైన ఉత్పత్తి కారణంగా గ్రామాల మధ్య తేడా వుండేదికాదు. క్రీ.శ. 1500లలో మొదలైన గ్రామానికి వెయ్యేళ్ళ పూర్వం వున్న గ్రామానికి తేడా కనిపించదు. భారతీయ గ్రామం ''కాలాతీతం'' విదేశీయుల దృష్టిలో యిలా వుండేది. గ్రామస్తులకు రికార్డులకు ప్రాధాన్యత లేదు.


మనుస్మృతికి చెందిన గ్రామ రాజ్యాలకు బౌద్ధమతంతో పనిలేదు. ఆర్యజాతులు ఇది ఆసరాగా తీసుకుని కొత్త సమాజాలను సృష్టించాయి. బ్రాహ్మణులు అహింసను, యుద్ధాన్ని బోధిస్తూ, తాము మాత్ర వేద పారాయణానికి పరిమితులయ్యారు. వేదంలో పేర్కొన్న సంప్రదాయ ఐదు యాగాలు రానురాను సూత్రప్రాయాలైనవి. ఇంద్రుడు, వేదకాలపు దేవతలు (విష్ణువు మినహా) కొత్త అవసరాలకు తగ్గట్లు మల్చడం సాధ్యపడలేదు. అయితే అలాంటి ప్రయత్నం చేశారు. కొత్త దేవుళ్ళు వచ్చారు. పల్లెటూళ్ళకు సరిపడేవారిని సృష్టించారు. విష్ణువు, నారాయణుడు, కృష్ణుడు చివరకు విజయవంతంగా నిలిచారు. ప్రాచీన, స్థానిక దేవుళ్లలో ముఖ్యులను దైవ అవతారాలుగా మార్చేశారు. ఈ కలయికతో బ్రాహ్మణులలో ఐక్యత వచ్చింది. దేశానికి సాంస్కృతిక ఐక్యత ఏర్పడింది. విదేశస్తులను కుల సమాజంలో కలుపుకోడానికి యీ మార్పు చాలా ముఖ్యం.

## భారతీయ రైతువర్గాల సాంఘిక నిర్మాణం మార్పులు

భారత రైతు సమాజాలు విభిన్న రీతులలో వుండడంవలన వారందరినీ గురించి ఒకేతీరుగా చెప్పడం కష్టం. వీటిలో పెద్ద ఉమ్మడి కుటుంబం ప్రధానం కాదు. చిన్న ఉమ్మడి కుటుంబం, ఒకే కుటుంబం, ముఖ్యంగా గమనించదగినది. చిన్నవారు మైనారిటీ తీరగానే ఆర్థిక స్వయంసంపూర్ణతతో విడిపోతున్నారు. వీటివలన గ్రామాలలో పరిశీలించినపదుడు పెద్ద ఉమ్మడి కుటుంబాలు కొద్దిగానే ఉన్నాయనీ, అవి కూడా పురోహిత, వాణిజ్య, వ్యవసాయ కులాలకు పరిమితమయ్యాయని స్పష్టపడింది. ఉత్తర భారతదేశంలోని కొన్నిచోట్ల ఒక యింట్లో అనేకమంది వుంటున్నప్పటికీ, వారంతా ఒకే కుటుంబంగా కాక ఎవరి వంట వారు చేసుకుంటూ నివసిస్తున్నట్లు తేలింది. అయితే కుటుంబంలో దగ్గర సంబంధాలరీత్యా మూడవతరం వరకు సన్నిహితంగా వుంటున్నారు. కష్టసుఖాలలోనూ, ఉత్సవాలలోనూ యీ కుటుంబాల సమైక్యత కనిపిస్తుంది. అవసరమొచ్చినప్పుడు పరస్పరం సంప్రదించుకుని ప్రధాన నిర్ణయాలు తీసుకోవడం వాంఛనీయంగా భావిస్తున్నారు. సనినహిత బంధువల మధ్య యిలాంటి సంబంధాలు సాంఘిక అదుపుకు దోహదం చేస్తాయనుకుంటున్నారు. దూరపు బంధువుల మధ్య కూడా యీ విధమైన సంబంధాలున్నా సుదూర ప్రాంతాలలో వారుండడంవలన సమర్థవంతంగా పనులు సాగడంలేదు. ప్రజలు బందుత్వరీత్యా ప్రవర్తిస్తూ కష్టాలలో తమవారి నుండి సానుభూతిని, మద్దత్తునూ ఆశిస్తున్నారు.

## భారతీయ సమాజాలు




1. వ్యక్తి
2. కుటుంబం
3. దగ్గర బంధువుల సమూహం
4. పారంపర్యత
5. బంధువులు
6. ఉపకులం/కులం
7. వర్ణం

1. వ్యక్తి
2. కుటుంబం
3. గ్రామం
4. గ్రామాంతర వ్యవస్థ
5. ప్రాంతం
6. దేశం

అనుబంధం - 2

# అర్థవలస గురించి కొన్ని ఉదా :

## 1966 నుండి 1982 వరకు ఫైనాన్షియల్ సంస్థలకు అందిన విదేశీ రుణాలు

**ICICI :** ఇండస్ట్రియల్ క్రెడిట్ అండ్ ఇన్వెస్టిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా: భారత పారిశ్రామిక రుణాల పెట్టుబడి సంస్థ.

**IDBI :** ఇంస్ట్రియల్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా: భారత పారిశ్రామికాభివృద్ధి బ్యాంకు.

**IFC :**ఇండస్ట్రియల్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా : భారత పారిశ్రామిక ద్రవ్య సంస్థ.

**SFC :** స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్, రాష్ట్ర (ల్లో) ద్రవ్య పెట్టుబడి సంస్థ.

దీనిలో ప్రత్యక్ష రుణాలు, అండర్ రైటింగ్స్ (పూచీలు) రీ-ఫైనాన్స్ బ్యాంకులకు, బిల్లులు రీ-డిస్కౌంటింగ్ రూపాల్లో అన్ని చేరి వుంటాయి.

| | ICICI | IDBI | IFC | TOTAL |
|---|---|---|---|---|
| ప్రపంచ బ్యాంకు | **453.37** | **61.17** | -- | **514.54** |
| జర్మనీ | **38.11** | -- | **56.14** | **94.25** |
| బ్రిటన్ | **1.76** | -- | -- | **1.76** |
| మొత్తం | **493.24** | **61.17** | **56.14** | **610.55** |

IDA = **అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ**

IBRD = **ప్రపంచ బ్యాంకు**

PL = **పబ్లిక్ లా 480.**

## ప్రభుత్వరంగంలో ఆయిల్ పరిశ్రమ

1. కొచ్చిన్ నూనెశుద్ధి కర్మాగారం : **ఇది ఫిలిప్స్ పెట్రోలియం సంస్థ పెత్తనంక్రింద వున్నది.**

2. మద్రాసు నూనెశుద్ధి కర్మాగారం : **నేషనల్ ఇరానియన్ ఆయిల్ కంపెనీ, అమెరికా ఆయిల్ కంపెనీలు దీనిపై పెత్తనం చెలాయిస్తున్నాయి.**

3. ఆయిల్ ఇండియా లిమిటెడ్ : **దీనిలో భారత ప్రభుత్వానికి, బర్మా షెల్‌కు చెరి సగం వాటాలున్నాయి.**

4. ఇండియన్ ఆయిల్ బ్లండింగ్ లిమిటెడ్ : **అమెరికాకు చెందిన మొబైల్ పెట్రోలియం కంపెనీతో సమాన వాటాల ప్రాతిపదికపై యిది స్థాపించబడింది.**

ఇండియన్ కేబుల్ కంపెనీ : **బ్రిటన్ ఇన్సులేటర్ కేబుల్ కంపెనీకి యిది ఉప సంస్థ (subsidiary).**

లారెన్స్ & టుబ్రో సెస్ - ర్యాలీ : **మూలధనంలో 51% బ్రిటన్‌కు చెందిన ర్యాలీ ఇండస్ట్రీస్ లిమిటెడ్.**

ఉద్యోళ మిషినరీ : **పశ్చిమ జర్మనీ ఉప సంస్థ. 66.23% వాటాలున్నాయి.**

వజీర్ సుల్తాన్ కంపెనీ : **బ్రిటన్‌కు చెందిన ర్యాలీ ఇన్వెస్ట్‌మెంట్ కంపెనీ ఉప సంస్థ.**

మధురా మిల్స్, కోరమాండల్, ర్యాలీస్, షా వాలేస్, సింప్సన్, డనలప్, కోహినూర్ మిల్స్, క్రాంప్టన్ గ్రీవ్స్, బెంగాల్ పేపర్, బెంగాల్ కోల్, టిటాఘర్ పేపర్.

**హిందుస్థాన్ అల్యూమినియం :**

బిర్లా కుటుంబ పరిశ్రమలలో యిది అన్నిటికంటే పెద్దది. 1966లో యీ కంపెనీ ఆస్తుల మొత్తం

49.30 కోట్లు. దీని చెల్లించని మూలధనం (paid up capita) 9.99 కోట్లు మాత్రమే. ఆస్తుల విలువచెల్లించిన మూలధనం కంటే ఐదు రెట్లున్నది. ప్రపంచంలోనే అది పెద్ద కంపెనీలలో ఒకటైన ***కైజర్ సంస్థ*** యీ కంపెనీలో మైనారిటీ వాటాదారు. ***''అమెరికా ఎగుమతి దిగుమతి బ్యాంకు అందజేసిన రుణాన్ని కూడా యీ కైజర్ అల్యూమినియం అండ్ కెమికల్ కార్పొరేషన్ సంస్థయే ఏర్పాటుచేసింది''.*** PL-480 క్రింద ఐదు కోట్ల రూ॥లు అమెరికా ఎగుమతి దిగుమతి సంస్థ 29.65 మిలియన్ డాలర్ల రుణాన్ని పొందింది. PL-480 నిధుల ద్వారా, అమెరికా ఎగుమతి దిగుమతి బ్యాంకు ద్వారానూ, అంతర్జాతీయ ఫైనాన్స్ పెట్టుబడి నుండి 27 కోట్ల కంటే హెచ్చుగానూ రుణాలను స్వీకరించింది.

### 2. హిందుస్థాన్ మోటార్స్ :

బిర్లా కుటుంబం పెద్ద సంస్థలలో యిది రెండవది. ఈ సంస్థలతో బిర్లా వాటాల పెట్టుబడి ***20%*** కంటే తక్కువే. ఈ కంపెనీ ***అమెరికాకు చెందిన అభివృద్ధి రుణనిధి సంస్థ (DLF) అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ (AID)ల*** నుండిలభ్యమైన రుణాలపై ఆధారపడివున్నది. (41.75 మిలియన్ డాలర్లు).

### 3. ఓరియంట్ పేపర్‌మిల్స్ :

ప్రైవేటు రంగంలో కాగితం ఉత్పత్తి చేసే కంపెనీలలో అన్నింటికంటే పెద్ద కంపెనీ. దీని మొత్తం ఆస్తుల విలువ 28.70 కోట్లు. ఈ కంపెనీ అమెరికా ఎగుమతి దిగుమతి బ్యాంకు 1965-66లలో అందించిన 18.50 మిలియన్ డాలర్లపై ఆధారపడే నిర్మించబడింది.

### 4. సింథటిక్ అండ్ కెమికల్స్ :

ఈ కంపెనీ కీలచంద్ కుటుంబానికి చెందినట్లు చెప్పబడుతున్నది. ***ప్రపంచంలో అతి పెద్ద కంపెనీలలో ఒకటైన ఫైర్ స్టోన్ టైర్ అండ్ రబగిర్ కంపెనీ (అమెరికా)కి యీ కంపెనీ వాటాలో 1.13 కోట్ల విలువ గల యీక్విటీ వాటాలు (1960 నాటికి) వున్నాయి.*** కీలచంద్, వారి మిత్రులకు 1.72 కోట్ల రూ॥ల వాటాలున్నాయి. 1960 ఫైర్‌స్టోన్ కంపెనీ 56.25 లక్షల డాలర్లను యీ కంపెనీకి అందజేసింది. అదే సంవత్సరం అమెరికాకు చెందిన మూడు బ్యాంకులు 60 లక్షల డాలర్స్; అమెరికా ప్రభుత్వం PL-480 క్రింద (1961) 3.90 కోట్లను, (1962) 1.52 కోట్లను, 1964లో ఫైర్ స్టోన్ కంపెనీ 47.50 లక్షల రూ॥లు భారత కరెన్సీలోనూ, 22 లక్షల డాలర్స్ అమెరికా కరెన్సీలోనూ అందజేసింది.

### 5. నేషనల్ ఆర్గానిక్ కెమికల్స్ :

ఇది మఫత్‌లాల్ గ్రూపుది. కాని వాస్తవానికి ***యిది రాయల్ డచ్, షెల్ గ్రూపు కంపెనీల ఉప సంస్థ.*** 1966లో యీ కంపెనీ మొత్తం ఆస్తులు 13.80 కోట్లు. షెల్ కంపెనీ చమురు పరిశ్రమలో ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన గుత్త సంస్థ. ఈ విదేశీ కంపెనీ 1965లో 9.2 మిలియన్ స్టెర్లింగ్ రుణం యివ్వడానికి అంగీకరించింది.

### 6. ఇండియన్ ఐరన్ అండ్ స్టీల్ కంపెనీ :

ఇది మార్టిన్-బదర్స్ వారి కంపెనీ. ఇది ''భారత బ్రిటిష్ సంయుక్త సంస్థ''. కంట్రోలింగ్ బ్లాక్‌లో ***మార్టిన్ 40%, ముఖర్జీకి 37%, బెనర్జీకి 14%*** వాటాలున్నాయి. ఈ కంపెనీ ''ఆధునికీకరణకు, విస్తరణకు నాలుగు రుణాల ద్వారా ***ప్రపంచబ్యాంకు 98.65 మిలియన్ డాలర్లు మంజూరుచేసింది.***

### 7. టాటా ఐరన్ అండ్ స్టీల్ కంపెనీ (TISCO)

1966లో దీని ఆస్తులు 163.24 కోట్లు. స్వీకరించిన రుణాలు 86 కోట్లకు తక్కువ లేవు.

***ప్రపంచబ్యాంకు 75 మి.డా.-32.50 మి.డా.ను, DLF, AIDలు 7.70 మి.డా. రుణాలుగా మంజూరుచేశాయి.***

***ఈ మూడు రుణాల మొత్తం 86.56 కోట్లకు సమానం.***

### 8. టాటా ఇంజనీరింగ్ అండ్ లోకోమోటివ్ కంపెనీ (TELCO)

ఇది టాటాకు సంబంధించిన రెండవ పెద్ద సంస్థ. దీని ఆస్తులు 78.36 కోట్లు. ***జర్మనీకి చెందిన బెంజ్ కంపెనీ 1958 నాటికి 16% వాటాలున్నాయి. 1962లో అమెరికాకు చెందిన DLF, AID 10.28 కోట్లకు***

***సమానమైన 13.7 మి. డాలర్స్‌ను రుణం అందజేసింది. 1964లో 8.75 కోట్ల రూ॥ను అందజేయగా, జర్మనీ (1964లో) 1.36 కోట్ల రుణాన్ని అందజేసింది. రెండేళ్ళలో అంతర్జాతీయ ఫైనాన్స్ పెట్టుబడి*** నుండి యీ కంపెనీకి మొత్తం 20 కోట్ల రూ॥లు మంజూరైంది.

**9. టాటా పవర్ :**

1966లో మొత్తం ఆస్తులు 30 కోట్ల రూ॥లు. ఈ కంపెనీ ప్రపంచబ్యాంకు DLF, AIDల ద్వారా 3.84 మి.డా. + 9.66 మి.డి. + 17.90 మి.డా. ***(మొత్తం ప్రపంచబ్యాంకు రుణం 18 కోట్లు + DLF, AID రుణం 13 కోట్లు) పొందింది.***

★ ***టాటాకు చెందిన యీ మూడు కంపెనీల ఆస్తుల విలువ 271 కోట్లు వుండగా, ప్రపంచబ్యాంకు, అమెరికా సంస్థల నుండి 140 కోట్ల రుణాలు పొందినవే.***

**10. మద్రాసు అల్యూమినియం కంపెనీ :**

మాంటే కాంటినీ — 1.2 కోట్ల రూ॥లు.

మద్రాసు స్టేట్ ఇండస్ట్రియల్ ఫైనాన్స్ కార్పొరేషన్ (MSIFC)-1.5 ,,

ఇండస్ట్రియల్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (IFCI) 1.2 ,,

డైరక్షన్స్, పబ్లిక్

దీనిలో ఇటాలియన్ సంస్థ అయిన మాంటే కాంటినీ ఒక్క పైసా కూడా విదేశీ మారక ద్రవ్యం కూడా చెల్లించకుండా,

1. సాంకేతిక పరిజ్ఞానం అందజేసినందుకు 45 లక్షలు.

2. ఇంజనీరింగ్ ఫీజులు, డ్రాయింగులు, కర్మాగారిన్ని కొనుగోలు చేయడంలో సహాయం, సర్వీసులకు 40 లక్షలు.

3. విదేశీ నిపుణులు, విదేశీ కాంట్రాక్టర్లు, యితర సర్వీసులు, వీటి ఖర్చులు, చార్జీలు 35 లక్షలు.

మొత్తం 120 లక్షలు.

| | |
|---|---|
| పై పది కంపెనీల ఆస్తుల విలువ | ..................534.06 కోట్లు. |
| ఐదు కంపెనీల ఆస్తుల విలువ | ..................31.90 కోట్లు. |
| 1. మాండ్యా నేషనల్ పేపర్‌మిల్స్ | ..................5.15 కోట్లు |
| 2. ఇండియన్ రెయిన్ కార్పొరేషన్ | ..................7.26 కోట్లు |
| 3. నేషనల్ ఇంజనీరింగ్ | ..................5.29 కోట్లు. |
| 4. ప్లాస్టో ప్రొడక్ట్స్ | ..................7.92 కోట్లు. |
| 5. భారత ఫోర్డ్ | ..................5.98 కోట్లు. |

15 కంపెనీల ఆస్తుల విలువ 565.90 కోట్లు.

35% అమెరికా కంపెనీలు ఐదవ వంతు విదేశీ కంపెనీలు DLF, AIDల ద్వారా 3.23 కోట్ల రుణం. 3.54 కోట్లు డిఫర్డ్ పేమెంట్స్ అమెరికాకు యీక్విటీ వాటాలు కాక, అమెరికా ఎగుమతి, దిగుమతి బ్యాంకుల ద్వారా 2.93 కోట్ల రుణం.

1. ఎస్కార్ట్: (15.55 కోట్లు) - ***పశ్చిమ జర్మనీకి చెందిన Man & AEG, అమెరికాకు చెందిన వెస్టింగ్ కంపెనీ, బ్రిటన్‌కు చెందిన ఫెర్గుసన్***

2. మద్రాసు రబగిర్స్ (7.31 కోట్లు) - ***25% అమెరికాకు చెందిన వ్యాన్స్ ఫీల్డ్ కంపెనీ.***

3. నిర్లాన్ సింథెటిక్ ఫైబర్స్ అండ్ కెమికల్స్ (7.36 కోట్లు) - ***మూడొంతులకు పైగా అమెరికాకు చెందిన వాన్ కొసారన్ ఇంటర్నేషనల్‌కు ఈక్విటీ షేర్స్ - 66 లక్షల విదేశీమారక ద్రవ్యం రుణం.***

4. ఆయిల్ ఇండియా (90.79 కోట్లు) - ***50% బర్మా రిట్ కంపెనీ.***

5. ఆసియా కేబుల్స్ (5.70 కోట్లు) - ***25% ఎన్‌ఫీల్డ్ 26% డంకన్ బ్రదర్స్ - బ్రిటన్, అమెరికా.***

6. వోల్టాస్ (31.05 కోట్లు) - ***వోల్టార్క్స్ అనే సంస్థ* + *TATA.***

**1. వ్యవసాయం :**

లిప్టన్, బ్రూక్‌బాండ్ కంపెనీలు (Britain) 85% వ్యాపారం వీరి చేతుల్లో వుంది. కాఫీ తోటలలో మూడవవంతు, రబగిరు తోటలలో ఐదవ వంతు విదేశీ కంట్రోలులో వుంది. CIBA, ICI (ఇండస్ట్రియల్ కెమికల్ ఇండస్ట్రీస్) ట్రాక్టర్స్, పురుగుమందులు వగైరా.

తేయాకు పరిశ్రమకు సంబంధించి యంత్రసామాగ్రి డేవిడ్‌సన్ ఆఫ్ ఇండియా సంస్థ; బ్రిటీష్ ఇ,డియా ఎలక్ట్రికల్ కన్‌స్ట్రక్షన్ కంపెనీ, పోర్డ్ ఇంజనీరింగ్ కంపెనీ, మరియు స్టీల్ సంస్థలు విదేశీ కంట్రోలుక్రింద వున్నవే.

**2. ఆహార పదార్థాల పరిశ్రమ :**

దేశంలోని వనస్పతి ఉత్పత్తిలో 33.1% హిందుస్తాన్ లివర్ లిమిటెడ్ చేతిలో వుంది. గ్లాస్కో లేబరేటరీస్, హార్లిక్స్ సంస్థలు, పాలపొడి ఉత్పత్తిలో, బిస్కట్ల తయారీలో బ్రిటానియా బిస్కెట్స్, హాంట్లీ పామర్ సంస్థలు.

**3. గనుల త్రవ్వకం :** చాలా భాగం బ్రిటీష్ సంస్థల క్రింద వున్నది. కెనడా సంస్థలు.

**4. సిగరెట్స్ :** బ్రిటీష్-అమెరికా-ఇంపీరియల్ టుబాకో లిమిటెడ్ - VST

**5. వస్త్రాలు :** అమెరికా-బ్రిటన్.

**6. పాదరక్షలు :** బాటా షూ ప్రైవేట్ లిమిటెడ్. 99.6% దేశీయ రకాలలో.

**7. లోహాలు :** అమెరికా యిటీవల ప్రాబల్యం. 80% పశ్చిమ దేశాల రకాలలో ఆధిపత్యం.

**8. సైకిల్స్ :** అమెరికా, బ్రిటన్, మోటారు వాహనాలు; విడిభాగాలు అమెరికా, బ్రిటన్, జపాన్ వగైరా.

**9. విద్యుత్ :** పశ్చిమ జర్మనీ, బ్రిటన్.

**10. మందులు :** 90% విదేశీ కంపెనీలు.

**ఎరువుల ఉత్పత్తి :**

ETD, ప్యారీ, కోరమాండల్, కాన్పూర్ ఫెర్టిలైజర్ ఫ్యాక్టరీ, (ICI క్రింద వున్న ఇండియన్ Explosives Company ఉప సంస్థ), జవారీ, ఆగ్రో కెమికల్స్ (బిర్లా).

పశ్చిమ జర్మనీకి చెందిన ఉప సంస్థ ఉత్కళ మెషినరీ ప్రైవేటు లిమిటెడ్. బ్రిటన్‌కు చెందిన సైమన్ కార్వెస్ ఎరువుల కర్మాగారాల యంత్రాల ఉత్పత్తిలో ప్రధాన స్థానమాక్రమిస్తున్నాయి.

**ఆహార పదార్థాల పరిశ్రమలు :**

దేశంలోని వనస్పతి ఉత్పత్తిలో 33.1% హిందుస్తాన్ లివర్ లిమిటెడ్ అనే ఒక విదేశీ సంస్థ చేతిలో కేంద్రీకృతమైవుంది. టాపీరు, తదితర స్వీట్స్, చాక్లెట్స్ తయారీలో ప్యారీ కంపెనీ, క్యాడ్‌బరీ కంపెనీలు ప్రాబల్యం వహిస్తున్నాయి. బిస్కట్ల తయారీలో బ్రిటానియా బిస్కట్ కంపెనీ, హాంట్లీ పామర్ సంస్థలు అతి ముఖ్యమైనవి. ఈస్టు తయారీ దాదాపు పూర్తిగా షావాలేస్ విదేశీ గుత్తసంస్థచే దేశంలో స్థాపించబడిన ఈస్ట్ ఇండియా కంపెనీ గుత్తాధిపత్యంక్రిందనే వున్నది. పాలపొడి ఉత్పత్తిలో హిందుస్తాన్ లివర్, గ్లాస్కో లేబరేటరీస్, హార్లిక్స్ సంస్థ ప్రధాన స్థానమాక్రమిస్తున్నాయి. Sweetened Milk Cream (మీగడ వస్తువులు) ఘనీభవి,చిన పాల ఉత్పత్తి (Condensed milk) ఒకే ఒక సంస్థ అయిన నెజిల్స్ కంపెనీ అనే విదేశీ సంస్థ చేతులలో ఉంది. డెయిరీ (పాడి) యంత్రాలలో సామాగ్రిలో 50% విదేశీ సంస్థ అయిన లారెన్స్ అండ్ టుబ్రో సంస్థదే.

**సిగరెట్స్ :** సిగరేట్ల ఉత్పత్తిలో భారతదేశంలో అతి పెద్ద సంస్థ ఇంపీరియల్ టుబాకో కంపెనీ (ప్రస్తుతం ITC Ltd.) విస్తృత ప్రచారం కలిగిన చార్మినార్ సిగరెట్ల తయారుచేసే మరొక పెద్ద సంస్థ VST బ్రిటన్, అమెరికా టుబాకో కంపెనీల క్రింద వున్నది.

**వస్త్రాలు :** భారతదేశం మొత్తం అంచనా వేసిన వున్ని అవసరాలను తీర్చడంలో ఐజాక్ హోలైన్స్ అగ్రస్థానం

వహిస్తోంది.

**మోటారు వాహనాలు :** అశోక్‌లీలాండ్ కంపెనీ, హిందుస్తాన్ మోటార్స్, ప్రీమియర్ ఆటోమొబైల్స్ సంస్థలు విదేశీ ప్రాబల్యంక్రింద వున్నవే. విడిభాగాలు, టైర్లు, ట్యూబ్స్, డనలప్, ఫైర్‌స్టోన్, గుడ్ ఇయర్, సియట్ సంస్థల చేతుల్లోనూ; బ్యాటరీలు అసోసియేటెడ్ బ్యాటరీ మేకర్స్ (Eastern) Ltd., క్లోరైడ్ బ్యాటరీ లిమిటెడ్; విద్యుత్ విభాగాలకు, లూకాస్ లిమిటెడ్ ద్వారా రాబోర్డ్ బోష్ అనే సంస్థచేతిలో; చక్రాల ఉత్పత్తి డనలప్ సంస్థ అయిన వీల్స్ ఇండియా లిమిటెడ్.

**మోటారు సైకిళ్ళు-స్కూటర్లు :** స్కూటర్ల ఉత్పత్తిలో 52% Automobile Products of India Ltd. చేతిలో వున్నది. మోటారు సైకిల్స్ - ఎన్‌ఫీల్డ్, ఎస్కార్ట్స్ అనే సంస్థ చేతుల్లోనూ, త్రీ వీలర్స్ 70%; ఆటో ప్రోడక్ట్స్. ఇంజన్స్ - ఎన్‌ఫీల్డ్-లిలియర్స్ ఇంజనీరింగ్ ఉమ్మడి సంస్థ.

**విద్యుత్ సామాగ్రి :** ట్రాన్స్‌ఫార్మర్స్ తయారీలో ప్రపంచ ప్రఖ్యాత కంపెనీల చేతులలో వున్నది. AEI ఇండియా ప్రై. లి., బ్రిటీష్ ఇండియా ఎలక్ట్రికల్ కన్‌స్ట్రక్షన్స్, క్రాంప్టన్ పార్కిన్‌సన్, హెక్ బ్రిడ్జి హెవిట్జి మరియు ఈసన్ సంస్థలు.

విద్యుత్ కేబుళ్ళ ఉత్పత్తిలో ఇండియన్ కేబుల్ కంపెనీ బ్రిటిష్‌వారి ఉప సంస్థ కేబుల్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాలో పశ్చిమ జర్మనీ వారి పెత్తనం ఎక్కువగా వుంది. ట్రాక్-కేబుల్ సంస్థ జపాన్‌వారి ప్రాబల్యంక్రింద. ఎలక్ట్రిక్ ల్యాంప్ మాన్యుఫాక్చరర్స్ లి., ఫిలిప్స్ ఇండియా, హింద్ ల్యాంప్, ఓస్లర్ ఎలక్ట్రికల్ ల్యాంప్ మాన్యుఫాక్చరింగ్.

**మందులు :** భారతదేశంలో రిజిస్టర్ అయిన కంపెనీలలో 90% విదేశీయులవే. మెర్క్ షార్క్ & ధోమ్, పార్క్ డేవిస్, జాఫీ, మేనర్స్, హెక్స్ట్, సీబా, సైనమెడ్, ఫైజర్, గ్లాక్సో, బరోస్ వెల్‌కమ్, జాన్సన్ & జాన్సన్, ట్యూమెక్స్ ప్రై. లి., స్కివ్‌చ్ సన్స్.

మెర్క్ షార్క్ & ధోమ్ కంపెనీ సల్ఫా థియోజోల్, ఫాధలైన్ మందుల ఉత్పత్తిని కంట్రోలు చేస్తున్నది. అయోడిక్విన్, క్లోరామైసిన్ ఉత్పత్తిలో పార్క్ డేవిడ్ కంపెనీ గుత్తాధిపత్యం వహిస్తున్నది. టూలుగిమైసెడ్ (డయాబెటిస్) మందు తయారీ 99% హెక్స్ట్ చేతిలో; B12 మెర్క్ షార్క్ కంపెనీ; టెట్రాసైక్లిన్, సైనమెడ్, ఫైజర్ కంపెనీ క్రింద వున్నవి.

**ఇంపీరియల్ టుబాకో కంపెనీ :** లాభశాతం - 11,364%.

**మందుల కంపెనీ (అమెరికా) :** యూరపులో అమ్మే ధరలకన్నా 300 నుండి 1130% ఎక్కువ అమ్ముతున్నారు. ఉదా. డైబెంజో సైక్లో హెపాట్రియెన్ సైపెరినో అనే మందు యూరపులో కిలో 20.50 డాలర్లు కాగా, ఒక అమెరికా సంస్థ భారతదేశంలోని ఒక ఉప సంస్థకు కిలో 1,060 డాలర్లకు అమ్మింది. అంటే 5,171% ఎక్కువ.

**కాల్గెట్-పామోలివ్ (అమెరికా) : ......**

## సోవియట్ యూనియన్

1953లో భారతదేశంలో రష్యా కేవలం 1.30 కోట్ల వ్యాపారం జరపగా, 1986-87లో 4,000 కోట్ల వ్యాపారం జరిపింది. 1990 10,000 కోట్లు.

1973-74లో భారతదేశం సోవియట్ యూనియన్ నుండి 13.90 కోట్ల సహాయం తీసుకోగా, **56.7** పాత రుణాలు తిరిగి చెల్లింపు రూపంలో చెల్లించింది.

భారతదేశం రష్యా నుండి చేసుకున్న దిగుమతులలో యంత్రాలు, యంత్ర పరికరాలు 1968లో 90% కాగా, రష్యాకు భారత్ చేసిన ఎగుమతులలో జనపనార, ఉన్ని, తోళ్ళు, టీ, కాఫీ, సుగంధ ద్రవ్యాలు వంటి సాంప్రదాయిక వస్తువులు 37 శాతం వున్నాయి.

రష్యా తన ఆర్థిక వ్యవస్థను యుద్ధ ఆర్థిక వ్యవస్థగా మార్చడం వలన తన దేశ మార్కెట్ అవసరాలకోసం వినియోగ సరుకులను (సబుగిలు, ఫేస్ పౌడర్స్ వగైరా); యుద్ధ పరిశ్రమలకు అవసరమైన మధ్యంతర సరుకులను (మౌలిక రసాయనాలు, అల్యూమినా, ప్రత్యేక రకపు ఉక్కు వగైరా) దిగుమతి చేసుకుంటున్నవి. దీనితోపాటు స్విచ్ ట్రేడ్ (మన దేశంలో తయారయ్యే సరుకును మరో దేశంలో అమ్మడం) కొరకు కూడా భారత్ నుండి ఎగుమతులు జరుగుతున్నవి.

**ప్రపంచబ్యాంకు షరతులు :**

1. చౌకధరకు సరుకులు అమ్మాలనీ,
2. ప్రైవేటు రంగానికి పూర్తి స్వేచ్ఛనివ్వాలనీ,
3. దిగుమతులపై విధి నిషేధాలు తొలగించాలనీ,
4. విదేశీ ద్రవ్య మారక చట్టాన్ని (FERA) మరింత సరళం చేయాలనీ,
5. దేశంలోని ధరలపై కంట్రోలు వుండరాదనీ,
6. కంపెనీ కార్మికులను, ఉద్యోగులను తొలగించడానికీ,
7. కంపెనీలు మూతవయడానికీ సంపూర్ణ స్వేచ్ఛనివ్వాలనీ,
8. వెనకబడిన ప్రాంతాలలో పెట్టే పరిశ్రమలకు రాయితీలు కోతపెట్టి ఆ ప్రాంతాల సంఖ్యను 246 నుండి 20కి కుదించాలి.

*(30.4.1987)*.

ఇతర దేశాలకంటే అమెరికాలో ఎక్కువమంది బిలియనీర్లు (100 కోట్ల డాలర్లు, అంతకు మించిన ఆస్తులు గలవారు).

ప్రపంచంలో అందరికన్నా ఆస్తిపరుడు, జపాన్‌లో హోటళ్ళు, రైల్‌రోడ్లు నిర్వహించే పెద్ద వ్యాపారవేత్త ***'యోషియాకి సుద్యుమి'*** అని ఆ పత్రిక (ఫోరెగిస్) పేర్కొంది. అతని ఆస్తుల విలువ ***850 కోట్ల డాలర్లు.***

రెండవ స్థానంలో అమెరికన్ అయిన ***బిల్ గేట్స్*** ('మైక్రోసాఫ్ట్' అనే కంప్యూటర్ సాఫ్ట్‌వేర్ తయారీ సంస్థ అధిపతి) ఆస్తుల విలువ ***820 కోట్ల డాలర్లు.***

358 మంది బిలియనీర్ల లిస్టులో అమెరికన్లు-***120***మంది; జర్మన్‌లు-***42*** మంది; జపనీస్-***36*** మంది వున్నారు.

## విదేశీ సంస్థలు

| | | |
|---|---|---|
| పైలెట్ పెన్ | పైలెట్ పెన్ కం. | జపాన్ |
| కోర్స్ ఇండియా | సన్స్ కెమికల్స్ లి. | అమెరికా |
| స్టాండర్డ్ పెన్సిల్ ఫ్యాక్టరీ | A.C. జాన్సన్ & కం. | అమెరికా |
| మద్రాసు పెన్సిల్ ఫ్యాక్టరీ (అమెరికా) | హార్ట్ మిత్ లి. | కోహినూర్ వీనస్ |
| రెమింగ్‌టన్ | స్పెరిలాండ్ కోర్పు | అమెరికా |
| MAX-10 | జపాను | |
| నీడిల్ ఇండస్ట్రీస్ ఆఫ్ ఇండియా | నీడిల్ ఇండస్ట్రీస్ | ఇంగ్లాండు. |
| కాల్గెట్ పామోలివ్ | లాభశాతం 3500 % | అమెరికా |
| వింకో | | |
| జీవన్‌లాల్ కం. | | |
| ఇండియన్ అల్యూమినియం | | |
| హిందుస్తాన్ అల్యూమినియం | | |

మద్రాసు అల్యూమినియం, యీ నాలుగు కైజర్స్ కంపెనీ (కెనడా), బయాంటీ కాటిసో (ఇటలీ).

త్రివేణి ఇంజనీరింగ్ (చక్కెర-బూకర్స్ షుగర్ మిషినరీ గ్రూపు పరిశ్రమ యంత్రాలు) -- ఇంగ్లాండు.

| | |
|---|---|
| 7'O Clock | England. |
| స్విష్ బ్లేడ్స్ | స్విష్ కంపెనీ. |
| ఫిలక్స్ | హాలెండ్, ఫిలక్స్ గ్లాస్ కంపెనీ ఫాబ్రికేన్) |
| బుష్ | లండన్ రాంక్ బుక్ మర్ఫీ. |
| మర్ఫీ | ఇంగ్లాండు |
| నేషనల్ ఎకో రేడియో | ఇంగ్లాండు, ప. జర్మనీ |
| GEC | General Elec. Com. of England. |
| HMV | |

11.5 మిలియన్స్ 1500 రూ॥ల స్తోమత గల కన్స్యూమర్స్.

పాలిస్టర్ స్టాపుల్ ఫైబర్ మీద KGకి సుంకం 25% నుండి 15%కు తగ్గించారు. అలాగే ఫిలమెంట్ పాలిస్టర్ నూలుమీద కిలోకి 83.75 నుండి 53.75లకు తగ్గించారు. దేశంలో 90 వేల టన్నుల పాలిస్టర్ నూలు, లక్షా పదివేల టన్నుల ఫైబర్ ఉత్పత్తి అవుతుంది. నూలుమీద తగ్గించిన సుంకంవలకల 270 కోట్ల రూ॥లు, ఫైబర్‌మీద తగ్గించిన రాయితీవల్ల 90 కోట్ల రూ॥లు మొత్తం 360 కోట్ల రూ॥లు ప్రభుత్వం పోగొట్టుకున్నది. ఈ పరిశ్రమ మొత్తం ఉత్పత్తిలో సగం రిలయెన్స్ ఇండస్ట్రీస్‌దే. (1987).

## ఆసియన్ బ్రౌన్ బ్రేవరీ

3.5 కోట్ల రూ॥ల ఖర్చుతో ఎలక్ట్రికల్ లోకోమోటివ్ (కరెంట్ రైలు ఇంజన్) ఉత్పత్తి చేయడానికి రెండు స్వదేశీ సంస్థలు సిద్ధమైనప్పటికీ 45 కోట్ల వంతున ఖరీదు చెల్లించే షరతుపైన స్విట్జర్లాండ్‌కు చెందిన ఆసియన్ బ్రౌన్ బ్రేవరీ (ABB) నుంచి 30 లోకోమోటివ్‌లు కొనుగోలు చేయడానికి ప్రభుత్వం సిద్ధమైంది.

రైల్వే బోర్డ్ నడుపుతున్న చిత్తరంజన్ ఫ్యాక్టరీ, అలాగే BHEL మూడున్నర కోట్ల ఖర్చుతోనే లోకోమోటివ్ ఉత్పత్తి చేయడానికి సిద్ధంగా వున్నాయి. ఒక దశలో ABB లోకోమోటివ్‌లు అవసరంలేదనీ, అంతేగాక అంతటి లోకోమోటివ్‌లు ప్రయాణించడానికి మన ట్రాక్‌లు అనువుగా లేవని రైల్వేబోర్డ్ అధికారులు కమిటీముందు వాంగ్మూలం యిచ్చారు. ఈ కమిటీ ఆర్డర్ యివ్వనవసరం లేదని ప్రభుత్వానికి తెలియపర్చింది. పార్లమెంటు సభ్యులతో కూడిన యీ కమిటీకి బాగారెడ్డి ఛైర్మన్‌గా వున్నారు. దీనిపై కేంద్ర ప్రభుత్వ క్యాబినెట్ రైల్వే మంత్రి, ఆర్థిక మంత్రి, వాణిజ్య మంత్రి సభ్యులుగా ముగ్గురితో ఒక సబ్‌కమిటీ ఏర్పాటుచేసింది. ఈ సబ్‌కమిటీ నివేదిక మేరకు 30 లోకోమోటివ్‌ల కోసం ABBకి ఆర్డర్ యివ్వాలని మే 29న కేంద్రప్రభుత్వం నిర్ణయించింది. *(1.6.1993).*

## షేర్

- ★ కన్వర్టబిలిటీ వల్ల రాణించే సంస్థలు అనేకం వున్నాయి. ఎగుమతుల సంస్థల లాభాల మార్జిన్లు పెరిగే అవకాశం వుంది.
- ★ గత ఏడాది షేర్ల నగదు విలువలో సగం వంతు పడిపోవడంతో ఇన్‌వెస్టర్లు ***1,50,000*** కోట్ల రూ॥లు నష్టపోయారు. సెక్యూరిటీ స్కామ్‌లో బ్యాంకులు ***4,000*** కోట్ల రూ॥లను మాత్రమే నష్టపోయాయి. మరి ఇన్‌వెస్టర్ల నష్టం ***లక్ష కోట్లు*** రాటింది. *29.3.1993 ప్రభ.*
- ★ 1987-88లో ***454.5***కి పరిమితమైన బొంబాయి స్టాక్ బజారు 1992 మార్చిలో ***4285*** పాయింట్లకు పెరిగింది. 1992 మార్చిలో బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజి మొత్తం టర్నోవరు ***4215*** కోట్ల రూ॥లు.
- ★ 1991 ఏప్రిల్‌లో ***2200*** రూ॥లు వున్న ACC షేరు ధర 1992 మార్చి నాటికి ***88,000*** రూ॥కు పెరిగింది.
- ★ 1991 ఏప్రిల్‌లో ***63*** వున్న అపోలో టైర్ల షేరు ధర 1992 మార్చి నాటికి ***480*** రూ॥కు పెరిగింది.
- ★ ఇన్‌వెస్టర్లు ***రెండు కోట్ల*** మందికి పెరిగిపోయారు.

*4.5.1993 ఈనాడు*

## విత్తనాలు

★ భారత వ్యవసాయ పరిశోధనా మండలి కేంద్రప్రభుత్వం పక్షాన దేశంలో సాగుతున్న పరిశోధనలను సమన్వయపరుస్తున్నది. 6,500 మంది శాస్త్రజ్ఞులు, 8,000 మంది సాంకేతిక నిపుణులు యీ మండలిలలో పనిచేస్తున్నారు. వివిధ రాష్ట్రాల్లోని 27 వ్యవసాయ విశ్వవిద్యాలయాలలో 25 వేల మంది శాస్త్రజ్ఞులు వున్నారు. వీరందరి కృషి ఫలితంగా 1992 ఫిబ్రవరి వరకు 1937 మేలుజాతి వంగడాలను రూపొంది విడుదలైనాయి. వ్యవసాయానికి అనుకూలమైన భూములకే గాక, మెట్ట ప్రాంతాలు, చౌడు భూములకు, ముంపు ప్రాంతాలకు పనికివచ్చే వంగడాలను రూపొందించాయి.

★ ఇప్పటివరకు వున్న మొక్కల వంగడాల రక్షణ పద్ధతిలో రెండు మినహాయింపులున్నాయి. ఇతర మొక్కల పెంపకందార్లు తమ పరిశోధనలకు అవసరమైన నూతన వంగడాల విత్తనాలను ఉచితంగా పొందవచ్చు. రైతులు ఒకసారి డబుగి చెల్లి,చి విత్తనాలు కొన్న తరువాత యిక తమ విత్తనాలను తామే ఉత్పత్తి చేసుకోవచ్చు. జీన్ పేటెంట్లు ఆమోదిస్తే యీ రెండు మినహాయింపులు రద్దవుతాయి.

★ ప్రపంచంలో వున్న జన్యుసంపద సమస్తం ఉమ్మడి ఆస్తి.

★ జన్యు కణాలను కూడా (జీన్స్) పేటెంట్ సంపాదించే ప్రయత్నాలు అమెరికా చేస్తున్నది.

★ డంకెల్ ప్రతిపాదనలలో వ్యవసాయం, జౌళి, మేధోసంపదలు, సర్వీసుల హక్కులకు సంబంధించిన మార్పులు, చేర్పులు, దిగుమతులపై ఆంక్షలు లేకుండా పోతాయి. సర్వసత్తాక అధికారాలు దెబగితింటాయి. ఈ ప్రతిపాదనల వలన రైతాంగానికి సబ్సిడీ యివ్వలేరు. ప్రతి ఏటా విత్తనాలను బహుళజాతి సంస్థల నుండి తెచ్చుకోవాల్సి వుంటుంది.

★ జన్యువుల పేటెంట్ హక్కుల వల్ల సంకరజాతి వంగడాలకు కూడా నోచుకోబోమని, వీటివల్ల ఔషధాలు, రసాయనిక పరిశ్రమలు కూడా దెబగితింటాయి. పెట్టుబడులకు సంబంధించిన ప్రతిపాదనలవల్ల అడ్డు అదుపు లేకుండా విదేశీ బ్యాంకులు, భీమా సంస్థలు వచ్చి పడతాయి. క్లెయిములు మన దేశ ప్రయోజనాలకు విరుద్ధంగా వుండగలవు.

*వాణిజ్యమంత్రి ప్రణబ్ ముఖర్జీ.*

## ఎరువులు

★ మన దేశంలో ఏటా 40 లక్షల టన్నుల DAP ఎరువు అవసరం వుండగా, యిందులో 20 లక్షల టన్నులు స్వయంగా ఉత్పత్తి చేసుకుంటుండగా, మిగతా 20 లక్షల టన్నులు అమెరికా నుండి దిగుమతి చేసుకుంటున్నాం. ఈ దిగుమతి కూడా లోగడ ప్రభుత్వమే చేసుకుని, ఈ ఎరువులపై కూడా రైతులకు ప్రభుత్వం సబ్సిడీ యిచ్చేది. అంతేగాక, ముడిపదార్థాల దిగుమతి కవసరమయ్యే విదేశీ మారక ద్రవ్యాన్ని ప్రభుత్వమే పరిశ్రమలకు కంట్రోలు ధరలకు (డాలరుకి 26 రూ॥ల చొప్పున) సమకూర్చేది. కాని ప్రస్తుతం మారిన విధానాల వల్ల ఫాస్పేట్ ఎరువుల్ని ఎవరైనా దిగుమతి చేసుకోవచ్చు. రూపాయి-డాలరు మారకంపై కంట్రోలుత్తివేసిన ఫలితంగా పరిశ్రమలు తమకు కావలసిన విదేశీ మారక ద్రవ్యాన్ని డాలరుకి 32 రూ॥ల చొప్పున) ఎక్కువ ధరకు బయటి మార్కెట్‌లో కొనాల్సివస్తుంది. వీటన్నింటివలన దేశీయ పరిశ్రమల్లో DAP ఉత్పత్తి ధర విపరీతంగా పెరిగి (టన్ను ఒకటికి 9 వేల రూ॥లు) ఫ్యాక్టరీలన్నీ మూతపడే ప్రమాదమేర్పడింది.

★ అమెరికాలో DAP ఎరువు ఉత్పత్తి ఖర్చు టన్ను ఒక్కంటికి 6,400 అయినప్పటికీ, తమ సంక్షోభం నుండి బయటు పడడానికి భారత ఓడరేవుల వద్ద 4,900 వరకు అమ్ముతున్నారు. ఈ ఎరువులు దిగుమతిపై, దిగుమతి సుంకాన్ని ప్రభుత్వం రద్దుచేసింది. ఈ దిగుమతి చేసుకున్న ఎరువులపై ఇతర పన్నులు, ఖర్చులు కలిపితే రైతులకు టన్నుకు 6,500 రూ॥ల చొప్పున అందించబడుతోంది. అయితే దేశీయ పరిశ్రమలకు ప్రభుత్వ సబ్సిడీ యిచ్చినప్పుడు టన్ను 4,680 రూ॥లకు అందుతుండేది. కాని ప్రభుత్వం యీ విధానాల వలన టన్నుకు 1,920 రూ॥లు అదనంగా భారం రైతులపై పడుతుంది.

★ దేశీయ పరిశ్రమలు దెబగితీసేవరకు మాత్రమే అమెరికా తక్కువ రేట్లకు దిగుమతి చేస్తుందనీ, ఆ తర్వాత విపరీతంగా రేట్లు పెంచుతుంది.

★ ఏటా 44 లక్షల టన్నుల DAP, ఇతర ఫాస్ఫేట్ ఎరువులు 13 దేశీయ పరిశ్రమలు (ముఖ్యంగా ప్రభుత్వరంగ పరిశ్రమలు)న్నాయి.

*26.3.1993 భూమి.*

## అనుబంధం - 3

# తెలంగాణా సాయుధ పోరాటం 1946-51

హైదరాబాదు సంస్థానం మూడు భాషా ప్రాంతాలలో కూడివుండేది. సంస్థానపు రాజధాని హైదరాబాదు నగరంతో తెలుగు భాష మాట్లాడే ఎనిమిది జిల్లాలు తెలంగాణా ప్రాంతం. సంస్థానంలోని వాయువ్య భాగంలో గల మరాఠీ మాట్లాడే ఐదు జిల్లాలూ మరాట్వాడా ప్రాంతం. నైరుతిభాగంలో కన్నడం మాట్లాడే మూడు జిల్లాలున్నాయి.

హైదరాబాదు నగరం మినహా సంస్థానంలోని ఏ భాగంలోనూ ఉర్దూ మాట్లాడే ప్రజలు జనాభాలో అత్యధిక సంఖ్యాకులుగా లేరు. అయినా, నైజాం ముస్లిం. అందువల్ల ఉర్దూనే అన్ని స్థాయిలలోనూ కోర్టుభాషగా, పరిపాలనా భాషగా చేశారు. ప్రాథమిక దశ నుంచి బోధనాభాష కూడా అదే. తెలుగు, కన్నడ, మరాఠీ వంటి ప్రజల మాతృభాషలలో బోధన జరిపేందుకు, పిల్లలకు మాధ్యమిగ పాఠశాలలు ప్రైవేటుగా ప్రారంభిచాలన్నా నైజాంనుండి, అతని పరిపాలనా నిర్వాహకుల నుండి ప్రత్యేక అనుమతి పొందవలసి యుండేది. ఆయా భాషలకు సంబంధించి గ్రంథాలయాలు, సారస్వత సంఘాలు ప్రారంభించాలన్నా అధికారుల అనుమతి పొందవలసిందే.

ఆ విధంగా హైదరాబాదు సంస్థానంలో నివసిస్తుండిన అత్యధిక సంఖ్యాక ప్రజల సంస్కృతీ, భాషా పాలకులచే అణచివేయబడుతూవచ్చాయి. అందువల్ల విద్య కావాలని, సాంస్కృతికంగా అభివృద్ధిచెందాలని, తమ మాతృభాషకు రక్షణ ఆవాలని సహజంగా వుండే వాంఛ, నైజాం పాలనకు వ్యతిరేకంగా జరిగే పోరాటంతో సహజంగా మిళితమైపోయింది.

ముస్లింలు మొత్తం జనాభాలో నూరింట 12 మందిగా వున్నప్పటికీ, మొత్తం పరిపాలనా యంత్రాంగమంతటిలోనూ, ప్రత్యేకించి ఉన్నతస్థాయి ఉద్యోగాలలో అత్యధిక సంఖ్యాకుల దాదాపు నూరింట 90కి పైగా ముస్లింములే నిరంకుశాధికారులుగా వుండేవారు. క్రమేణా అభివృద్ధిచెందుతున్న మధ్యతరగతి మేధావులు, పెంపొందుతున్న హిందూ వాణిజ్య, పారిశ్రామిక శక్తులూ ముందుకు వచ్చాయి. ''ముస్లిం పీడకులకు'' వ్యతిరేకంగా ''హిందూ జన సామాన్యానికి'' సంరక్షులుగా ఆర్య సమాకులు రంగంలో నిలిచారు. ఈ సెక్షన్ల మధ్య అనేక సంఘర్షణలు, వివాదాలు జరిగాయి.

తొలిరోజుల్లో, 1940 వరకు భారత జాతీయ కాంగ్రెస్, స్వదేశీ సంస్థానాలలో ''సంస్థానాధీశులకు, నవాబులకు'' వ్యతిరేకంగా ప్రజాపోరాటాలు చేపట్టటానికి నిరాకరించింది. నిరంకుశత్వానికి వ్యతిరేకంగా ముందు నిలవడానికి ఆర్య సమాజీకులకు ఎదురులేకుండడానికి యిది కూడా ఒక కారణం. అందువల్ల జాగ్రుతమవుతున్న ప్రజాతంత్ర చైతన్యాన్ని గణనీయమైన మేరకు మతతత్వ ధోరణులలోకి మరలించడానికి వారికి అవకాశం ఏర్పడింది.

హైదరాబాదు సంస్థానంలో వ్యవసాయంక్రింద గల భూమి మొత్తం ఐదుకోట్ల ముప్పై లక్షల ఎకరాలు. అందులో మూడుకోట్ల ఎకరాలు అంటే మొత్తం వ్యవసాయభూమిలో నూరింట అరవై వంతులు, ప్రభుత్వ భూమిశిస్తు వ్యవస్థక్రింద వుండేది. దీనినే దివానీ లేదా ఖల్సా ప్రాంతం అంటారు. దాదాపు ఒక కోటీ యాభై లక్షల ఎకరాలు అంటే నూరింట ముప్పై వంతులు జాగీర్దారీ విధానం క్రింద దాదాపు పదిశాతం భూమి నైజాం స్వంత కమతంగానూ (సర్ఫేఖాన్ పద్ధతి) వుండేద. పోలీసు చర్య తర్వాతనే, సర్ఫేఖాన్ జాగీర్దారీ పద్ధతులు రద్దుచేయబడినాయి. ఈ భూములు దివానీలో కలిపివేయబడినాయి. ప్రభుత్వ భూమిశిస్తు విధానం క్రిందకు తీసుకురాబడ్డాయి.

సర్ఫేఖాన్ ఎపొంతం నుంచి వచ్చే ఆదాయం, లేదా కొల్లగొట్టబడిన ధనం ఏటా రెండు కోట్ల రూ॥లుండేది. ఈ ధనమంతా నైజాం కుటుంబానికి, కుటుంబ పరివారానికి అయ్యే ఖర్చుక్రిందనే వాడడం జరుగుతుండేది. ఆ పొలమంతా కూడా అతని స్వంత కమతంగానే పరిగణించబడేది.

జాగీర్ ప్రాంతాలు మొత్తం సంస్థానంలోని నూరింట ముప్పై వంతులు యీ ప్రాంతాలలో పైగాలు, సంస్థానాలు, జాగీర్దార్లు, ఇజార్దార్లు, బంజరుదార్లు, ముక్తేదార్లు, ఈనాందార్లు, అగ్రహారాలు అనే పేర్లతో

వివిధ రకాల ఫ్యూడల్ దోపిడీదార్లుండేవారు. వీరిలో కొందరికి పన్నులను విధించి వసూలుచేసేందుకు స్వంత రెవిన్యూ అధికారులుండేవారు. వారిలో కొందరు పన్నుల వల్ల తమకు వచ్చే ఆదాయంలో స్వల్పభాగం సంస్థానానికి చెల్లిస్తుండేవారు. మరికొందరు అసలేమీ చెల్లించనవసరమే లేదు. ఈ ప్రాంతాలలో, వివిధ రకాలైన అక్రమ వసూళ్ళు, వెట్టిచాకిరీ సర్వసాధారణం. ఈ జాగీర్లు, పైగాలు, సంస్థానాలు కొన్ని, ప్రత్యేకించి వాటిలో పెద్దవి తమ స్వంత పోలీసు రెవిన్యూ, సివిల్, క్రిమినల్ యంత్రాంగాలను కలిగివుండేవి. అవి భారతదేశంలో, బ్రిటిష్ నిరంకుశ పాలనక్రింద తొత్తుగా వ్యవహరించే స్వదేశీ సంస్థానమైన హైదరాబాదు నైజాం సంస్థానాని లోబడిన ఉపసామంత రాజ్యాలుగా వ్యవహరించేవి.

దేశముఖ్‌లు, దేశపాండేలనేవారుండేవారు. వారు గతంలో ప్రభుత్వానికి పన్నులు వసూలుచేసిపెట్టేవారు. కానీ, ఆ తర్వాత నైజాం ప్రభుత్వానికి సాలార్‌జంగ్ దివానుగా (ముఖ్యమంత్రిగా) వుండగా సంస్థాన యంత్రాంగం చేతనే ప్రత్యక్షంగా పన్నులు వసూలుచేసే పద్ధతి వచ్చింది. గతంలో వారు వసూలుచేసిన పన్నుల మొత్తం ప్రాతిపదికపై వతన్లు లేదా మాష్ (ఉద్యోగ విరమణానంతర భృతి) మంజూరుచేయబడినాయి. ఈ దేశ్‌ముఖ్‌లు, దేశ్‌పాండేలు పన్నులు వసూలుచేసే కాలంలో, సాగులోవున్న అతి సారవంతమైన భూములను వ ఏలాది ఎకరాలను కబళించారు. ఆ భూములను తమ స్వంత ఆస్థిగా దఖలుపర్చుకున్నారు. ఈ భూములను సాగుజేసుకుంటున్న రైతులు చిత్తం వచ్చినప్పుడు తొలగించివేయడానికి వీలుగా, కౌలుదార్ల స్థాయికి నెట్టబడ్డారు. ఈ భూస్వాములు, దేశ్‌ముఖ్‌లు తమ అజమాయిషీని తన గుమాస్తాలద్వారా, ఏజెంట్ల (సేరీదార్ల) ద్వారా చెలాయించేవారు. వారికి ప్రభుత్వ అధికారికుండే అన్ని అధికారాలుండేవి. గ్రామస్థుల మధ్య ఏదైనా వివాదమేర్పడినా, ఘర్షణవచ్చినా భూస్వామికి తెలియకుండా పరిష్కరించడానికి వీలులేదు. తగాదా స్వభావాన్నిబట్టి, దాన్ని తన ఇంటివద్దనే (గడీలో) పరిష్కారం చేయాలో లేదా మరెక్కడైనా చేయాలో దేశ్‌ముఖే నిర్ణయిస్తూవుండేవాడు. చిన్న తగాదా అయితే దాని పరిష్కార బాధ్యతను దేశ్‌ముఖ్ తన ఏజెంటుకు అప్పగించేవాడు. అదే పెద్ద వ్యవహారమైతే, దేశ్‌ముఖ్ సమక్షంలో ఆయన యింటివద్దనే పరిష్కరించబడేది. బాబాసాహెబ్‌పేట భూస్వామి విస్నూర్ రామచంద్రారెడ్డి మొదలైనవారు యీ తరగతికి చెందిన ధనిక భూస్వాములే.

రైత్వారీ గ్రామాలలోనే ఫ్యూడల్ భూస్వాముల దోపిడీ పరిస్థితి యీ విధంగా వుందంటే, జాగీర్దారీ ప్రాంతాలలో ఎలా వుండేదో ఎవరైనా ఊహించుకోవచ్చు. ఈ జాగీర్దార్లకు, దేశ్‌ముఖ్‌లకు రైఫిళ్ళు, తుపాకులు కలిగివుండడానికి లైసెన్సులున్నాయి. వారికి అశ్వికదళాలు, సాయుధ బలగాలు వుండేవి.

తెలంగాణాలో వెట్టి విధానం సమాజమంతటా ఆవరించివుండేది. ప్రజలలో అన్ని వర్గాల ప్రజలకు తరతమ స్థాయిలలో అది వర్తించేది. ప్రతి దళితుల కుటుంబమూ వెట్టిచాకిరీ చేయడానికి కుటుంబంలోని వారినొకరిని కేటాయించేది.

1941లో తెలంగాణా ప్రాంతంలో ఐదువందల ఫ్యాక్టరీలుండేవి. వాటిలో 28 వేల మంది కార్మికులు పనిచేసేవారు. వస్త్రాలు, గుడ్డల మిల్లులు, కాగితం మిల్లులు, ఇంజనీరింగ్ కర్మాగారాల వంటి పెద్ద ఫ్యాక్టరీలు, గనులు, పెద్దయెత్తున సబ్సిడీలు పొందుతుండేవి. సాలార్‌జంగ్, బాబూఖాన్, లాహోట్, అలాయద్దీన్, దొరాబ్జీ, చినాయ్, తయాబ్జీ, లాయక్ అలీ, పన్నలాల్ పిట్టీ మొదలగు ఫ్యాక్టరీ యజమానులకు ప్రభుత్వం పెద్దమొత్తాలు అప్పుగా మంజూరుచేసింది. తమ సరుకులను బ్లాక్‌మార్కెట్‌లో అమ్ముకుని, వారు యుద్ధకాలంలో విపరీతమైన లాభాలు గడించేవారు.

నైజాం సంస్థానానికి స్వంత ద్రవ్య (కరెన్సీ) వ్యవస్థ, కస్టమ్స్ వ్యవస్థ వుంది. తన స్వంత మిల్కీ నిబంధనల ద్వారా పెద్ద సంఖ్యలో వున్న పోలీసు గార్డుల ద్వారా, సంస్థానంలో అడుగుపెట్టే ప్రతి వ్యక్తిని నమోదుచేసుకోవడం, చిరునామా రాసుకోవడం, అతనిపై నిఘావేసి వుంచడం జరుగుతుంతేది. తన హైదరాబాదు సంస్థానానికి వెలుపల, భారతదేశంలో గల అభ్యుదయకాముక శక్తులతో సంబంధాలు పెట్టుకోవడం అసాధ్యమయ్యేట్లు చేశాడు. నైజాముకు స్వంత రైల్వే వ్యవస్థ వుండేది. ప్రతి స్టేషనులోనూ, అతని కస్టమ్స్ పోలీసులు రైలు దిగేవారిని ప్రశ్నించడం, సామానులు తనిఖీచేయడం జరుగుతుండేది. రైళ్ళలో సైతం, నైజాం పోలీసులు తమకు అనుమానం వేసిన రాజకీయవాదులపై నిఘావేయడం, బీభత్సానికి గురిచేయడం లాంటివి సాగుతూవుండేవి.

మాడపాటి హనుమంతరావు, తదితరుల నాయకత్వాన 1928లో ఆంధ్ర మహాసభ

ఏర్పాటుచేయబడింది. దాని ప్రథమ మహాసభ మెదక్‌జిల్లా జోగిపేటలో 1930లో సురవరం ప్రతాపరెడ్డి అధ్యక్షతన జరిగింది. పరిపాలనా యంత్రాంగంలో కొన్ని సంస్కరణలు చేయాలనీ, ఎక్కువ పాఠశాలలు తెరవాలనీ, భూములుగల పెద్దమనుషులకు కొన్ని సౌకర్యాలు కల్పించాలనీ, కొన్ని పౌరహక్కులనుభవించ డానికి అవకాశం కల్పించాలనీ ఆ మహాసభలలో తీర్మానాలు చేయబడుతుండేవి.

స్వదేశీ సంస్థానంలో జోక్యం కల్పించుకోకూడదనే విధానాన్ని అప్పుడు భారత జాతీయ కాంగ్రెస్ అనుసరించింది. సంస్థానాలలో తన శాఖలను ఏర్పాటుచేయడానికి అది పూనుకోలేదు.

ఉదారవాద సంస్థగా వుంటూవచ్చిన ఆంధ్రమహాసభను నైజాం వ్యతిరేక సమైక్య సమరశీల ప్రజాసంస్థగా, నైజాముకు వ్యతిరేకంగా యువజనులను, రైతులను, వ్యాపారస్తులను, చేతివృత్తులవారిని, మధ్యతరగతి వర్గాలను నడిపే ఐక్యసంఘటనగా కమ్యూనిస్టులు మార్చివేశారు.

1940లో ఆంధ్ర మహాసభ ఏడవ సభ మల్కాపురంలో జరిగింది. కమ్యూనిస్టుల నాయకత్వాన ఆంధ్ర మహాసభలోని వామపక్షీయులు ప్రజాసమస్యలను చేపట్టి ముందడుగు వేశారు. వెట్టి విధానం రద్దుకావాలని, విపరీత కౌలురేట్లు రద్దుచేయాలని, పన్నులను, కౌళ్ళను బాగా తగ్గించివేయాలని, నిరగింధంగా సర్వే సెటిల్‌మెంట్ జరపాలని, హక్కీ-మాలికానా పేర కల్లుగీసే చెట్లపై నిషేధం పన్ను రద్దుచేయాలని, సంస్థానంలో పూర్తి బాధ్యతాయుత ప్రభుత్వం ఏర్పడాలని వారు డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లకు అండగా ప్రజలను సమీకరించారు.

రావి నారాయణరెడ్డి అధ్యక్షతన 1944లో భువనగిరిలో జరిగిన ఆంధ్ర మహాసభ 11వ మహాసభలో చీలిక వచ్చింది. మితవాద వర్గం సంస్థ నుండి వైదొలగి వేరే సభ జరుపుకుంది. ఆంధ్ర మహాసభ తెలంగాణా ప్రజల నిజమైన నాయకత్వ సంస్థగా రూపొందింది. 1945లో ఆంధ్ర మహాసభ 12వ మహాసభ చివరి మహాసభ యుద్ధకాలంలో ఖమ్మంలో జరిగింది. తమ డిమాండ్లకోసం చురుకుగా పోరాడవలసిందిగా ఆ మహాసభ ప్రజలకు పిలుపునిచ్చింది.

1946లో హైదరాబాదు సంస్థానంలో మరింత తీవ్రతరమైన, సమరశీల ప్రజాపోరాటాలు చేపట్టడానికి యుద్ధానంతర ప్రజావెల్లువ వాతావరణంలో ఆ పోరాటాలను పెంపొందించడానికీ కొంతమేరకు దోహదపడింది.

## రైతాంగ విజృంభణ : కమ్యూనిస్టు పార్టీ

జమీందార్లకు, దేశ్‌ముఖ్‌లకు వ్యతిరేకంగా, వెట్టిచాకిరీకి వ్యతిరేకంగా, అక్రమ నిరగింధ వసూళ్ళకు వ్యతిరేకంగా, సాగుదార్లను తమ భూముల నుండి బేదఖలు చేయడానికి వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీ నాయకత్వాన ఆంధ్ర మహాసభ 1944 ప్రారంభం నుండి సమరశీల పోరాటాలు అనేకం సాగించింది.

### *తెలంగాణా వ్యవసాయిక తిరుగుబాటును రగిల్చిన అగ్నికణం*

జనగామ తాలూకాకు చెందిన దేశ్‌ముఖ్ విసునూరు రామచంద్రారెడ్డి అందరిచేతా ద్వేషింపబడేవాడు. ఆయన, తన గ్రామాలలో ఒకటైన పాలకుర్తిలో సంఘాన్ని గట్టిగా బలపరిచే కార్యకర్తయగు ఐలమ్మ అనే రజక స్త్రీకి చెందిన పొలాన్ని స్వాధీనం చేసుకోడానికి ప్రయత్నించాడు.

ఐలమ్మ పొలంలో పంట కోసుకురమ్మని ఆడ, మగ నౌకర్లను వందమందిని, వందమంది గూండాలను పంపించాడు. అప్పుడు సంఘ నాయకులు 28 మంది వలంటీర్లతో బయలుదేరారు. ప్రాణాలకు తెగించి, కర్రలు చేతబట్టుకుని, నినాదాలిచ్చుకుంటూ వెళ్ళి గూండాలపై దాడిచేశారు. వాలంటీర్లే పంటకోసి ఐలమ్మ యింటికి పంపించారు. ఆ రాత్రే విసునూరి నుండి పోలీసులు దిగారు. అయినా ఐలమ్మ యింట్లో వున్న ఆ ధాన్యాన్ని ముట్టుకోడానికి సాహసించలేదు. ఈ సంఘటన ప్రజలను ఉత్తేజపర్చింది.

పేరుమోసిన దేశ్‌ముఖ్ విసునూరు రామచంద్రారెడ్డిపై సాధించిన యీ విజయం, మొత్తం తెలంగాణా ప్రజలను ఉత్తేజపర్చింధి.

విసునూరు దేశ్‌ముఖ్ బాగా రెచ్చిపోయాడు. తన జీవితంలోనే ఎన్నడూ ఎరుగనంతటి ఘోరమైన

ఓటమిగా దాన్ని పరిగణించాడు. పోలీసుల సహాయంతో అనేకమంది ప్రజలపై కేసులు పెట్టాడు.

1946 జూలై 4న తప్పత్రాగిన గూండాలు నాయకుల యిండ్లపై రాళ్ళు విసిరారు. లాఠీలు, వడిసెలు చేతబూని నినాదాలు చేసుకుంటూ ప్రజలు ఊరేగింపు జరిపారు. ఊరేగింపు ప్రధాన వీధిలోనే వున్న జమీందారు యింటిదాపుకు వచ్చేసరికి, జమీందారు యింటిప్రక్కన ఒక పాకలో అప్పటికే సిద్ధంగా వున్న గూండాలు ప్రజలపైకి కాల్పులు జరిపారు. ఊరేగింపుకు నాయకత్వం వహిస్తున్న దొడ్డి కొమురయ్యకు తుపాకీ తూటా పొట్టలోగుండా దూసుకుపోయింది. ఆయన అక్కడికక్కడే మరణించాడు.

దొడ్డి కొమురయ్య మృతదేశానికి శవపరీక్షానంతరం వేలాది ప్రజలు ఆ గ్రామాలన్నింటి పెద్ద ఊరేగింపు జరిపిన అనంతరం అంత్యక్రియలు జరిగాయి.

ఈ ఊరేగింపులు జమీందార్ల యిండ్లముందు నిలిచి 'జమీందారీ విధానం రద్దుకావాలి', 'భూస్వామ్య పీడనకు, పోలీసుల జులుంకు స్వస్తిచెప్పాలి', 'నిరగింధ ధాన్య సేకరణను, వెట్టిని, అవినీతిని అంతంచేయాలి', 'అమరజీవి దొడ్డి కొమురయ్య జిందాబాద్' మొదలైన నినాదాలు చేసేవారు. తమ చేతుల్లోని గుతపలన్నింటిని (కర్రలన్నింటిని) ఒక్కుమ్మడిగా నేలపైకొట్టి శబ్దం చేసేవారు. 'గుతపల సంఘం' అని వాళ్ళు పిలుస్తుండేవారు. పురుషులతో పాటు స్త్రీలు కూడా తమ ఏగామాలలోనేగాక, యితర గ్రామాలలో కూడా పాల్గొనడం, ఐలమ్మ భూమి పోరాటంపై రాసిన పాటలు మహిళలను అత్యంతగా ఆకర్షించాయి. మొట్టమొదటిసారిగా భూమి బేదఖళ్ళు, వెట్టి, నిరగింధ ధాన్య సేకరణ వంటి జీవిత సమస్యలను జమీందారీ రద్దు నినాదాన్ని జోడించడం జరిగింది. ఈ దశలో ప్రధానమైన అంశమిది.

1945-46 సంవత్సరాలలో, నల్గొండ జిల్లాలో భూస్వాముల గూండాల దాడుల బారి నుండి రైతులకు రక్షణ కల్పించడానికి సిద్ధంగా నిలిచింది సుశిక్షితులైన యీ వాలంటరీ దళాలే. తమ యిళ్ళు, వాకిళ్ళను కాపాడుకోవడం కోసం వందలు వేల సంఖ్యలో రైతు యువకులు కర్రలతో, వడిసెలతో; మహిళలు కారం, రాళ్ళు, మరుగుతున్న నీళ్ళతో రంగంలోకి వచ్చేట్లు చేసింది ఈ వాలంటీరు శిక్షణయే.

1945-46 నాటి ఆ పోరాటాల్లో, ఆ సంవత్సరం చివరిభాగంలో మినహా, రైతు దళాలకు తుపాకుల వంటి ఆయుధాలను ఉపయోగించడంలో శిక్షణ గరపడం జరగలేదు. తెలంగాణా గ్రామాలలో ఆయుధాలచట్టం ఖచ్చితంగా అమలుజరగడంలేదు. నాటు తుపాకులు పెద్ద సంఖ్యలో సర్వసాధారణంగా వాడబడుతూవుంటాయి. అయితే, వాటిని ఉపయోగించటానికి పూనుకోవలదని వాలంటీరు దళాలను పార్టీ ఆదేశించింది. అలా చేసేట్లయితే పోరాటం పూర్తిగా నూతన దశకు చేరుతుందని, అఖిల భారత స్థాయి దానిలో పర్యవసానాలుంటాయనేదే అందుకు కారణం. సాయుధ పోలీసు దాడులు పదేపదే జరిగినమీదట, రైతాంగ జనసామాన్యం యొక్క ప్రథమ వెల్లువ అణచివేయబడిన తర్వాత, మన కార్యకర్తలు చెల్లాచెదురైపోవలసివచ్చింది. పోలీసులు, వాళ్ళ భూస్వామ్య ఏజెంట్లూ గ్రామాలపైనా పొలాలపైనా విస్తారంగా దాడులు ప్రారంభించారు. ఆ తర్వాతనే నాటు తుపాకులుపయోగించవలసిందిగానూ, వేట తుపాకులు, రివాల్వర్లు, రైఫిళ్ళు మొదలగు ఆయుధాలను సేకరించవలసిందిగానూ పొలిట్‌బ్యూరో ఆమోదంతో కార్యకర్తలకు పార్టీ అనుమతించింది. ఆత్మరక్షణకోసం ఆయుధాలుపయోగించడానికి అనుమతించింది. ఆ తర్వాత మాత్రమే, కొన్ని చిన్న ఆయుధాలనుపయోగించడంలోనూ, కొన్ని ప్రాథమిక పోరాట సాధనాలుపయోగించటంలోనూ, మందుపాతరలు నాటటానికీ, బాంబులు తయారుచేయడానికీ పేలుడు పదార్థాలుపయోగించడంలోనూ, శత్రువుకు చెందిన లక్ష్యాలపై దాడులుచేసే ఎత్తుగడల విషయంలోనూ పరిమితంగా కొందరు కార్యకర్తలకు శిక్షణ యివ్వడం జరిగింది.

***<u>నైజాముకు, రజాకార్లకు వ్యతిరేకంగా సాయుధ ప్రతిఘటనోద్యమం</u>***

1947 ఆగస్టు 15వ తేదీన తాను భారత యూనియన్‌లో చేరబోనని స్వతంత్రంగానే (అజాద్ హైదరాబాద్) వుండిపోతానని నైజాం ప్రకటించాడు. భారత యూనియన్‌లో విలీనం కావలసిందిగా నైజాం నవాబుపై వత్తిడి తెచ్చేందుకుగాను హైదరాబాదు సంస్థానంలో సత్యాగ్రహ పోరాటం ప్రారంభించడం భారత జాతీయ కాంగ్రెసుకు తప్పనిసరైంది.

హైదరాబాదు సంస్థానాన్ని భారత యూనియన్‌లో విలీనం చేయాలనేదాన్ని కాంగ్రెసు చేపట్టింది. అదే సమయంలో సంస్థానాన్ని రద్దుచేసి అందులోని వివిధ భాషా ప్రాంతాలను పొరుగున వున్న ఆయా భాషా

ప్రాంతాలలో విలీనం చేయాలని, భారత ప్రజారాజ్యంలో సమైక్య భాషా రాష్ట్రాలను నిర్మాణం చేయాలని, నైజాం పాలనను రద్దుచేయాలని కమ్యూనిస్టు పార్టీ కోరింది.

ప్రభుత్వానికి, బడా భూస్వాములకు చెందిన బంజరు భూములను ఆక్రమించుకుని, సాగుచేసుకోవడం. భూస్వాముల మిగులుభూములను స్వాధీనం చేసుకోవడం, వాటిని పేదరైతాంగానికి పంపిణీచేయడం, దానితోపాటే భూస్వాముల పశువులను, వ్యవసాయ పరికరాలను స్వాధీనం చేసుకుని పంపిణీచేయడం జరిగింది. భూగరిష్ట పరిమితిని 500 ఎకరాలతో ప్రారంభించి భూమికోసం పేదప్రజల డిమాండును తీర్చవలసిన ఆవశ్యకత పెరిగినకొద్దీ, క్రమక్రమంగా ఆ గరిష్ట పరిమితిని వంద ఎకరాల మెట్టకు, పది ఎకరాల మాగాణికి తగ్గింది.

ఆ ఉద్యమం విస్తృతమైన ప్రజా ఉద్యమంగా రూపొందింది. ''గుటపాల సంఘం'' (లాఠీ సంఘం) మరలా కదిలిందని ప్రజలు భావించనారంభించారు. అయితే యీసారి కర్రలతోనే పరిమితం కాలేదు. కాంగ్రెస్, కమ్యూనిస్టు, ఆంధ్ర మహాసభకు చెందిన దళాలన్నీ, ప్రజలూ లభ్యమైన మారణాయుధాలన్నీ సమకూర్చుకున్నారు.

నైజాం పాలన పునాదులంటా కదిలిపోయింది. పెద్దయెత్తున బీభత్సకాండకు నైజాం పూనుకున్నాడు. మజ్లిస్ ఇత్తెహాద్-ఉల్-ముస్లిమీన్‌కు చెందిన కాశీం రజ్వీ నాయకత్వాన రజాకర్ దళాలను ఏర్పాటుచేశాడు. వాళ్ళను సైన్యం అండదండలతో గ్రామాలపైకి పంపాడు. లూటీలు, గృహదహనాలు, ప్రజలను హింసలపాలుచేయడం, హత్యలు, మానభంగా విచ్చలవిడిగా సాగాయి. ప్రజలు తమకు ఏ ఆయుధం లభ్యమైతే ఆ విధమైన నిర్మాణంతో ప్రజలు ఆత్మరక్షణ చేసుకోవడానికి రజాకార్లను తరిమికొట్టడానికి పూనుకోవలసివచ్చింది.

కాంగ్రెస్ సత్యాగ్రహ శిబిరాలు, దళాలు కూడా ఆ ప్రాంతాన్ని వదిలి భారత యూనియన్ భూభాగంలోకి తరలించబడ్డాయి.

హైదరాబాదు సంస్థానాన్ని భారత యూనియన్‌లో విలీనం చేయాలని కోరుతూ ఉద్యమం ప్రారంభించబడిన తొలిదశలో కాంగ్రెసు, ఆంధ్ర మహాసభ కార్యకర్తలకు మధ్య కనిపించిన సహకారం కొద్ది వారాలలోనే అదృశ్యమైంది. ఫ్యూడల్ వ్యతిరేక, భూస్వామ్య వ్యతిరేక ఉద్యమం ఊపునందుకోవడం, నైజాం వ్యతిరేక ఉద్యమ ప్రజాస్వభావం చూచిన తర్వాత కాంగ్రెస్ నాయకత్వ ఉత్సాహం చల్లారిపోయింది. అంతేకాదు, అలాంటి తీవ్రవాద కార్యక్రమం వాళ్ళకు మింగుడుపడకపోవడం, కష్టజీవులలో వాళ్ళకు పునాదిలేకపోవడం కారణంగా వాళ్ళ దళాలు దోపిడీదారులైన భూస్వాములకు అండగా ప్రజలపై దాడులు సాగించే స్థితికి దిగజారాయి.

రజాకార్ వ్యతిరేక, నైజాం వ్యతిరేక సాయుధ పోరాటం తెలంగాణా ప్రాంతంలో శ్రీఘ్రగతిన వ్యాపించింది. దాదాపు పదివేల మంది సభ్యులతో కూడిన గ్రామ దళాలు, రెండు వేల మందికి పైగా సభ్యులతో కూడిన గెరిల్లాదళాలు ఏర్పడ్డాయి. అసంఖ్యాకమైన పోరాటాలు, వీరోచిత చర్యలు సాగించారు. సుమారు రెండు వేల మంది సమరశీల కార్యకర్తలు, యోధులు, నాయకులు తమ ప్రాణాలను అర్పించారు. అయితే నైజాం సాయుధ బలగాలకు చెందినవారిని, పోలీసు ఏజెంట్లనూ, రజాకార్లనూ, భూస్వాములను, వాళ్ళ గూండాలను అనేకమందిని మట్టుబెట్టారు, గ్రామాల నుంచి పారద్రోలారు. మూడువేల గ్రామాలలో గ్రామరాజ్యాలేర్పర్చి, గ్రామ పంచాయితీ కమిటీల ద్వారా పరిపాలనను సాగించారు. భూమి పంపిణీ, విద్య, ఆరోగ్యం, గ్రామీణ పరిపాలనా వ్యవహారాలన్నీ యీ ప్రజాపోరాట కమిటీలే నిర్వహించేవి.

***ఆయుధ సేకరణ, గెరిల్లాదళాల నిర్మాణం, సాయుధ ప్రతిఘటన :***

ప్రజలు చొరవ తీసుకున్నారు. గ్రామాల్లోని యుకులు తమంత తామే గ్రామదళాలుగా ఏర్పడ్డారు. వీలైనచోట్లల్లా ఆయుధాలు సంపాదించారు. ప్రజలను తన నాటు తుపాకులు, ఈటెలు, కత్తులు మొదలైనవాటనినంటినీ తీసుకొచ్చారు. వేటలో ఉపయోగించే సాధనాలన్నీ చేతబట్టారు. గ్రామస్తులతో ఏదో ఒక విధమైన ఒప్పందానికి వచ్చిన పటేళ్ళు, పట్వారీలు తమ ఆయుధాలు కూడా ప్రజలకు వొప్పగించేట్లు చేశారు. అందుకు నిరాకరించిన సందర్భాల్లో ప్రజలు వారి యిండ్లలో ప్రవేశించి ఆయుధాల కోసం వెదకడం, దొరికిన ఆయుధాలను స్వాధీనం చేసుకోవడం జరిగింది. కొన్ని యిండ్లలో దాచి వుంచిన ఆయుధాలు

ప్రజలకు కనిపించలేదు. అలాంటి సందరాగెలలో ఆ యిండ్లపై రాత్రింబవళ్ళు నిఘా ఏర్పాటుచేసి, దాచివుంచిన ఆయుధాలను దాటవేయకుండా చోడడంకోసం ఆ యిండ్లలోని వాళ్ళ రాకపోకలను కనిపెట్టి చూస్తుండేవారు. స్థానిక ప్రజలవద్ద గల ఆయుధాలను స్వాధీనం చేసుకోవడానికి ప్రభుత్వానికి ఒప్పగించడానికి గ్రామాధికారులు ప్రయత్నంచేసినప్పుడు; ప్రజలు వాళ్ళ ప్రయత్నాలను వమ్ముచేసేవారు.

ఈ బర్మార్లతోపాటు దేశ్‌ముఖ్‌ల నుంచి తోతేదార్ తుపాకులు, షికారీ రైఫిళ్ళు మొదలైనవాటిని కూడా స్వాధీనం చేసుకున్నారు. శత్రువు వొంటరిగావున్నప్పుడో, అజాగ్రత్తగా వున్నప్పుడో యిండ్లపై దాడిచేసి ప్రజలీ ఆయుధాల్ని స్వాధీనం చేసుకునేవారు. ఈ కార్యక్రమంలో దేశ్‌ముఖ్‌లకు బంధువులైన పార్టీసభ్యులు, వారి యిండ్లలో పాలేర్లుగా, పనివాళ్ళుగా వుంటున్న అనేకమంది పార్టీసభ్యులు ఎంతగానో తోడ్పడేవారు. వాళ్ళ ద్వారా దేశ్‌ముఖ్‌ల కార్యకలాపాలకు సంబంధించిన వివరాలను చాకచక్యంగా తెలుసుకోవడం ద్వారా వాళ్ళ ఆయుధాలను స్వాధీనం చేసుకోవడం సులభతరం అవుతూవుండేది. ప్రతిఘటించే స్థితిలో లేనప్పుడు దేశ్‌ముఖ్‌ల యిళ్ళపై దాడులు చేసి ఆయుధాలు స్వాధీనం చేసుకునేవారు.

బర్మార్లు, షాట్‌గన్‌లు మొదలైన అన్ని రకాల యుధాలను ప్రజలూ, స్థానిక దళాలూ స్వాధీనం చేసుకునేవారు. ఆయుధాలను ఎపజలు, వరితోపాటే దళాలు ఉపయోగించుకునేవారు. ఈ ప్రయత్నాలలో చాకచక్యంతో గూడిన పద్ధతులను ఉపయోగించబడేవి. జనగామ తాలూకా సీనపల్లి దేశ్‌ముఖ్ నుంచి, హుజూరానగర్ తాలూకా కొండాపురం దేశ్‌ముఖ్ నుండి, సూర్యాపేట తాలూకా కసర్లపాడుకు చెందిన సొమ్మెరు నరసింహారావు తదితర భూస్వాముల నుండి, కూనూరులో చింతకుంటా రాఘవరెడ్డి నుండి, సైనిక దళానికి చెందిన ఒక జావను నుండి, కొండపల్లి గ్రామానికి చెందిన కోరం ప్రతాపరెడ్డి నుండి రాజారాం గ్రామానికి చెందిన పాగలి మల్లారెడ్డి నుండి, కుమ్మరికుంట్లకు చెందిన జన్నారెడ్డి భూస్వాముల నుండి ప్రజలు ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. (ఇవన్నీ వరంగల్ తాలూకాకు చెందిన గ్రామాలు).

అదే విధంగా పోలీసు, కస్టమ్స్ కేంద్రాలపైనా, రైల్వేరక్షణ పోలీసు బలగాలపైనా దాడులుచేసి ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు. ఉదాహరణకు కొన్ని : భువనగిరి తాలూకా కొలనుపల్లి; జనగామ తాలూకా అవుతాపురం; కాబర్తి, పెంబర్తి, మధిర తాలూకా మోటమర్రి, హుజూరానగర్ తాలూకి మాధవగూడెం; కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ తాలూకాకు చెందిన హుస్నాబాద్; సిద్దిపేట తాలూకాకు చెందిన దుబాగిక, ఖానాపురం మొదలుగా గల అనేక క్యాంపులు.

## గెరిల్లాదళ నిర్మాణం

రజాకార్లు, పోలీసులు ప్రతిరోజూ గ్రామాలపై దాడులుచేసేవారు. మహిళలను అవమానపరుస్తూ, చెరుస్తూ వుండేవారు. ఇళ్ళు తగులబెట్టేవారు, ప్రజలను చంపేవారు, నిరగింధంగా లెవీ, ఎక్సయిజు సుంకం వసూలుచేసేవారు. ప్రజలు వాళ్ళను ప్రతిఘటించడం ప్రారంభించారు. పార్టీ సుశిక్షితమైన సాయుధ గెరిల్లాదళాలను నిర్మాణం చేసింది. అవే లేకపోతే ప్రజా ప్రతిఘటన పటిష్టంగా వుండడంగానీ, విజయవంతమవడంగానీ సాధ్యపడేది కాదు. ప్రారంభంలో జిల్లా గెరిల్లాదళాలు ఏర్పర్చబడ్డాయి. ఆ తరువాత తాలూకా గ్రామదళాలు ఏర్పడ్డాయి. ఆధీనంలో వున్న కొలదిపాటి ఆధునిక ఆయుధాలు జల్లి దళాల చేతుల్లో వున్నాయి. గ్రామ తాలూకా దళాలకు అధునాతన ఆయుధలు లేవు రజాకార్లను,, పోలీసులను ప్రతిఘటించడం జిల్లా దళాలు మాత్రమే నిర్వర్తించజాలవు. ఆచరణలో యీ విషయాన్ని పార్టీ గుర్తించింది. తాలూకా దళాలను నిర్మాణం చేసింది. జిల్లా దళాల నుండి వాటికి కూడా అధునాతన ఆయుధాలను కొన్నింటిని అందజేసింది. జిల్లా దళానికి వివిధ తాలూకా దళాలకు మధ్య సమన్వయం, పరస్పర సహకారం ఏర్పాటుచేయబడింది.

సూర్యాపేట, హుజూర్‌నగర్, నల్లగొండ తాలూకాలలో ఒక ప్రత్యేక దళంలోని సభ్యుల సంఖ్య పది- ఇరవై నుండి నూరు, నూట ఇరవైకి పెరిగింది.

వాటిని కంపెనీ దళాలనేవారు.

ఈ కంపెనీ దళాల గెరిల్లాలకు ప్రజలకు ఉత్సాహ ప్రోత్సాహాలు కలిగిస్తున్నప్పటికీ నిర్వహణ విషయంలో భారంగా తయారయ్యాయి. శత్రువు దాడికి సులభంగా గురవుతూవుండేవి దళసభ్యులకు, అవసరమైన

శిక్షణ, దళనాయకులకు శిక్షణ, దళ సహాయక సిబగింధికి శిక్షణ, కంపెనీ స్థాయిల్లో లోపించింది. మొత్తం కంపెనీ పోరాటం సాగించడానికి అవసరమైన సాంకేతిక, సైనిక నైపుణ్యం, దాని వివిధ దళాల మధ్య ఎత్తుగడల విషయంలో సమన్వయీకరణ, చేతిలోవున్న ఆయుధశక్తిని, మానవశక్తిని సమన్వయపర్చడం జరగడం లేదు. కానీ, నైజాం బలగాల మనోనిబగిరం అధమ స్థాయిలో వుండడం, తొలిదశలో కొన్ని నష్టాలకు గురై, అనుభవాలు గడించిన మీదట యీ కంపెనీ దళాల నిర్మాణం యీ దశలో చేపట్టగలిగింది కాదని వదిలివేయడం జరిగింది. పదిమంది సభ్యులుగల చిన్న గెరిల్లాదళాలే ఆచరణయోగ్యమైన ప్రామాణిక దళాలుగా అంగీకరించబడింది. ఎక్కువ బలగం అవసరమైన సందరాగెలలో రెండు మూడు దళాలను సమీకరించడం జరిగేది.

ఆ తరువాత భారత యూనియన్ సైన్యం ప్రవేశించినమీదట యీ దళాల పరిమాణం ఐదు లేదా మూడు వరకు తగ్గించబడింది. శత్రువుకు అంతు దొరక్కుండా వుండడంకోసం, తగిన ఆశ్రయం పొందడంకోసం, కార్యాచరణకుగానూ సులువుగా కదలడంకోసం యీ మార్పులు అవసరమైంది.

గెరిల్లాబలగాల అన్నింటి నిర్మాణ స్వరూపం దిగువ పేర్కొన్నవిధంగా వుంది.

**1. గ్రామ దళాలు :** గ్రామంల ఓని యువకులు గెరిల్లాదళాలలో చేరతారు. తమ సాధారణ కార్యకలాపాలను సాగిస్తూనే, వారు బర్మార్లతో, ఈటెలతో, రజాకార్లను, పోలీసులను ప్రతిఘటించే వారు. గ్రామంలోని దిగాజరుడు మితవాదులు, పోరాటసమయాల్లో ప్రజలను నిరుత్సాహపర్చకుండేట్లు, గందరగోళం వ్యాపించకుండునట్లు చూసేవారు. వారు ప్రజల్లో రాజకీయ ప్రచారం సాగించేవారు. ప్రజలను ఉత్తేజపర్చేవారు. గ్రామకమిటీల దైనందిన కార్యకలాపాల్లో తోడ్పడేవారు.

**2. నిర్మూలన దళాలు :** ఈ బలగాలు తమ వృత్తి సంబంధమైన కార్యకలాపాలు సాగిస్తూనే శత్రువాహనాలు ప్రవేశించకుండా నిరోధించేందుకు రోడ్లకు గండ్లు తవ్వడం, శత్రువాహనాల టైర్లలో గాలితీయడంకోసం ఇనుప శిలలు దించిన చెక్కలు నాటడం, పోలీసు శిబిరాలలోనూ, శత్రుశిబిరాలలోనూ వుంటున్న శత్రువుల ఆస్తులను ధ్వంసంచేయడం ఈ దళాల కార్యక్రమం. వాటివద్ద బర్మార్లు, పారలు, పలుగులు, గంపలు, చెక్కలు, ఇనుపశీలలు మొదలైన పరికరాలుండేవి. ఏగామ దళాలతో సమన్వయపర్చి తమ కార్యకలాపాలు సాగించేవారు. ఈ దళాల సభ్యులు ఫలానా అని యితరులకు తెలియనివ్వకుండా వుంచేవారు.

**3. గెరిల్లాదళాలు :** తమ వృత్తులను వదిలిపెటిట పూర్తికాలం ఉద్యమంకోసమే వారు పనిచేసేవారు. ధైర్యసాహసాలు కలవారు, ప్రజల విశ్వాసాన్ని, పార్టీ విశ్వాసాన్ని చూరగొన్నవారు, ఎంతో క్రమశిక్షణ గలవారు, యీ దలాల్లో చేర్చుకోబడేవారు. బర్మార్లు, ఈటెలు, మొదలగు వాటితో పాటు వీరికి అధునాతన ఆయుధాలు పరిమితంగా వుండేవి. రజాకార్ పోలీసుదాడులను ప్రతిఘటించడం, శత్రువును నిర్మూలించడం ప్రజలను సంరక్షించడం వారి ప్రధానమైన పని. ఒక్కొ దళంలో దాదాపు పదిమంది చొప్పున వుండేవారు. అవసరమైనప్పుడు దాడులు చేసి వెనువెంటనే చెదిరిపోయేవారు. గ్రామ దళాలు యీ గెరిల్లా దళాలతో సహకరించి పనిచేసేవి. అవసరమైనప్పుడు వాటికి తోడ్పడేవి. ఈ బలగాలలోకి చేర్చుకోబడిన ప్రతి సభ్యుడూ ఒక ప్రమాణం తీసుకోవాలి. అంతేగాక ఎల్లప్పుడూ దానిని గుర్తుంచుకని, దానిపైనే కేంద్రీకరించివలసి ఉండేది. ఆ ప్రతిజ్ఞ దిగువ విధంగా వుండేది.

''నేను గెరిల్లాబలగంలో చేరుతున్నాను. దోపిడీదారుల పాలనను అంతం చేసి ప్రజారాజ్యం స్థాపించడానికి నేను దృఢనిశ్చయంతో ప్రతినబూనుతున్నాను. శత్రువుపై పోరాడి నిర్మూలించడం, ప్రజలకు సహాయపడడం నా ఏకైక కర్తవ్యం. ఆయుధాలు ప్రాణంకంటే విలువైనవి. ఆయుధాలు సంపాదించడంలో, వాటిని కాపాడడంలో ప్రాణాలర్పించటానికైనా నేను సంసిద్ధుడనై వున్నాను. నేనెన్నడూ పిరికితనాన్ని ప్రదర్శించను. శత్రువుముందు తలవంచను. అమరవీరుల ఆదర్శాన్ని పాటిస్తాను. అరుణ పతాకం ఎదుట నేనీ ప్రమాణం తీసుకుంటున్నాను''.

గెరిల్లాదళాల నిర్మాణానంతరం పార్టీ పని, రాజకీయ సైనక శాఖలుగా విభజించబడింది. ఇదొక ప్రధానమైన చర్య. ఈ రెండు శాఖల పనికి మధ్య సన్నిహిత సమన్వయం వుంది. గెరిల్లాదళాల నిర్మాణంలో సాయుధ ప్రతిఘటనోద్యమంలో మార్పు వచ్చింది. గెరిల్లాలు శత్రు బలగాలపై ముఖాముఖిని తలపడి పోరాడడం, శత్రు శిబిరాలపై దాడు జరిపి ధ్వంసం చేయడం జరుగుతుండేది. ఈ ప్రతిఘటనా దాడుల్లో

గెరిల్లాదళాలు నైపుణ్యం సంపాదించాయి. శిక్షణ పొందని యువకులు దళాల్లో చేరడం, ప్రజల తోడ్పాటుతో దేశ్‌ముఖ్‌ల యిండ్లపై దాడులు జరిపి బర్మార్లను, తుపాకులను స్వాధీనం చేసుకోవడం, రజాకార్ల దాడులను ఎదుర్కొని పోరాడడం ఎలా జరుగుతున్నదీ యింతకుముందే వివరించబడింది. వీరిలో నుండి సమర్థులైన యువకులను గెరిల్లాదళాలలో చేర్చుకునేవారు. నాటు ఆయుధాలతో కూడిన యీ దళాలు ప్రజాసాయుధ బలగాలకు మూలకందంగా రూపొందాయి. ఒక గ్రామం తరువాత మరొక గ్రామంలో ప్రభుత్వ అధికారాన్ని కూలద్రోసి తెలంగాణాలో మూడువేల గ్రామాల్లో ప్రజారాజ్యాన్ని స్థాపించడానికి ప్రజలకవి దోహదపడ్డాయి.

**ప్రధానమైన రోడ్ల ధ్వంసం :** ప్రజల ప్రతిఘటనోద్యమం రో జురోజుకూ బలపడుతుండడం చూసి నైజాము గూండాలకు పిచ్చెత్తిపోయింది. మరింత క్రూరంగా ప్రజలపై దాడులు చేశారు. అనేక అత్యాచారలు జరిపారు. ఒకదాని వెంట ఒకటి గ్రామాలకు గ్రామాలనే తగులబెట్టనారంభించారు. పెద్ద సైనికబలగం రాత్రింబవళ్ళు గ్రామాలపై దాడులుచేసి, ప్రజలను బీభత్సపరుస్తున్నారు. అనేకమంది ప్రజలను నిండు ప్రాణాలతో మంటల్లో పడవేశారు. సూర్యాపేట తాలూకాలోని ఎనుబాముల, ఎర్రపాడు, క్యాంపులలలో కొంతమంది ప్రజల చేత గోతుల తవ్వించి బలవంతాన వాళ్ళనందులో పడుకోబెట్టి నిండు ప్రాణాలతోవున్వారిపై మన్నుగప్పి సమాధులు చేశారు. గ్రామాలపై దాడులు అధికమవుతుండడంతో ప్రజాశత్రువులు, దిగజారుడు మ ఇతవాదులు తిరిగి తలెత్తడం ప్రారంభించారు. వాళ్ళు కొన్ని గ్రామాల్లో గెరిల్లాలు ప్రవేశించకుండా అడ్డుపడగలిగారు.

స్థానిక దళాలు గెరిల్లాదళాలు అనేకచోట్ల యీ శత్రువును మొగ్గలోనే తుంచివేశాయి. సైనిక శకటాలను గ్రామంలోనికి రానివ్వకుండా వుండడంకోసం గ్రామాలచుట్టూ కందకాలు త్రవ్వేవారు. రోడ్లకు గండ్లుకొట్టి రోడ్లపై అడ్డంగా చెట్లను, పెద్ద బండలను పడవేసి, గ్రామానికీ, గ్రామానికీ మధ్య రోడ్డు సంబంధాలను తెంచివేశారు. సూర్యాపేట తాలూకాలో యీ కార్యక్రమం పెద్దయెత్తున సాగించబడింది. ట్రంకురోడ్డుకు ప్రతి అర ఫర్లాంగుకొక గండి కొట్టారు. సూర్యాపేట-ఖమ్మం, సూర్యాపేట-నాయకలగూడెం మధ్య గల రోడ్లకు కూడా అదే విధంగా గండ్లు కొట్టబడ్డాయి. అనేక వంతెనలు ధ్వంసం చేయబడ్డాయి. సూర్యాపేట, హుజూర్‌నగర్, నల్లగొండ తాలూకాలలోని అనేక దళాలు, ప్రజలు అనేకసార్లు మూసీనదిపై వంతెనను ధ్వంసం చేయడానికి ప్రయత్నించారు. కొన్నిచోట్ల డైనమైట్ ఉపయోగించబడింది. బలమైన వంతెనలు కూడా కూల్చబడ్డాయి (ఉదాహరణకు, హుజూర్‌నగర్‌లో ఒక వంతెన). ఈ కూల్చివేత కార్యక్రమంలో ప్రజలు, స్థానిక దళాలు, వాటితోపాటే గ్రామాల్లోని నిర్మూలన దళాలు అదూగితమైన కృషి చేశాయి. ఈ కార్యక్రమం సాగుతుండగా అనేక గెరిల్లాదళాలు రోడ్లపై కాపుదలకై నిలిచేవి. ఈ నిర్మూలనా కార్యక్రమం సాధ్యమైనచోటల్లా ప్రతిరోజూ సాగుతుండేది. ఈ కార్యక్రమం నెలలతరబడి సాగింది. ప్రజలు రోడ్లకు కొట్టిన గండ్లను శత్రవువు పగటిపూట పూడ్చివేస్తుండేవారు. అయితే తిరిగి రాత్రివేళల్లో ప్రజలు ఆ గండ్లను యధాప్రకారం తయారుచేసేవారు. రోడ్లను కాపాడుకోవడమే శత్రువుకు ప్రధాన కర్తవ్యంగా తయారైంది. అందుకోసం వాళ్ళు గ్రామాలపై దాడులను అధికంచేశారు. ప్రజలను బీభత్సపర్చి రోడ్లకు గండ్లు త్రవ్వకుండా అరికట్టగలమన్న ఆశతో వాళ్ళు రోడ్డుపై కనిపించినవాళ్ళను కాల్చివేస్తుండేవారు.

**కొడకండ్ల క్యాంపు ధ్వంసం :** గెరిల్లాలు నలుగురేసి గల బృందాలుగా చీలి ముందుకు చొచ్చుకుపోయారు. కొన్ని తావుల్లో యిండ్లలో ప్రవేశించి శత్రువును నిర్మూలిస్తూ సాగిపోయారు. తాము ప్రవేశించలేకపోయిన యండ్లకు, శత్రవు లోపలే వుండగా నిప్పంటించారు. తమ చేతికి చిక్కిన శత్రువులందర్నీ చంపివేశారు. తమ దారికడ్డం రావద్దని గెరిల్లాలు స్త్రీలకు విజ్ఞప్తి చేశారు. అడుగడుగునా పోరాడుతూ, యింటింటివద్దనూ పోరాడుతూ దళాలు క్యాంపు దగ్గరకు చేరి చుట్టుముట్టాయి. అక్కడ కూడా సైన్యంతో భీషణ పోరాటం జరిగింది. చివరకు, ఆ భవనానికి నిప్పంటించి ధ్వంసంచేశారు. శత్రువు పారిపోతూ తనతో తీసుకెళ్ళలేక వదిలివేసిన శత్రుశవాలు పదిహేను దళాలకు కన్పించాయి. యాభైమంది దాకా గాయపట్టు ప్రజలు లెక్కపెట్టారు. పదిహేను 303 రైఫిళ్లు, ఒక స్టెన్‌గన్, చాలా బర్మార్లు, ఈటెలు చేజిక్కాయి. దళాలు ఎలాంటి నష్టాల పొందకుండా విజయం సాధించాయి. అవి తమ ధైర్యసాహసాలను, పోరాట నైపుణ్యాన్ని ప్రదర్శించాయి.

క్యాంపులను ముట్టడించి, ధ్వంసంచేసే ప్రయత్నాలు పెద్దయెత్తున సాగాయి అనేక సందరాగిలలో ప్రజలు విజయం చేపట్టలేకపోయారు. అయినా, యింకా అనేక యితర విజయాలు, ప్రయోజనాలు సాధించగలిగారు. శత్రు క్యాంపుల సంఖ్య తగ్గిపోయింది. ఇతర క్యాంపులలో శత్రు బలగాల సంఖ్య

ఎక్కువయింది (అధికమైంది). అయినా క్యాంపుల సంఖ్య తక్కువైనకొలదీ, ప్రతి గ్రామంపై జరిగే దాడుల సంఖ్య తగ్గిపోయింది. దాడికీ దాడికీ మధ్య వ్యవధి అధికమైంది.

సైన్యమూ, పోలీసులూ భయకంపితులైపోయారు. సైన్యం ఖాళీచేసిన వెంటనే ప్రజలు ఆ క్యాంపు భవనాలను ధ్వంసం చేస్తుండేవారు. శత్రువుకు నిలువనీడ లేకుండా చేయాలనేదే వారి ఏకైక వాంఛ. క్యాంపులు పెద్ద బంగళాలలో మాత్రమే ఏర్పాటుచేయబడుతుండేవి. ఈ పెద్ద క్యాంపుల నుండి గ్రామాలపై దాడులు చేయడం అంతకంతకూ తగ్గజొచ్చింది. గ్రామాలపై దాడులు చేయడానికి పగటి వేళల అవకాశాలు అంతకంతకూ సన్నగిల్లజొచ్చాయి. ఆ విధంగా విముక్తి చేయబడిన మూడువేల గ్రామాలలో ప్రజల పరిస్థితులు మెరుగైనాయి. అత్యవసరమైన రాజకీయ ఆర్థిక కర్తవ్యాలను వారు జయప్రదంగా నిర్వర్తించగలిగారు.

## నైజాముకు వ్యతిరేకంగా తెలంగాణా ప్రజల సాయుధ విమోచన పోరాటం : విజయాలు

కమ్యూనిస్టు పార్టీ, ఆంధ్ర మహాసభల నాయకత్వాన, ఫ్యూడల్ దోపిడీకి వ్యతిరేకంగా నైజాం నిరంకుశ పాలకు వ్యతిరేకంగా, భూమికోసం, విమోచనకోసం శక్తివంతమైన సాయుధ ప్రజాపోరాటంగా పెంపొందింది. తెలంగాణా ప్రాంతంలోని దాదాపు మూడవవంతు ప్రాంతానికి, దాదాపు మూడు వేల గ్రామాలకు అది విస్తరించింది. ఆ గ్రామాలలో గ్రామ రాజ్య పోరాటకమిటీలు స్థాపించబడినాయి. నైజాం ప్రభుత్వాధికారులు, భూస్వాములు-ప్రజల పరిపాలన నిర్వహణను పంచాయితీ కమిటీలకే వదిలేసి గ్రామాల వదిలివెళ్ళవలసి వచ్చింది. వెట్టిచాకిరీ, అక్రమ నిరగింధ వసూళ్ళు, భూముల నుండి బేదఖళ్ళు, అధిక వడ్డీలు గుంజే అప్పులు, లంచగొండి అధికారుల చేత, గ్రామాల్లోని దోపిడీదార్ల చేత చిత్రహింసలుగావడం, అవమానాలకు గురికావడం, అంతమొందించబడినాయి. అంతేగాదు, బంజరు భూములను, భూస్వాముల మిగులు భూములను పదిలక్షల ఎకరాల మేరకు పంపిణీచేయడం జరిగింది. దానితోపాటే వ్యవసాయానికవసరమైన పశువులను, వ్యవసాయ పరికరాలను కూడా పేదప్రజలకు పంచిపెట్టడం జరిగింది. వ్యవసాయ కార్మికులకు న్యాయమైన వేతనాలు అమలు జరపబడ్డాయి. ధాన్యం పంపిణీ చేయబడింది. గెరిల్లాదళాలు, గ్రామరక్షణ దళాలు ఏర్పాటుచేయబడ్డాయి. నైజాం పోలీసు, సైన్యమూ, గ్రామాలలోని దోపిడీదార్లు పెద్ద క్యాంపులకే పరిమితమైపోయారు. అక్కడినుండే పగలు నిర్ణీత సమయాల్లో దాడులు సాగిస్తుండేవాళ్ళు. కమ్యూనిస్టులు-చీకటిదొరలు అని పేర్కొంటూ చీకటిపడిన తర్వాత కమ్యూనిస్టుల అజమాయిషీయే సాగుతోందని భూస్వాములు, పోలీసులు పగటివేళ మాత్రమే పాలించగలుగుతున్నారని శత్రు పత్రికలు సైతం అంగీకరించవలసి వచ్చింది. మొత్తం నైజాం సంస్థానమూ, అతని సమాజమూ మొదలంటా కదిలిపోయాయి. ఉద్యమం యింకా ఎక్కువ ప్రాంతాలకు విస్తరించింది. మొత్తం తెలంగాణా అంతటికీ వ్యాప్తిగాంచింది. తెలంగాణా ఆవలకు కూడా ప్రాకింది. సరిగ్గా యీ కీలకసమయంలోనే, భారత ప్రభుత్వం జోక్యంచేసుకోవాలని నిర్ణయించింది. ప్రజలపై రజాకార్ దౌర్జన్యాన్ని అరికట్టడం అనే సాకుతోనూ, ''కమ్యూనిస్టు దౌర్జన్యాన్ని'' అణచివేయడమనే ప్రకటిత ప్రధాన లక్ష్యంతోనూ తన సైన్యాలను పంపాలని నిర్ణయించుకుంది.

## ''దున్నేవానికే భూమి''

గతంలో భూస్వాములచే బేదఖలు చేయబడిన రైతులు, ఆ భూస్వాములచే తమ భూములు కబళించబడిన రైతలు, ఆ భూస్వాములచేతనే యిప్పుడు బేదఖలు చేయబడిన రైతులూ యావన్మందినీ ఐక్యంచేయడం తక్షణమే ఆచరణకు రావలసిన కర్తవ్యంగా రూపొందింది. అందువల్ల ఆంధ్ర మహాసభ, కమ్యూనిస్టు పార్టీ ఎలాంటి తటపటాయింపు లేకుండా ''అక్రమంగా కబళించబడిన భూములను అసలు రైతులకు ఒప్పగించాలి'' అనే సామాన్య రైతాంగపు నినాదాన్ని చేపట్టాయి. ఇది దావానలం లాగా వ్యాప్తిగాంచింది.

**బంజరుభూములు :** అదే విధంగా సంవత్సరంలో గణనీయమైన భాగంలో ఒక విధంగా గ్యారంటీగా ఉపాధిని కల్పించే ఏకైక వనరు భూమే కావడంవల్ల గ్రామీణ పేదలు భూదాహంలో వున్నారు. అందువల్ల, వ్యవసాయ కార్మికులు, భూమిలేని పేదరైతులు ప్రభుత్వంక్రిందనో, భూస్వాముల ఆక్రమణ క్రిందనో గల బంజరు భూములను ఆక్రమించుకున్నారు. అప్పుపుట్టాలన్నా, యితర సౌకర్యాలు పొందాలన్నా, భూమి కలిగివుండడం ప్రాతిపదికగా వుంది. అదొక గౌరవచిహ్నంగానూ వుండేది. పరిస్థితి యిప్పటికీ అంతే. ఈ

భూములను సాగుచేసుకోవడం ఎంతో కష్టం. పెద్ద పెట్టుబడులు పెట్టకుండా నీటిపారుదల సౌకర్యాలు కల్పించకుండా ఎక్కువ పంటలు పండించడం కష్టం. అయినప్పటికీ లక్షలాది ఎకరాలు ఆక్రమించుకోబడింది. గ్రామంలోని బంజరుభూమిలో పదిశాతం సమిష్టిగా పశువులు మేపుకోవడానికి, యితర సమిష్టి అవసరాలకోసం వదిలి వుంచాలనే పాత నిబంధనలు విస్మరించబడినాయి. అదే విధంగా ఫారెస్టు ప్రాంతంలోని సాగుకు లాయకైన భూమి కూడా ఆక్రమించబడింది.

పోలీసు చర్య అనంతరం యీ భూములను సాగుచేసుకొనడానికి అనుమతించినట్లయితే, తమ పశువులను, గొర్రెలను మేపుకోవడానికి భూమి లేకుండా పోతుందని చెప్పి గొల్లకాపరులను, దళితులపైకి, వ్యవసాయ కూలీలపైకి ఉసిగొల్పడానికి ప్రయత్నించారు. అయినా, తెలంగాణా రైతు ఉద్యమం అలాంటి ఆటంకాలన్నింటినీ అధిగమించింది.

**గ్రామరాజ్య కమిటీల నిర్మాణం :** గ్రామంలోని వయోజనులందరిచేత ఎన్నుకోబడిన కమిటీలచే గ్రామ పరిపాలన నిర్వహణ సాగింది. వాటినే గ్రామరాజ్య కమిటీలని పిలిచేవారు.

ఈ కమటీలలో ఐదుగురి నుండి ఏడుగురు వరకూ సభ్యులుండేవారు. ఈ కమిటీలలోకి పురుషులు, స్త్రీలు, గ్రామ దళాల నాయకులూ ఎన్నుకోబడేవారు. అంతకుపూర్వం సాగుతుండిన అవినీతి, లంచగొండితనం, తదితర తప్పుడు పద్ధతులు లేకుండా ప్రజల సమస్యలన్నింటినీ గ్రామరాజ్య కమిటీలు పరిష్కరిస్తుండేవి. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులతోపాటు అనేకమంది సామాన్య ప్రజలు కూడా పాల్గొంటూవుండేవారు. అన్ని సమస్యలూ ప్రజాతంత్ర పద్ధతిలో పరిష్కరించబడేవి. గ్రామరాజ్య కమిటీలు వాళళ నేరస్వభావాన్నిబట్టి వాళళను హెచ్చరించడమో, సాంఘిక బహిష్కరణకు గురిచేయడమో, జరిమానాలు విధించడమో, వారి ఆస్తులను స్వాధీనం చేసుకోవడమో చేస్తుండేవి. పోలీసులతో కలిసి తిరుగుతుండేవారిని, ప్రజలపై దాడులు సాగించేవాళ్ళనూ తగువిధంగా శిక్షించేవారు.

**స్త్రీలకు సమానహక్కులు :** ఈ పోరాటంలో పురుషులతో సమానంగా స్త్రీలూ పాల్గొన్నారు. అందువల్ల పురుషులకంటే స్త్రీలు తక్కువవారని సమాజంలో తరతరాలుగా జీర్ణించియున్న భావాలకు వ్యతిరేకంగా ప్రచారంచేయడం గ్రామకమిటీలకు, సంఘానికి, పార్టీకి సులువంది. గ్రామరాజ్య కమిటీలు, స్త్రీలు పురుషులకు స మాన హక్కులున్నట్లు ప్రకటించాయి. గ్రామకమిటీలు కుటుంబ తగాదాలను సామరస్యంగా పరిష్కరించడం, వారిమధ్య సామరస్యం సాధించడం, ఆయా కేంద్రాలలో అమలులోవున్న సాంప్రదాయాల కనుగుణంగా పరిష్కరించడం, యిష్టంలేని పెళ్ళిళ్ళను అంటే తమకిష్టంలేని వ్యక్తులను పెండ్లాడవలసిందిగా బాలికలను బలవంతంచేయడాన్ని అరికట్టడం, తగిన సందర్భాలలో విడాకులు మంజూరుచేయడం, నూతన దంపతులు గౌరవప్రదమైన జీవనం సాగించడానికి దోహదపడడం గ్రామకమిటీలకు సాధ్యమైంది.

**అంటరానితనం నిర్మూలనం :** గ్రామాలలో కులవిభేదాలు లోతుగా వేరూనివున్నాయి. ప్రభుత్వ వ్యతిరేక పోరాటాలలో ప్రజలందరూ ఎలాంటి కులవివక్షత లేకుండా కలసికట్టుగా పోరాడవలసివచ్చింది. అందువల్ల దీని తర్వాత అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడడం సులువైంది. గెరిల్లాదళాలలో సమానత్వం, పరసర్ప గౌరవమూ ఖచ్చితంగా పాటించబడ్డాయి. ఈ ఆచరణవల్ల ప్రజల ఆలోచనలో మార్పు వచ్చింది.

**సాంస్కృతిక పురోగమనం :** రాజకీయ ప్రచారం విస్తృతంగా సాగించబడింది. గ్రామకమిటీలు, గ్రామదళాలు మొదలుకుని ఆర్గనైజర్లు, గెరిల్లా దళాల వరకు ప్రతి ఒక్కరూ ప్రజా సమావేశాలలో ప్రతి సమస్యను వివరిస్తుండేవారు. దీనితోపాటు బుర్రకథ, గొల్లసుద్దులు, ఉయ్యాలపాట, కోలాటంపాట, భజనల వంటి అనేక సాంస్కృతిక రూపాలు విరివిగా ఉపయోగించబడ్డాయి. ప్రతీ సమస్యను గూర్చి, పోరాట సందర్భంగా జరిగిన పెద్ద సంఘటనలను గూర్చి, మృతవీరులను గూర్చి, శత్రువు జరిపిన అత్యాచారాలను గూర్చి, శత్రు పరాజయాలు మొదలైనవాటిని గూర్చి పాటలనేకం రాయబడ్డాయి. వీటినన్నింటినీ రాసింది సామాన్య ప్రజలే. జానపదగేయాల రూపంలో స్వయంగా వాటిని అల్లుకున్నారు. ప్రజలే సాంస్కృతిక దళాలుగా ఏర్పడి ప్రదర్శనలిస్తుండేవారు. ఈ కార్యక్రమాలు, ఈ పాటలు పాడడమూ నిర్ణీత సమయాలలోనూ, నిర్ణీత స్థలాల్లోనేగాక, ఎక్కడంటే అక్కడ, ఎప్పుడంటే అప్పుడు సాధ్యమైనచోటల్లా, అవసరమైనప్పుడల్లా జరుగుతుండేవి. గెరిల్లాదళాలు, తమ సైనిక పరిజ్ఞానాన్ని ప్రజలముందు ప్రదర్శించుతుండేవి. స్థానిక దళాలు కూడా ప్రతిరోజూ సైనికశిక్షణ పొందుతుండేవి.

శత్రుదాడులు ఉధృతంగా సాగుతున్న తరుణంలో సైతం, వయోజన విద్యాకార్యక్రమం చేపట్టి అమలుజరపబడింది. గ్రామకమిటీలు, గ్రామదళాలు తాము విద్యనభ్యసించటమేగాక, యితరులకు కూడా బోధిస్తుండేవి. దళాలలోని నిరక్షరాస్యులనేకమంది, తదితరులు కొద్దిమాసాల అనంతరం వార్తాపత్రికలు, పుస్తకాలు చదవగలిగేవారు.

**పట్టణాలతో వర్తకం**

పట్టణాలతో వర్తకం సాగించటానికీ, అత్యవసర వస్తువుల సరఫరా నిరంతరాయంగా సాగేందుకు, పట్టణం నుండి సరుకులు తీసుకువచ్చేందుకు, రైతులు పండించిన పంటలను పట్టణాలలో అమ్ముకునేందుకుగానూ పట్టణాలతో వర్తకం సాగించేందుకు గ్రామకమిటీలు ఏర్పాట్లు చేయవలసివచ్చింది. పట్టణాలలో శత్రు కేంద్రీకరణ వున్నందున గ్రామాలలోని వ్యాపారస్తులు, వాళ్ళతో వ్యాపారంచేసే పట్టణాలలోనివారూ నైజాము అధ ఇకారులకు కొంతవరకు లంచాలివ్వడం, ఒక విధమైన అవగాహనకు రాడవం అవసరమవుతూవచ్చింది.

ఈ వ్యాపారం ద ఆవరానే తుపాకిమందు తయారుచేయటానికవసరమైన ముడిపదార్థాలను, నాటుబాంబులను సైతం సేకరించడం సాధ్యమవుతుంది.

ఒకసారి కరెన్సీ కొరత ఫలితంగా యీ వ్యాపారం దెబగితినే పరిస్థితి ఏర్పడగా, వస్తుమార్పిడి ద్వారా వ్యాపారం జరపాలన్న అభిప్రాయాలు తలెత్తాయి.

అయితే, పట్టణాలలో సంబంధాలు, సాధారణ వ్యాపారమూ దెబగితినలేదు. ఆ సంబంధాలను అరికట్టాలనిగానీ, వ్యాపారాన్ని నిరోధించాలనిగానీ శత్రువు తలంచకపోవడమే అందుకు ప్రధాన కారణం. ఎదురైన యిబగిందులన్నింటికీ ప్రధాన కారణాలు రజాకార్ల నుండి, అవినీతిపరులైన నైజాం పోలీసులనుండి భద్రతారాహిత్యం లూటీలు చేస్తారనే భయం, అక్రమ లాభార్జన చేయాలన్న వాళ్ళ తత్వమూ మాత్రమే.

బలహీనత : సైనిక దృక్కోణం నుండి చూచినప్పుడు బలహీనత ఏమంటే, ఎలాంటి సైనిక శిక్షణ లేకపోవడం. అంటే పేలుడు ఆయుధాలను ఉపయోగించటానికి సంబంధించిన పరిజ్ఞానం బహు స్వల్పం. అందువల్ల ఎంతో ఉత్సాహం త్యాగం ప్రదర్శించబడినా, ఆ లోపాన్ని అధిగమించడం సాధ్యంకాలేదు. దాడులకు ప థకం వేయడంలోగానీ, వెనకకు ఉపసంహరించుకోవడంలోగానీ, సైనిక ఎత్తుగడలు ప్రాధమికంగానే లోపించడం. శత్రువుపైన, వాళ్ళ క్యాంపులపైన గంటల తరబడి పోరాడడం జరిగింది. వాటిలో ఉత్సాహపూరితమైన ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. అయినా వారు సుసంఘటితంగా లేరు. అందువల్ల మనం తీవ్ర నష్టాలకు గురయ్యాం. శత్రువు ఆత్మరక్షణ చేసుకుంటుండా వెనకడుగువేయడం తప్పనిసరియ్యింది.

కార్మికవర్గమూ, బస్తీ కేంద్రాలు కదలలేదు : హైదరాబాదు సంస్థానంలోని నగరాలలో, పట్టణాలలో ప్రజాతంత్ర ఉద్యమం బలహీనంగా వుండడం మొత్తం తెలంగాణా ఉద్యమకాలంలో వున్న అతి పెద్ద లోపలలో ఒకటి. ఈ నగరాలలో పారిశ్రామికాభివృద్ధి అతి స్వల్పం. అందువల్ల కార్మికవర్గం చాలా తక్కువ వున్న కార్మికవర్గంలోనైనా, సంఘటిత కార్మిక ఉద్యమం మరీ తక్కువ. అందులోనూ మన పార్టీ మరింత బలహీనంగా వుండేది. మేధావివర్గం పెంపుదల స్వల్పంజా ఇరిగింది. ఉన్న కాస్త మేధావివర్గమూ పెద్ద ఫ్యూడల్ తదితర భూస్వామ్య కుటుంబాలకు చెందినట్టిది. వారు నైజాం అనుకూలురు. నిరంకుశ ఫ్యూడల్ పాలన సాగుతుండడం మొత్తం పరిపాలన నిర్వహణ, పోలీసు, సైనిక ఉద్యోగులూ ముస్లింలతో నింపబడడం ఉదారవాద ప్రజాతంత్ర ఉద్యమం పెంపొందకపోవడంలో ఆశ్చర్యమేమీలేదు. పోరాడుతున్న రైతాంగంతో చేరడంకోసం సమరశీల విద్యార్థులు నగరాలు విడిచిపెట్టడంతో అక్కడ ఉన్న కాస్త తీవ్రవాద విద్యార్థి ఉద్యమమూ చల్లబడిపోయింది.

హైదరాబాదులో యుద్ధానంతరం ప్రజావెల్లువ ప్రారంభమైన తర్వాత నగరాలు పట్టణాలు మరింత వెనకబడిపోయాయి. శత్రువు వాటిని, తమ సైనిక, పోలీసు చర్యలకు స్థావరంగా చేసుకున్నాడు. గ్రామాల నుండి తరిమివేయబడిన భూస్వాములకు, వారి తాబేదార్లకు అవి బలమైన స్థావరాలుగా తయారైనాయి. ఈ దశలో, ఈ నగరాలలో ప్రజాతంత్ర ఉద్యమాన్నిగానీ, కార్మికవర్గ ఉద్యమాన్నిగానీ పెంపొందంచడం కష్టంగా తయారైంది.

పోరాడుతున్న తెలంగాణా రైతాంగానికి అండగా సంఘీభావ పోరాటాలు జరగలేదు. పెద్ద ప్రదర్శనలు లేవు. సార్వత్రిక సమ్మెలూ లేవు. శత్రువు బలానికి తూట్లు పొడిచే చర్యలేమీ లేవు. శత్రువుపై ప్రతీకార చర్యలూ లేవు. శత్రు కదలికలను గూర్చి రహస్యాల సేకరణ ప్రయత్నాలైనా లేవు.

నగరాల నుండ ఆచరణలో ఎలాంటి అండదండలుగానీ, నగరాలలో ఎలాంటి కార్యచరణగానీ లేకపోవడంతో, గ్రామీణ ప్రాంతాలలో పోరాటం సాగించడం కష్టంగా తయారైంది. భారత యూనియన్ భూభాగంలోని పెద్ద నగరాల నుండి, పట్టణాల నుండి వాటిని సంపాదించవలసివచ్చేది.

అఖిల భారత సంఘీభావ చర్య యేదీ జరగలేదు.

తెలంగాణా రైతు ఉద్యమం, సాయుధ పోరాట స్వభావం తీసుకునేసరికి, ఆ తర్వాత నైజాం పాలనకు వ్యతిరేకంగా విమోచన పోరాట స్వభావం సంతరించుకునేసరికి, భారతదేశంలోని మిగతా ప్రాంతంలో ప్రజ్వరిల్లిన యుద్ధానంతర వెల్లువను పాలకవర్గాలు జయప్రదంగా అణచివేయగలిగాయి.

తెలంగాణా ఉద్యమానికి అండగా, నిజమైన సంఘీభావ చర్యలను నిర్వహించడం సాధ్యపడలేదు. భారత సైన్యం హైదరాబాదు సంస్థానంలో జోక్యం కల్పించుకునేటప్పటికి పార్టీ ఏకాకిగానే పోరాడవలసి వచ్చింది. మద్రాసు రాష్ట్రంలోని ఆంధ్ర ప్రాంతంలో మాత్రమే పార్టీ, ప్రజలూ తెలంగాణా పోరాటానికి వెనకతట్టు ప్రాంతంగా నిలవగలిగారు. అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం ఆంధ్ర ప్రాంతంలో కమ్యూనిస్టు ఉద్యమాన్ని అంతం చేయడానికి దుర్మార్గమైన దాడిని ప్రారంభించింది. మొట్టమొదటి దాడి 1947 ప్రథమార్ధ భాగంలోనూ, రెండవ దాడి 1948 జనవరి ప్రారంభం నుండి 1951 మధ్యభాగం వరకూ సాగాయి. 1949 అక్టోబరు ప్రారంభం నుండి ప్రభుత్వం వ్యక్తులుగా కూడా కమ్యూనిస్టులను నిర్మూలనచేయడం ప్రారంభించింది. మూడు వందల మంది కమ్యూనిస్టు నాయకులను, కార్యకర్తలను అరెస్టుచేసి, పనిగట్టుకుని హత్యగావించింది.

### *ఆంధ్రలో కమ్యూనిస్టు ఉద్యమం : 1948-51 మధ్య బీభత్స పాలన*

ఆంధ్ర, తెలంగాణాకు సరసనే ఆనుకునివున్న ప్రాంతం. ప్పుడు అంటే 1971లో, అందులో 12 జిల్లాలు వున్నాయి. మూడుకోట్ల జనాభా వుంది. ఆంధ్ర ప్రాంతంలోని ఆ 12 జిల్లాలనూ సర్కారు లేదా కోస్తా జిల్లాలు (8), రాయలసీమ (4) గా విభజించవచ్చు.

ఆంధ్రలో ప్రధానంగా రైతాంగ ఆర్థిక వ్యవస్థ వుంది. కోస్తా జిల్లాల్లో అనేక ప్రాజెక్టులు యితర నీటిపారుదల సౌకర్యాలూ వుండడం వలన అవి ఆర్థికంగా, సాంఘికం, రాజకీయంగా మిగతా ప్రాంతాల కంటే అభివృద్ధి చెంది వున్నాయి. రాయలసీమ జిల్లాలు వ్యవసాయంలో వెనకబడిన, పెద్ద ప్రాజెక్టులేవీ లేక, ఫ్యూడల్ సంబంధాల ఆధిపత్యం పీడన అధికంగా వుండి అన్ని విధాలా వెనకబడి వున్నాయి. విశాఖ జిల్లాలో తప్ప ఆంధ్ర ప్రాంతంలో దాదాపుగా పెద్ద పరిశ్రమలేవీ లేవు. విశాఖపట్నం వద్ద సింధియాల యాజమాన్య నౌకా నిర్మాణ కేంద్రం, పాశ్చాత్యుల యాజమాన్యాన రెండు జూట్‌మిల్లులూ వున్నాయి. అవిగాక మొత్తం ఆంధ్ర ప్రాంతంలో వున్న రైల్వేలింకొక పరిశ్రమ. మిగతా కార్మికవర్గమంతా, తమ జీవనోపాధికిగాను, పొగాకు, అభ్రకంగనులు, ఫౌండ్రీలు, బియ్యం, నూలు మిల్లులు మొదలైన చిన్న పరిశ్రమలమీదనే ఆధారపడి వుంది. మొత్తం జనాభాలో నూరింట తొంభైమంది గ్రామాలలో వ్యవసాయంపైనే ఆధారపడి జీవిస్తున్నారు.

**కమ్యూనిస్టు పార్టీ :** ఆంధ్రలో కమ్యూనిస్టు పార్టీ అధికారపూర్వకంగా 1934 సెప్టెంబరులో నెలకొల్పబడింది. భారతదేశంలో కమ్యూనిస్టు ఉద్యమం పెంపొందడమంటే సామ్రాజ్యవాదులకు హడల్. అందువల్ల పార్టీశాఖలు ఆంధ్రలో ఏర్పాటుచేయకముందే, 1934లో పార్టీని నిషేధించారు.

ఫాసిస్టు వ్యతిరేక యుద్ధ పరిస్థితి ఒత్తిడి ఫలితంగా, సామ్రాజ్యవాదులు 1942లో కమ్యూనిస్టు పార్టీపై నిషేధాన్ని తొలగించారు. ఇక దానితో కమ్యూనిస్టులు బహిరంగంగానే పనిచేయడం ప్రారంభించారు. సరాసరిన వారు ఫాసిజానికి వ్యతిరేకంగా పోరాటంలోకి దుమికారు. కార్మికవర్గపు డిమాండ్లకు అండగా పట్టణాలలోని విస్తృత ప్రాతిపదికపై ప్రజలను సమీకరించారు. కార్మికుల సమ్మెలను కొన్నింటిని పార్టీ జయప్రదంగా నిర్వహించగలిగంది. కమ్యూనిస్టు వాలంటీర్లు అనేక పట్టణాలలో బ్లాక్ మార్కెటుదార్ల అక్రమ నిల్వలను బయటకు తీయగలిగారు. వాటిని ప్రజలకు పంచుతున్నట్లుగా ప్రభుత్వంపై ఒత్తిడిచేయగలిగారు.

కష్టజీవులలోని ప్రతీ సెక్షన్‌కు చెందిన రాజకీయ, ఆర్థిక, సాంఘిక సమస్యలపైన కమ్యూనిస్టులు పోరాడారు.

ఈ ఉద్యమాలన్నింటి సందర్భంగానూ, ఫాసిజానికి వ్యతిరేకంగా పోరాడడమనే ప్రధాన రాజకీయ కర్తవ్యాన్ని గురించి ప్రజలకు పార్టీ ప్రత్యేకంగా నొక్కిచెప్పడం జరిగింది. సోవియట్ యూనియన్ సాధించిన విజయాలను గురించి విస్తృతంగా ప్రచారంచేసేవారు. కాంగ్రెసు నాయకుల విడుదలకోసం నిర్విరామంగా ఆందోళన సాగించినందుకుగాను ప్రభుత్వం మన ముఖ్య కార్యకర్తలను పెద్దసంఖ్యలో యీ దశ అంతటా జైళ్ళలో నిరగింధించింది.

ప్రజా సమస్యలపైన నిరంతర, నిర్విరామ కృషిచేయడం, కష్టసుఖాలలో ప్రజలతో సన్నిహిత సంబంధాలు కలిగివుండడం కారణంగానే 1944లో బెజవాడలో జరిగిన అఖిల భారత కిసాన్ మహాసభ సందర్భంగా కమ్యూనిస్టులు లక్షమంది ప్రజలను సమీకరించగలిగారు. ఆ మరుసటి సంవత్సరం తెనాలిలో రాష్ట్ర రైతు మహాసభకు యాభైవేల మందిని సమీకరించగలిగారు.

అఖిల భారత కాంగ్రెస్ నాయకులగు డ్యాక్టర్ పట్టాభి సీతారామయ్య, ఎన్.జి. రంగాల బహిరంగ ప్రోత్సాహ, ప్రోదగిలాలలతో పార్టీ కార్యకలాపాలపై కాంగ్రెసువారు దాడులు జరిపారు. వ్యక్తిగతంగా పార్టీ సభ్యులపైన, ముఖ్య నాయకులపైన దాడులు జరిగాయి. పార్ట ఏర్పాటుచేసిన సభలను చెదరగొట్టేవారు. ఈ గూండాల దాడుల వెనక గల ప్రమాదాన్ని కమ్యూనిస్టు పార్టీ పసిగట్టి, ఆత్మరక్షణ కోసం ప్రజా వాలంటీర్ బ్రిగేడును ఏర్పాటుచేసింది. ''ప్రజలను సంరక్షించండి'', ''గూండాలను తిప్పికొట్టండి'', ''అభివృదిధ నరోధక కాంగ్రెసును బట్టబయలు చేయండి'' అనే నినాదాలతో కృషిచేసింది.

నాజీ జర్మనీ ఫాసిస్టు జపాన్ల పరాజయంతో రెండవ ప్రపంచయుద్ధం ముగిసింది. బ్రిటీషు సామ్రాజ్యవాదులు, వాటిని తమ వలస పాలన కొక సవాలుగా పరిగణించారు. విప్లవ పంథా నుండి ప్రజల దృష్టిని మరల్చడంకోసం రాష్ట్ర శాసనసభలకు ఎన్నికలు జరుపుతామని ప్రకటించారు.

ఆంధ్రలో కమ్యూనిస్టు పార్టీ 35 మంది అభ్యర్థులను నిలబెట్టింది. అంటే మొత్తం నియోజక వర్గాలలో సగం స్థానాలకు పోటీచేసింది. ''దున్నేవానికే భూమి'', ''భారత ప్రజారాజ్యంలో విశాలాంధ్ర'' అనే రెండు ప్రధాన నినాదాలతో ఆ ఎన్నికలలో పార్టీ పాల్గొన్నది. కమ్యూనిస్టు ఎన్నికల ప్రచారాన్ని భగ్నంచేయడానికి గూండాలు విచ్చలవిడిగా ప్రయోగించబడ్డారు.

కమ్యూనిస్టులు పోటీచేసిన నియోజకవర్గాలలో పోలైన మొత్తం ఓట్లలో నూరింట 22 ఓట్లు కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థులకు వచ్చాయి. కృష్ణా, గుంటూరు జిల్లాల్లో మొత్తం పోలైన ఓటల్లలో వరుసగా 35 శాతం ఓట్లు కమ్యూనిస్టు పార్టీకి లభించాయి. ఆనాడు భారతదేశంలో ఓటింగ్ హక్కు మొత్తం ప్రజలలో నూరింట 13 మందికి మాత్రమే పరిమితమైవుంది.

ఆంధ్రలోని కమ్యూనిస్టు పార్టీ ప్రత్యేకించి నల్లగొండ, వరంగల్ జిల్లాలకు సరిహద్దుగానే వున్న నాలుగు కోస్తా జిల్లాలలోని పార్టీ, తెలంగాణా పోరాటానికి అండగా నిలిచే వెనకతట్టు స్థావరంగా ఉపకరించింది. నైజాంకు వ్యతిరేకంగా తెలంగాణా ప్రజలు సాగిస్తున్న పోరాటానికి సంపూర్ణ సహాయం అందజేయవలసిందిగాను, ఫ్యూడల్ పాలనను కూలదోసి, విశాలాంధ్ర స్థాపనకు దోహపడవలసిందిగాను ఆంధ్రలోని పార్టీ పిలుపునిచ్చింది.

***ఆంధ్రలో రెండు సంవత్సరాల బీభత్సకాండ :***

మద్రాసు కాంగ్రెసు ప్రభుతవం 1948 జనవరి 31వ తేదీన ఆంధ్రలో సమరశీల ప్రజా ఉద్యమంపైన, దానికి నాయకత్వం వహిస్తున్న కమ్యూనిస్టు పార్టీపైన ఎంతోకాలంగా అందుకు సన్నద్ధమైన దాడిని ప్రారంభించింది.

బెజవాడలో కమ్యూనిస్టు దినపత్రిక ''ప్రజాశక్తి'' కార్యాలయంపైన, పార్టీ సిటీకమిటీ కార్యాలయంపైన కృష్ణాజిల్లా, ఆంధ్ర రాష్ట్రకమిటీ కార్యాలయంపైన, అనేకమంది ప్రముఖ కమ్యూనిస్టుల, వారి సానుభూతిపరుల యిండ్లపైన పోలీసులు విరుచుకుపడ్డారు.

ఈ దాడి జరగడానికి కారణం, ఆంధ్రలోని కమ్యూనిస్టు పార్టీ, దాని నాయకత్వాన గల సమరశీల ప్రజా ఉద్యమం, ప్రత్యేకించి కృష్ణా జిల్లాలోని ప్రజా ఉద్యమం - నైజాంకు, అతని రజాకార్ మూకలకు వ్యతిరేకంగా విమోచనకోసం తెలంగాణా ప్రజలు సాగిస్తున్న పోరాటానికి అండగా వుండే బలమైన స్థావరంగా వుండడమే. అందువల్ల భారత ప్రభుత్వం నైజాంతో నిర్యుద్ధసంధి చేసుకున్నప్పుడు, తెలంగాణా కమ్యూనిస్టులు, తెలంగాణా ఆంధ్ర మహసభ ఆ నిర్యుద్ధ సంధిని తోసిపుచ్చి, ఆయుధాలు సైతం చేతుల్లో వుంచుకుని పోరాటం కొనసాగించారు. అందువల్ల, ఒకవైపున ఆయుధాలు సరఫరా చేస్తూ నిజాంకు తోడ్పడుతూనే, మరోవైపున తెలంగాణా ప్రజాపోరాటానికి వెనకతట్టు ప్రాంతంగా అండగా వున్న ఆంధ్రలోని ఉద్యమాన్ని, ప్రత్యేకించి కృష్ణా, గుంటూరు, గోదావరి జిల్లాల ఉద్యమాన్ని తుడిచిపెట్టడానికి కాంగ్రెసు ప్రభుత్వం సిద్ధమైంది.

- ★ వెయ్యికి పైగా గ్రామాలపై దాడులు జరిగాయని;
- ★ పాతికవేలకు పైగా వ్యక్తులు దెబగితిన్నారని;
- ★ పదివేల మందికి పైగా అరెస్టు చేయబడ్డారని (ఒకటి రెండు రోజులు కస్టడీలో వుంచుకుని వదిలివేయబడినవారితో సహా)
- ★ 15 మంది స్త్రీలు చెరచబడ్డారని (స్త్రీలు ముందుకొచ్చి, పోలీసుల పాశవిక చర్యలను బట్టబయలు చేయడం జరిగినమీదట తెలియవచ్చిన సందరాగిలు)
- ★ పోలీసులు, కాంగ్రెసు సేవాదళ్ 'వాలంటీర్ల'చే పదిమంది హత్యగావించబడ్డారనీ;
- ★ ఐదు లక్షల రూపాయలకు పైగా విలువచేసే ఆస్తులు ధ్వంసంచేయబడినాయని; అంచనా వేయబడింది.

కాంగ్రెసు గూండాదళం కమ్యూనిస్టు పార్టీ సిటీకమిటీ కార్యాలయంపైన, ట్రేడ్ యూనియన్ కార్యాలయంపైన దాడిజరిపి కమ్యూనిస్టు సెల్ కార్యదర్శులైన దుర్గాసి కనకయ్యను, ఇలుపిళ్ళ అప్పారావును చంపారు.

ఇంతటి భయంకరమైన నిరగింధకాండ సాగుతూవున్నప్పటికీ, సంపూర్ణ స్వాతంత్ర్యం విషయమై బ్రిటీషు సామ్రాజ్యవాదంతో రాజీపడినందుకు కాంగ్రెసు ప్రభుత్వాన్ని ఖండిస్తూ, తెలంగాణా గ్రామాలలో సైనిక, రజాకార్ అత్యాచారాలను కట్టిపెట్టవలసిందిగా డిమాండ్‌చేస్తూ, నైజాంకు వ్యతిరేకంగా సాగిస్తున్న పోరాటంలో తెలంగాణా యోధులకు పూర్తి అండదండలు ప్రకటిస్తూ 1948 ఆగస్టు 15న ఆంధ్రప్రాంతంలో వందలాది గ్రామాలలో ప్రదర్శనలు జరిగాయి.

కృష్ణాజిల్లాలో, గుడివాడ, గన్నవరం, దివి తాలూకాలలోని గ్రామాలపై అనేక దాడులు జరిగాయి. ఎలమర్రు కాటూరు గ్రామాలలో స్త్రీలను, పురుషులను అందరినీ ఒకచోట చేర్చి పురుషులను బాదారు. వొంటిమీద బట్టలను ఊడదీశారు. స్త్రీలను కూడా వివస్త్రలను గావించడానికి ప్రయత్నించారు. అయితే స్త్రీలు ప్రతిఘటించారు. ఆ తర్వాత వివస్త్రులైన పురుషులను, వ ఆళ్ళ వెనకనే స్త్రీలను నిలబెట్టి గ్రామాలలో వీధులలో ఊరేగించారు. ఎలమర్రు గ్రామంలో వివస్త్రులైన ప్రజలను మహాత్మాగాంధీ విగ్రహం ముందు ప్రణమిల్లచేశారు. కాంగ్రెసు పూలీసులు, అదే విధంగా పెదముక్తేవి, పాముల్లంక మొదలైన మరికొన్ని గ్రామాల్లో దిగంబరంగా ప్రజలను ఊరేగించారు.

కేంద్ర గూఢచార శాఖ అధికారుల సహాయంతో, మద్రాసు, హైదరాబాదు పోలీసు అధికారుల సమావేశమొకటి జరిగింది. ఒకటి రెండు మాసాలలోనే కోస్తా జిల్లాలో కమ్యూనిస్టనేవాడు లేకుండా చేస్తామని తెలంగాణాలో అనుసరించే పద్ధతులే యిక్కడా అనుసరించబడతాయని బహిరంగ ప్రకటన చేశారు. కాంగ్రెస్ సేవాదళ్‌కు, గ్రామాలలోని భూస్వాములకు ఆయుధాలను సమకూర్చిపెట్టారు.

ఈ పరిస్థితులలో 1949లో పార్టీ ''పంటికి పన్ను, కంటికి కన్ను'' అనే నినాదంతో ఎంతోకాలంగా సాగుతున్న భూస్వామ్య పోలీసు దౌర్జన్యకాండను ఎదిరించి పోరాడాలని పిలుపునిచ్చింది.

తెలంగాణాలోవలె, ఆంధ్ర ప్రజలు భూమికోసం పోరాటం సాగించడానికి పూనుకునే దశకు చేరలేదని, అందువల్ల ఆంధ్ర ప్రాంతంలో ఆయుధాలు చేపట్టడానికి పార్టీ ఆంధ్ర రాష్ట్రకమిటీ 1948వ సంవత్సరం

అంతా వ్యతిరేకించింది.

అచ్చంపేట పోలీసుస్టేషనుపై దాడిచేయడానికి, తెలంగాణా దళాలు ప్రజలకు తోడ్పడ్డాయి. వీరు యిద్దరు పోలీసు కానిస్టేబుళ్ళను కాల్చిచంపారు. 70 తుపాకులు స్వాధీనం చేసుకున్నారు. కోస్తా జిల్లాలలో పోలీసుస్టేషన్‌పై గెరిల్లాలు జరిపిన మొట్టమొదటి పెద్ద దాడి యిదే. ఈ దాడి అనంతరం సుమారు 15 గ్రామాలలో కూడా గెరిల్లాలు దాడులు జరిపి దుష్ట భూస్వాములను చంపివేశారు. ఈ చర్యలలో అత్యధికభాగం సరిహద్దునే ఉన్న గుంటూ రు, పల్నాడు, సత్తెనపల్లి తాలూకాలలోనే జరిగాయి. తెలంగాణా గెరిల్లాలు సమీపంలోని అటవీప్రాంతాన్ని తమ స్థావరంగా నిలబెట్టుకుని యీ చర్యలు జరిపారు.

కృష్ణానదీ తీరాన కర్నూలు, గుంటూరు జిల్లాల్లో గల నల్లమల అడవుల ప్రాంతమంతటా వుండి పనిచేయడానికి తెలంగాణా గెరిల్లాదళాలు ఆంధ్రకు చెందిన తమ సహచరులకు తోడ్పడ్డారు.

మొత్తం ఆంధ్రలో సుమారు వంద గ్రామాలలో ప్రజలు భూస్వాములపైన, వాళ్ళ తాబేదారులపైన దాడులు చేశారు. వారిలో కొందరిని చంపారు. మరికొందరి ఆస్తులను ధ్వంసంచేశారు. వారివద్ద గల తుపాకులను స్వాధీనం చేసుకున్నారు.

ఈ దాడులన్నింటి సందర్భంగానూ, దుష్ట భూస్వాములవద్ద గల అప్పుల పత్రాలను, తాకట్టు దస్తావేజులను తగులబెట్టడం జరిగేది.

### *ప్రభుత్వంచే మూకుమ్మడి హత్యాకాండ*

అప్పటికి ఆంధ్రలో కమ్యూనిస్టు పార్టీ లీగల్ ఫంక్షనింగ్ ప్రధానం అవడంవల్ల శెతువు చేసిన దాడికి పార్టీ విపరీతమైన నష్టాలకు గురి అయ్యింది. ప్రభుత్వం కూడా పార్టీ నాయకత్వన్నే టార్గెట్‌చేసి కాల్చిచంపడం చేశారు. కృష్ణా, పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి, గుంటూరు జిల్లాల జిల్లాకమిటీ సభ్యులను, కార్యదర్శివర్గ సభ్యులను, ప్రాంతీయకమిటీ సభ్యులను, వ్యవసాయ సంఘం, విద్యార్థిసంఘం చేనేత పనివారి సంఘం, ఉపాధ్యాయ ఫెడరేషన్ లంటి ప్రజాసంఘ నాయకత్వాన్ని కూడా పోలీసులు వేటాడి కాల్చిచంపారు. తెలంగాణా గెరిల్లాలకు ఆశ్రయం కల్పిస్తున్నారనే నెపంతో అనేకమంది గ్రామీణ మహిళలను మానభంగాలుచేసి బీభత్సానికి గురిచేయడం, పల్నాడు తాలూకాల్లో మహిళలన్ని ఆశ్రయంకల్పిస్తున్నారని కాల్చిచంపడం చేశారు.

1950 డిసెంబరు 13న పార్టీ కేంద్రకమిటీ తెలంగాణా పోరాటంపై ఒక తీర్మానం చేసింది.

''తరతరాలుగా తమను దోపిడీచేస్తున్న పీడకులకు వ్యతిరేకంగా, తమ భూమికోసం, స్వేచ్ఛకోసం తెలంగాణా ప్రజలు కమ్యూనిస్టు పార్టీ నాయకత్వాన ఆయుధాలు చేపట్టి విప్లవపోరాటం సాగిస్తున్నారు. పోరాటాన్ని ఉపసంహరించాలని కోరుతూ కొందరు చేసిన యీ ప్రకటనలన్నింటినీ కేంద్రకమిటీ ఖండిస్తున్నది. జనతా ప్రజాస్వామ్య విప్లవానికి నాందియగు తెలంగాణా పోరాటాన్ని తుదముట్టించాలని శత్రువు ప్రయత్నిస్తుండగా, ఆ పోరాటాన్ని ఉపసంహరించాలని ప్రకటనలు చయడమంటే యీ విప్లవ పోరాటాన్ని విచ్ఛిన్నం చేయడానికి దోహదపడడమేనని పార్టీ సభ్యులందరినీ కేంద్రకమిటీ హెచ్చరిస్తోంది.

''తెలంగాణా పోరాటానికి తోడ్పడడానికి, పటిష్టమొనరించటానికీ, పోరాటాన్ని నిలబెట్టడానికిగానూ శక్తివంచన లేకుండా పూనుకోవలసిందిగా పార్టీసభ్యులకు, ప్రజలందరికీ కేంద్రకమిటీ విజ్ఞప్తిచేస్తోంది. మహా తెలంగా మనకందరికీ శంఖారావమై మేల్కొల్పుతుంది. కమ్యూనిస్టు పార్టీ నాయకత్వాన ప్రజలలో శక్తివంతమైన ఐక్యతను సాధించి, పురోగమించడానికి అది మనకు మార్గం చూపుతోంది. భవిష్యత్తులో కూడా అది అలాగే మనకు పురోగమనానికి బాట చూపెడుతుంది''.

### *సాయుధ పోరాటం కొనసాగింపు నిర్ణయం*

నెహ్రూ సైన్యాలకు వ్యతిరేకంగా సైతం సాయుధ పోరాటాన్ని కొనసాగించాలని, పార్టీ ఆంధ్ర రాష్ట్రకమటీ నిర్ణయించింది. భారతసైన్యం అండతో తమ గ్రామాలకు తిరిగిరామన్న దేశ్‌ముఖ్‌ల, భూస్వాముల బారి నుండి తెలంగాణా రైతాంగం సాధించుకున్న విజయాలను కాపాడుకోవడానికి తక్షణ ఆవశ్యకత కలదని కమిటీ భావించింది.

రజాకార్లపైన, నైజాం సాయుధ బలగాలపైన దాడులు చేస్తున్నంతవరకూ భారత సైన్యంతో తలపడవద్దు; రజాకార్, నైజాం పోలీసు క్యాంపులపై స్వతంత్రంగానే దాడులు జరపండి; వాటిని ధ్వంసంచేయండి; ఆయుధాలను గుంజుకోండి; దళాలకు ఆ నూతన ఆయుధాలు సమకూర్చండి. తిరిగి శిక్షణగరపండి. ''పోలీ చర్య'' ప్రారంభసమయంలో అన్ని ప్రాంతాలకు గెరిల్లాదళాలకు పార్టీ ఆదేశం పంపింది కొన్ని వారాలు ఓపికపట్టండి, అప్పటికల్లా భారత సైనిక బలగాలూ, భూస్వామ్య దేశ్‌ముఖ్ గూండామూకలూ తెలంగాణా రైతాంగంపై దాడులు సాగిస్తారు. జనసామాన్యంలో రేకెత్తించిన భ్రమలు ఆశలు పటాపంచలైపోతాయి; వాసు సన్నద్ధమవుతారు. తమ రక్షణకోసం రావలసిందిగానూ ఆయుధాలు చేతబట్టి కూడా పోరాడవలసిందిగానూ దళాలను వారే కోరుతారు అని పార్టీ స్పష్టంచేసింది.

భారతసైన్యం ప్రవేశించిన తర్వాత సరిగ్గా వారం రోజుల లోపునే దాడులు ప్రారంభమైనాయి. గెరిల్లా దళాలన్నింటినీ, పార్టీనీ, సంఘ నిర్మాణాన్ని ధ్వంసంచేయడంకోసం పట్టుదలతో సర్వత్రా దాడి జరిగింది.

***''భారత ప్రభుత్వ పోలీసుచర్య''***

1948 సెప్టెంబరు 13వ తేదీన, యూనియన్ ప్రభుత్వం, హైదరాబాదు సంస్థానంపై ''పోలీసుచర్య'' ప్రారంభించింది. పోలీసు చర్య ప్రారంభమైన ఐదురోజుల్లోనే అంటే 1948 సెప్టెంబరు 18న నైజాం నవాబు లొంగిపోయాడు.

ప్రజలూ, సాయుధదళాలూ, ''పోలీసు చర్య''ను అవకాశంగా తీసుకున్నారు. అనేక రజాకార్, పోలీసు క్యాంపులపై దాడులుచేశారు. వాటిని ధ్వంసంచేశారు. ఆయుధాలు, తదితర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు.

సరిహద్దులలోని గగనతలంలో భారత వైమానికబల విమానల రొద, యూనియన్ సైన్యాల తుపాకు మోతలు ప్రారంభమవడంతోనే, నైజాం సైనిక క్యాంపులన్నింటికీ ఆ వార్త దావానలంగా వ్యాపించింది. తమ వళ్ళు (ప్రాణం) కాపాడుకోవడంకోసం నైజాం సైనికులు తన ఆయుధాలను నూతిలో పారవేసి కాలికి బుద్ధిచెప్పి పారిపోయారు.

***రజాకార్ల క్యాంపులపై దాడి - ఆయుధాల స్వాధీనం***

సూర్యాపేట తాలూకాలో పారిపోతున్న నైజాం సైనికులను ప్రజలూ, స్థానిక దలాలూ పారద్రోలారు. వాళ్ళకు తీవ్రంగా నష్టాలు కలిగించారు. పెద్ద సంఖ్యలో ఆయుధాలు స్వాధీనపర్చుకున్నారు. మనచిపల్లికొండల సమీపంలో భారత విమాన బలగాలను బాంబుదాడి ఫలితంగా మృతిచెందిన సైనికుల నుండి రైఫిళ్ళు, స్టెన్‌గన్‌లు, చేతిబాంబులను కూడా ప్రజలు హస్తగతం చసుకున్నారు.

మానుకోట తాలూకాలోన నెల్లకుదురు గ్రామంలో గల రజాకార్ క్యాంపుపై మూడు వేల మంది ప్రజలూ, దళాలూ దాడిచేశారు. వందమంది రజాకార్లు తమ ఆయుధాలతో సహా లొంగిపోయేట్లు చేశారు. వాళ్ళ వద్ద గల ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు.

జనగామ తాలూకాలో దేశ్‌ముఖ్ రామచంద్రారెడ్డికి చెందిన విసునూరు గడిలో గల రజాకారు క్యాంపుపై దళాలు, ప్రజలూ దాడిచేశారు. అందుకుగాను పదివేల మంది ప్రజలు సమీకృతులయ్యారు. ఈలోగా యూనియన్ సైన్యాలకు చెందిన 120 మంది సైనికులు ఆ గ్రామంలో ప్రవేశించి దళాలపై కాల్పులు జరిపారు. దేశ్‌ముఖ్‌ను, అతని గడీని కాపాడారు.

***ముస్లిం జనసామాన్యానికి రక్షణ***

గ్రామం తర్వాత గ్రామాన్ని తగులబెట్టడానికి, వందలాది ప్రజలను చంపడానికి బాధ్యులైన దేశ్‌ముఖ్‌లను, రజాకార్ నాయకుడు కాశీం రజ్వీని యూనియన్ సైన్యాలు కాపాడాయనే విషయం గమనార్హం. అదే సమయంలో నైజాం దురంతాలకు వ్యతిరేకంగా నిలిచిన సామాన్య ముస్లిం ప్రజానీకంపై దాడులు జరిపి వారిని వర్ణనాతీతమైన బాధలకు గురిచేశాయి. గ్రామాలలో గల హిందూ ప్రజలు అలాంటి సాధారణ ముస్లింలను సాధ్యమైనంతవరకు కాపాడారు. తమ యిండ్లలో వారికి ఆశ్రయమిచ్చారు. యూనియన్ సైన్యాలు సాగిస్తున్న మానభంగాల, హత్యల మారి నుండి వేలాదిముస్లిం కుటుంబాలను కాపాడారు.

హిందూ-ముస్లిం మత కలహాలను రెచ్చగొట్టి, దావానలం లాగా వ్యాపంపజేయడానికి అవకాశం వున్న తరుణంలోనే, గ్రామాలలో హిందూ-ముస్లిం ఐక్యతను నిలబెట్టటమనే యీ ప్రధాన విజయం తెలంగాణా ఉద్యమానికి గర్వకారణం. ప్రజాతంత్ర ఉద్యమం బలహీనంగా వున్న హైదరాబాదు సంస్థానంలోని యితర ప్రాంతంలో ముస్లిం వ్యతిరేక విద్వేషం, వారిపై దాడులు విస్తారంగా సాగాయి.

నగరాలలోకి, భారత యూనియన్ భూభాగంలోకి పలాయనం చిత్తగించిన దేశ్‌ముఖ్‌లు, భూస్వాములు, భారత సైన్యాలు ప్రవేశించిన రెండు వారాలలోపే తన గ్రామాలకు తిరిగి వచ్చారు. తమ భూములను, ధాన్యాన్ని తిరిగి స్వాధీనం చేసుకోనారంభించారు. మూకుమ్మడి అరెస్టులు, మూకుమ్మడిగా బాదడం, మూకుమ్మడి చిత్రహింసలూ, వందలాది గ్రామాలలో సర్వసాధారణమైనాయి.

***బీభత్సపాలన : ప్రతిఘటన***

పక్షం రోజుల లోపలనే సెప్టెంబరు నెలాఖరుకల్లా జనరల్ జె. ఎన్. చౌధురి ఆధ్వర్యాన గల సైనిక ప్రభుత్వం తెలంగాణా ప్రజలపై తన దాడులు ప్రారంభంచంది.

ఒక్కొక్క దళంలో వుండే సభ్యుల సంఖ్య ఐదుకు మించరాదనీ వారు ప్రజలు ధరించేటటువంటి దుస్తులనే ధరించాలనీ, తన ఆయుధాలను బహిరంగంగా ప్రదర్శించుతూ తిరగరాదనీ, సైన్యం ముట్టడి చేయబోతున్నదన్న వార్త ముందుగా తెలిస్తే అలాంటి ప్రాంతాలను వదలివెళ్ళాలని నిర్ణయించబడింది. స్థాని ప్రజలతో కలిసిపోయి మెలగవలసిందిగా గ్రామ దళాలను పార్టీ కోరింది.

భారత సైన్యం ప్రవేశించిన తర్వాత కొద్ది మాసాలలోపే కార్యకర్తలు పెద్దసంఖ్యలో ప్రాణాలర్పించారు. తమ స్థానాలకే దృఢంగా అంటిపెట్టుకుని నిలిచినందున, ప్రజలను కాపాడుతున్నందువ వారు ఆ విధంగా ప్రాణాలు కోల్పోయారు.

పాత నైజాం-రజాకార్ పాలన స్థానే ఊతన ప్రాతంత్ర వ్యవస్థ నెలకొనగలదనీ, ప్రజలు సాధించుకున్న విజయాలనది సంక్షించగలదనీ, వారి మెరుగైన జీవితాన్ని ప్రసాదించగలదనీ, భారతసైన్యం ''పోలీసు చర్య'' జరిపిన వెనువెంటనే తెలంగాణా ఉద్యమం సాగిన వివిధ ప్రాంతాలలో ఆశలు జనించాయి. అనేకమంది దళసభ్యులు, కార్యకర్తలు తమ ఆయుధాలను క్రిందపెట్టారు. కానీ, భూస్వాములు తిరిగిరావడంతో కేంద్ర ప్రభుత్వం అన్ని ప్రాంతాలలో తన సైనిక, పోలీసు నిరగింధకాండను ఉధృతంచేయడంతో దళాలు తిరిగి సంఘటితపర్చబడ్డాయి.

మన గ్రామకమిటీలను రద్దుచేసి, పటేళ్ళు, పట్వారీల పాలనను పునఃస్థాపితం చేయడానికి శత్రవు శాయశక్తులా ప్రయత్నించాడు. విద్రోహాలు, అరెస్టులు సాగిన తర్వాత ఇంకా బయట మిగిలివున్న గ్రామకమిటీల దగ్గరకు వెళ్ళి ప్రజలు తమ వివాదాలను ప రిష్కరించుకుంటూ వుండడంతో శత్రువు ఆశలు పటాపంచలైనాయి. ఎంత పెద్ద సమస్య తలెత్తినా సరే ప్రజలు ప్రభుత్వపు కోర్టులకెళ్ళలేదు.

***గెరిల్లాదళాలను తిరిగి ఏర్పాటుచేసిన అనంతర పరిస్థితి***

''గెరిల్లాదళాలను తిరిగి ఏర్పాటుచేసి, ఆ ప్రాంతంలోని పారీటని తిరిగి సాయుధ గెరిల్లా పోరాటపు పట్టాలపైకెక్కించేసరికల్లా చెలకుర్తి, మట్టంపల్లి, నేరేడుచెర్ల, కొండప్రోలు, అడవి దేవులపల్లి, కాపుగల్లు కాంగ్రెస్ రౌడీకేంద్రాలుగా తయారయ్యాయి. రౌడీమూకలను, భూస్వాముల బిడ్డలను చేర్చి హోంగార్డు దళాలను ఏర్పాటుచేశారు.

గెరిల్లాదళాలు యీ కేంద్రాలపై దాడులు జరిపాయి. పరమ కిరాతకులైన గండాలల కొందరిని చంపివేశారు. చెలకుర్తిలో పోలీసు క్యాంపు కూడా వుంది. ఇనా, ద ళాలు హోంగార్డులపై దాడిజరిపాయి. వారిలో ఏడుగురిని చంపివేశాయి.

1950 జనవరి ప్రారంభంలో మిర్యాలగూడెం మండలానికి చెందిన దళాలు, దేవరకొండ గ్రామాలలోకి చొచ్చుకుపోయాయి.

1950 జనవరి చివరలో దళాలు ప్రవేశించాయి.

దళాలు కార్యకలాపాలు ప్రారంభించినచోటికి, యాభై మైళ్ళ దూరంలో నున్న గ్రామాలనుండిసైతం భూస్వాములు ఖాళీచేసిపోయి, పట్టణాల్లో పోలీసు, మిలిటరీ క్యాంపులవద్ద ఆశ్రయం పొందారు.

శత్రువు భయకంపితుడైనాడు. అరణ్య ప్రాంతంలో పార్టీ వేరూనుకుని పాతుకుపోకుండా అరికట్టాలనుకున్నాడు. అడవిలోగల ప్రధాన గ్రామాలు దాదాపు అన్నింటిలోనూ తన క్యాంపులేర్పాటుచేసుకున్నాడు. మిలిటరీ దాడులు ఉధృతంగా సాగించనారంభించాడు.

ఉద్యమాన్ని విస్తరించడంకోసం 1950 డిసెంబరులో దళాలు కర్నూలు జిల్లాకు పంపబడినాయి. వారు ఆ ప్రాంతంలోని ఫారెస్టుగార్డులపైన, హోంగార్డులపైన దాడులు చేశారు.

వికారాబాద్ ప్రాంతం : దళాలక్కడ వుండడంవల్లను, ఆంధోళన ఫలితంగాను, కొన్ని సాయుధ చర్యల కారణంగానూ ప టేళ్ళు, పట్వారీలు పన్నులు, లెవీ వసూలు చేయడం నిలిపివేశారు. కౌళ్ళుగానీ, అప్పులుగానీ వసూలుచేయడం, భూస్వాముల, వాళ్ళ గుమాస్తాలు సేవకులు గ్రామాలకు రావడం మానివేశారు. వెట్టిచాకిరీ, అక్రమ నిరగింధ వసూళ్ళు కూడా ఆగిపోయాయి.

భూస్వాములు పోలీసులను తీసుకొచ్చి గ్రామాలపై బీభత్సకాండ ప్రారంభించారు.

ఈ దాడులకు కారకులైన భూస్వాములతో, వారి ఏజెంట్లలో కొందరికి దళం సహాయంతో ప్రజలు దేహశుద్ధి చేశారు. కొన్ని గ్రామాలలో వారు గ్రామాధికార్ల రికార్డులను ధ్వంసంచేశారు.

ఖమ్మం-కొత్తగూడెం ప్రాంతాలలో మొదట్లో యీ ప్రాంతంలోని నాయకత్వం సాయుధ పోరాటాన్ని ఉపసంహరించటానికి అనుకూలంగా వుంది. కానీ, ఆ తర్వాత సాయుధ ప ఓరాటం కొనసాగించాలని పార్టీ నిర్ణయించడంవల్లను, భారత సైనిక అధికారులు, గ్రామాలకు తిరిగి వచ్చిన భూస్వాములు హత్యాకాండ సాగిస్తున్నందువల్లనూ వారు పోరాటం సాగించవలసివచ్చింది.

వెయ్యి నుండి పదిహేను వందల మంది వరకు గల సాయుధ బలగాలు ఒకేసారి ముప్పయి నుండి నలభై గ్రామాల వరకు చుట్టుముట్టి గాలింపు పేరుతో దాడులు చేయడం జరిగింది.

ఆ తర్వాత 1951 చివరి వరకు యీ దాడులలో నలుగురు జోనల్‌కమిటీ సభ్యులు, ఐదుగురు సెంట్రల్ ఆర్గనైజర్లతో సహా, 31 మంది పూర్తికాలం పార్టీపనిచేసే కార్యకర్తలను పట్టుకుని కాల్చిచంపారు. ఇంతటి బీభత్సకాండ సాగినప్పటికీ పార్టీసభ్యులలో నూరింట ఐదుగురైనా శత్రువుకు లొంగలేదు.

1948 లోనూ, 1949 ప్రారంభంలోనూ జరిగిన యీ దాడుల అనంతరం, పాతిక, ముప్పయి మంది సభ్యులు గల రెండు పెద్ద దళాలు అటవీ ప్రాంతంలోనూ రెండు చిన్న దళాలు మాత్రమే మైదాన ప్రాంతాలలో మిగిలాయి. మొత్తం ప్రాంతమంతటిలోనూ నలుగురు ఆర్గనైజర్లు మాత్రమే మిగిలివున్నారు.

పాల్వంచలోని ఆళ్ళపల్లి క్యాంపులో ఒక్క రోజునే 45 మందిని కాల్చిచంపారు. వారిలో 18 మంది సభ్యులున్నారు. వారిని రెండు మూడు రోజుల పాటు చిత్రహింసలపాలుచేసిన అనంతరం కాల్చిచంపారు. ఈ క్యాంపులో నాలుగు రోజులలో 119 మంది హత్యచేయబడ్డారు. కొందరిని కాల్చిచంపారు, రికొందరిని సజీవంగా దహనంచేశారు.

రెండు మూడు సార్లు విమానదాడులు జరిపి బాంబులు కురిపించారు కూడా.

పోలీసులు, సైనికులు, స్త్రీలను చెరచడం సర్వసాధారణమైపోయింది.

పాల్వంచ, ఇల్లెందు తాలూకాలలో ఒకే విధమైన ఆర్థిక, సాంఘిక జీవిత పరిస్థితులలో వున్న ప్రజలు, పాల్వంచ ప్రాంతీయ కమిటీక్రింద సంఘటితమయ్యారు. వారు పెద్దయెత్తున కార్యరంగంలోకి దిగారు. అనేక విజయాలు సాధించుకున్నారు. పెద్దసంఖ్యలో గెరిల్లాదళాలలో చేరారు.

కృష్ణానదీ ప్రాంతంలోని నల్లమల అడవులలో గల చెంచు ప్రజలను, ఆదిలాబాద్ జిల్లాలోని గోండు జాతివారిలోనూ ఉద్యమం పెంపొందింది. తెలంగాణా ప్రాంతంలోని మొత్తం గిరిజన ప్రాంతమంతా కమ్యూనిస్టు పార్టీ విస్తరించింది.

ఈ అడవులనానుకునివున్న మైదాన ప్రాంతాలు కూడా ఉద్యమం ప్రభావంక్రిందికొచ్చాయి. భూస్వాముల భూములను, పశువులను, ధాన్యాన్ని పంపిణీచేసే కార్యక్రమాన్ని ప్రజలు పెద్దయెత్తున చేపట్టారు. అయినా, యీ మైనాద ప్రాంతంలో విస్తరించడానికి కారణం దళాలపై పోలీసు దాడుల ఉధృతి అధికమవడం కాదు.

*గ్రామాల దహనం, నిరళింధ శిబిరాల ఏర్పాటు*

పోలీసులు, ఒక గ్రామం తర్వాత మరొక గ్రామానికి నిప్పంటించి తగులబెట్టనారంభించారు. ప్రత్యేకించి, అడవీ ప్రాంతాలలో చిన్న గుడిసనైనా అగ్నికి ఆహుతి చేయకుండా వదిలిపెట్టలేదు. ఆహారధాన్యాలు, ద ఉస్తులతో సహా ప్రజలకు గల సర్వస్వాన్నీ గుడిసెలతో పాటు తగులబెట్టారు. మైదాన ప్రాంతాల్లో కూడా పొలాలలోగానీ, నూతువలద్దగానీ వున్న చిన్న గుడిసెలను, ఎలాంటి చిన్న ఆశ్రయాన్నయినా సరే తగులబెట్టివేయడం జరిగింది. చిన్న గ్రామాల ప్రజలను బలవంతంగా పంపి, పెద్ద గ్రామాల ప్రక్కనే నివసించేట్లు చేసేవారు. అలాంటి కేంద్రాలలో పెద్ద మిలిటరీ క్యాంపులు ఏర్పాటుచేయబడినాయి. గిరిజన గ్రామాలవారిని నలభై, యాభై మైళ్ళ దూరం తరలించి, అడవులనానుకునివున్న మిలిటరీ క్యాంపు చుట్టూ నివాసాలేర్పర్చుకునేట్లు నిరగింధించారు. ఒక తాలూకా మొత్తంలో గల గిరిజన ప్రజలందరినీ కేవలం మూడు, నాలుగు నిరగింధ శిబిరాలలో నివసించేట్లు చేశారంటే, యీ నిరగింధ శిబిరాలను ఎంత దారుణమైన పద్ధతులోల ఏర్పాటుచేసిందీ విదితమవుతుంది. ఇదంతా ''బ్రిగ్స్ పథకం'' ప్రకారం జరిగింది. కాంగ్రెస్ నాయకులు వాటిని పునరావాస కేంద్రాలని పిలిచేవారు.

గార్ల, పాకాల ప్రాంతాలలో పోలీసు, మిలిటరీ క్యాంపులపైనా, వాళ్ళ గస్తీ కేంద్రాలపైన గెరిల్లాలు 31 దాడులు జరిపారు. 34 మందిని చంపివేశారు.

1951 సంవత్సరంలో ఆధిలాబాద్ జిల్లాలో చెన్నూర్, సిరిపూర్ ప్రాంతానికి విస్తరణ జరిగింది. మార్చి-ఏప్రిల్ మాసాలలో, వసంతకాలం, వేసవికాలం తిరిగివచ్చింది. ఫారెస్టుప్రాంతంలోని గెరిల్లాలపై దాడులుచేసి, నిర్మూలించడంకోసం దాడులు జరపడానికి, శత్రువు తన బలగాలను కేంద్రీకరించనారంభించాడు. మొత్తం ప్రాంతమంతటినీ చుట్టుముట్టడంకోసం మానుకొట, బొగ్గుగనుల ప్రాంతం, డోర్నకల్, నర్సంపేట మిలిటరీ క్యాంపులలో యింకా అదనంగా సైన్యం దిగుతోంది.

గాలింపు, దాడులు పెద్దయెత్తున ప్రారంభమైనాయి. ఫారెస్టులోని ఏడు నుండి పది గ్రామాలను ఏక కాలంలో చుట్టుముట్టడం జరిగింది. గెరిల్లాలకోసం మూలమూలనా ప్రతి చెరువులూ, ప్రతీ ఊటవద్ద వెదకనారంభించారు. ప్రతి నీటివనరు వద్దనూ సైనికులు వరుసగా రెండు మూడు రోజులు నిఘావేసి వుంచారు. నీళ్ళకోసం గెరిల్లాలు అక్కడికి రాకతప్పదని, అప్పుడు తాము సులువుగా వారిని నిర్మూలించవచ్చునని ఆశించారు. మార్చి రెండవ వారంలో ఏకకాలంలో 90 నీటివూటలవల్ల 12 వందల మందికి పైగా సైనికులు కాపలాగాశారు.

వందలాది ప్రజలను పాశవికంగా హింసలకు గురిచేశారు. 16 మందిని నిలువునా కాల్చిచంపారు. శత్రువు 13 మంది గెరిల్లాలను మాత్రం పట్టుకొగలిగాడు. అయితే ఫారెస్టు నుండి మరకొన్ని గ్రామాలను ఖాళీ చేయించగలిగాడు. దానితో ఆ ప్రాంతంలో మిగిలివున్న గ్రామాల సంఖ్య ముప్పయికి తగ్గిపోయింది.

అయితే ప్రజలు, దళాలు యీ బీభత్సకర ద ఆడులను ధైర్యంతో ఎదుర్కొన్నారు. ఆ దాడులను ఓడించడానికి కృతనిశ్చయులైనారు. ఫారెస్టుల వెలుపల గల క్యాంపు గ్రామాలలోకి యీడ్చుకుపోబడిన కోయ ప్రజలు, అటవీ సరుకులను సేకరించటానికి, బీడీ ఆకులకోసం, ఇప్పపూలకోసం, గడ్డిగింజల కోసం ప్రతీరోజూ అడవులలోకి వస్తుండేవారు. ఆర్గనైజర్లను, దళనాయకులను కలుసుకుని, శత్రువు ఆనుపానులను గూర్చి చెప్పడం, వారికి అవసరమైన ఆహారపదార్థాలను, యితర వస్తువులను అందజేయడం తమ విధిగా పెట్టుకున్నారు. అడవిలో మిగిలివున్న 30 గ్రామాలలోని కోయప్రజలు అత్యంత జాగరూకత గల గెరిల్లా దళాలవలె ఎప్పటికప్పుడు తమ స్థానాన్ని మార్చుకుంటూ గెరిల్లాజీవితం గడుపుతుండేవారు. గెరిల్లాలకు తోడ్పడుతుండేవారు.

దళాలు గోదావరి నదిని దాటి, ఆదిలాబాద్ జిల్లాలోని చెన్నూర్ తాలూకాలో ప్రవేశించాయి. ఆ తర్వాత ఉత్తరపు కొసన గల తాలూకాయగు సిర్పూర్ వరకు విస్తరించారు. ఆ ప్రాంతంలోని సుమా 200 గ్రామాలకు ఉద్యమాన్ని వ్యాప్తిగావించారు. ఈ ప్రాంతాలలో ప్రజలు కమ్యూనిస్టు గెరిల్లాల కార్యకలాపాలను గూర్చి

తెలుసుకున్నరు. వారి రాకకోసం ఆదుర్దాతో ఎదురుచూస్తున్నారు. కొత్త ప్రాంతాలన్నిటిలో వలెనే యిక్కడ కూడా భూస్వాముల ధాన్యాన్ని స్వాధీనం చేసుకుని పంచిపెట్టడానికి గ్రామ రికార్డులను, అప్పు పత్రాలనూ తగులబెట్టివేయడానికీ దళమూ, ప్రజలూ కలిసే పనిచేశారు.

పోలీసులపైన, మిలిటరీపైన గెరిల్లాలు 64 దాడులు సాగించారు. 71 మంది పోలీసులను, సైనికలను చంపివేశారు. పోలీసులకు సమాచారం చేరవేసేవారిని, దుష్ట భూస్వాములను వాళ్ళ తొత్తులను 42 మందిని అంతంచేశారు.

పార్టీ కూడా ఐదుగురు జోనల్, సెంటల్ ఆర్గనైజర్లను, ఏడుగురు దళసభ్యులను కోల్పోయింది. వారంతా ఆ అర్ధ సంవత్సరకాలంలో ఆహుతైపోయారు.

ఉద్యమాన్ని బస్తరు ప్రాంతానికి విస్తరింపజేయడాని ప్రయత్నం జరిగింది గోదావరి నది దాటి, తూర్పువైపుకు ఒక దళాన్ని పంపారు. అయితే, వారు అక్కడు వెళ్ళిన తరువాత, అక్కడి భాష వేరుగా వుండడాన్ని, ప్రాథమిక రాజకీయ చర్యలకు సైతం ప్రాథమిక పరిస్థితులు అనుకూలంగా లేకపోవడాన్నిగమనించారు. తెలంగా ప్రాంతానికి తిరిగి దళం వచ్చివేయగలిగింది.

పొరుగునేవున్న మెదక్‌జిల్లా తాలూకాలకు, నిజామాబాదు జిల్లాకు ఉద్యమం వ్యాప్తిగాంచింద. రెడ్డిపేట గ్రామ రికార్డులను గెరిల్లాలు తగులబెట్టారన్న వార్త విని, మెదక్ జిల్లా కామారెడ్డి తాలూకాలోని అన్నవరం గ్రామ ప్రజలు దళాలను తమ గ్రామానికి ఆహ్వానించారు. తరతరాలుగా సాగుతున్న పీడనను విరగడ చేసుకునేందుకు తమకు సహాయపడవలసిందిగా కోరారు.

**కార్మికవర్గ పోరాటాలు : బెల్లంపల్లి :** 'పోలీసుచర్య' జరిగిన వెనువెంటనే, గనికార్మికులు, తదితర ప్రజలూ హిందూ, ముస్లిం బడా వ్యాపారస్తుల యితర ప్రజా పీడకుల గడీలపై దాడిచేశారు. భారతసైన్యం కర్ఫ్యూ విధించింది. ఎర్రజెండాలెగరవేయడాన్ని నిషేధించింది. కార్మికవర్గం నివసించేవాడలో, మిలిటరీవాళ్ళు యిండ్లలో జొరబడ్డారు. హిందూస్త్రీలనూ, ముస్లిం స్త్రీలనూ మానభంగాలుచేశారు. సెప్టెంబరు 25న 9 వేల మంది కార్మికులు సమ్మెచేశారు. మేనేజ్‌మెంటు వద్దకు ఊరేగింపుగా వెళ్ళారు. సైన్యాన్ని ఉపసంహరించాలని స్త్రీలను మానభంగం చేసిన సైనక పోలీసు సిబగిందిని శిక్షించాలని డిమాండుచేశారు. సైన్యాన్ని ఉపసంహరించక తప్పలేదు.

కొత్తగూడెం గని కార్మకులు నవంబరు చివరలో బోనసుకోసం సమ్మెచేశారు. అదే మేనేజ్‌మెంట్ క్రింద గల బెల్లంపల్లి కార్మికులు కూడా వారిననుసరంచారు. పౌరహక్కులను పునరుద్ధరించాలని కోరుతూ 1949 మే నెలలో మరలా సమ్మెచేశారు.

''తెలంగాణా మార్గమే మన మార్గం'' అనే నినాదాన్ని 1948 ఫిబ్రవరి-మార్చిలో జరిగిన భారత కమ్యూనిస్టు పార్టీ ద్వితీయ మహాసభ యిచ్చింది. తెలంగాణా సాయుధ పోరాటాని ఆ మహాసభ సంపూర్ణమైన మద్దత్తును ప్రకటించింది. అలాంటి పోరాటాలను దేశంలో అనేక యితర ప్రాంతాల్లో అభివృద్ధి చేయవలసిందిగా మహాసభ పిలుపునిచ్చింది. తెలంగాణా పోరాటాన్ని బలపరుస్తూ కార్మికవర్గ ఉద్యమాలను అభివృద్ధి చేయవలసిందిగా కూడా కోరింది చివరికవి సాయుధ విప్లవానికి దారితీయగలవనే అభిప్రాయాన్ని వెలిబుచ్చింది.

కేరళ రాష్ట్రంలో వాయలార్-పునప్రా లాంటి మహోజ్వల పోరాటాలు జరిగాయి. పశ్చిమ బెంగాల్, త్రిపుర రాష్ట్రాల్లోని కొన్ని ప్రాంతాల్లో సాయుధ రైతాంగ చర్యలు జరిగాయి. బొంబాయి రాష్ట్రంలోని వర్లీ రైతాంగ తిరుగుబాటు జరిగింది. అలాగే దేశంలోని వివిధ ప్రాంతాల్లో సమరశీల రైతాంగ పోరాటాలు అనేకం జరిగాయి. ఆ పోరాటాల సందరగింగా పలుచోట్ల పోలీసులకు, రైతులకు మధ్య సాయుధ సంఘర్షణలు జరిగాయి. అయితే యీ పోరాటాలేవీ నిలబడగలగడంగానీ, గెరిల్లా సాయుధ పోరాటాలుగా అభివృద్ధి చెందడంగానీ సంభవించలేదు.

సరిగ్గా ఆ సమయంలోనే భారత కమ్యూనిస్టు పార్టీ అగ్రనాయకత్వం అనుసరించుతున్న రాజకీయ విధానాన్ని నిశితంగా ఖండిస్తూ 'అంతర్జాతీయ కమ్యూనిస్టు పత్రికగా వున్న ''ఫర్ ఎ లాస్టింగ్ పీస్ ఫర్ ఎ పీపుల్స్ డెమోక్రసీ'' ఒక సంపాదకీయాన్ని ప్రచురించింది. ఆ సంపాదకీయం మూలంగానూ, దాని

పర్యవసానంగా పార్టీలో జరిగిన ఆంతరంగిక చర్చలు, పోరాటం ఫలితంగానూ పార్టీ కేంద్రకమిటీ, పొలిట్‌బ్యూరోలోనూ తీవ్రమైన మార్పులు జరిగాయి. పునర్నిర్మాణ కేంద్రకమిటీ చండ్ర రాజేశ్వరరావు ప్రధాన కార్యదర్శిగా ఒక నూతన పొలిట్‌బ్యూరోను ఎన్నుకున్నది.

కొత్తగా ఏర్పడిన కేంద్రకమిటీ, పొలిట్‌బ్యూరో రూపొందించిన నూతన రాజకీయ విధానం క్లుప్తంగా యిలా వుంది :

- పార్టీ ద్వితీయ మహాసభలో కార్యక్రమాన్ని గురించి యివ్వబడిన అవగాహన, ఆ తరువాత ''ఎత్తుగడల పంథా''లో వివరించబడిన అవగాహన నిరాకరించబడింది.

- ఒకే దశ విప్లవమన్న థీసిస్, అంటే బారతదేశంలో ప్రజాతంత విప్లవం, సోషలిస్టు విప్లవమూ - రెండూ కలిసే వుంటాయనే సిద్ధాంతం నిరాకరించబడింది.

ధనిక రైతాంగంతో సహా బూర్జువావర్గమంతా జనతా ప్రజాతంత్ర విప్లవానికి శత్రువులుగా మారారన్న సూత్రీకరణ తిరస్కరించబడింది.

భారత విప్లవం చైనామార్గాన్ని అనుసరించాలనే దృక్పథం సరియైనదని అంగీకరించబడింది. ఎక్కడ అవకాశాలు ఏర్పడితే అక్కడల్లా తెలంగాణా పోరాట నమూనాలో విశాలమైన వ్యవసాయ విప్లవ పోరాటాలను అభివృద్ధి చేయడానికి ప్రయత్నించాలని నిర్ణయించబడింది.

భారత కమ్యూనిస్టు పార్టీలో వివాదాస్పదంగా వున్న అన్ని సమస్యలపై సోవియట్ పార్టీ నాయకులతోనూ, కామ్రేడ్ స్టాలిన్‌తోనూ చర్చించి విసరణలను కోరడానికిగాను చండ్ర రాజేశ్వరరావు, మాకినేని బసవపున్నయ్య, అజయ్‌కుమార్ ఘోష్, ఎస్.ఏ. డాంగేలతో కూడిన ఒక పార్టీ ప్రతినిధి వర్గం మాస్కోకు పంపించబడింది. మన పార్టీ ప్రతినిధివర్గంతో చర్చించి, సహాయపడేందుకు కామ్రేడ్ స్టాలిన్ నాయకత్వాన కామ్రేడ్స్ స్టాలిన్, మోలటోవ్, మాలెంకోవ్, సుస్లోవ్‌లతో కూడిన ఒక కమిషన్‌ను సోవియట్ పార్టీ కేంద్రకమిటీ నియమించింది.

సోవియట్ పార్టీ నాయకులతోనూ, కామ్రేడ్ స్టాలిన్‌తోనూ మన ప్రతినిధివర్గం జరిపిన చర్చలను గురించి కేంద్రకమిటీకి ఎరుకపర్చి అవసరమైన రాజకీయ, నిర్మాణ సంబంధమైన నిర్ణయాలను తీసుకునే ఉద్దేశంతో యీ కేంద్రకమిటీ సమావేశం ఏర్పాటుచేయబడింది. 1950 మేలో ఎన్నికైన ప్రధాన కార్యదర్శి రాజేశ్వరరావు, పొలిట్‌బ్యూరో సభ్యులు రాజీనామాలు దాఖలుచేశారు. నాయకత్వంలో తాము కొనసాగడం వలన పార్టీలో ఐక్యతనేర్పర్చి, నూతనంగా రూపొందించబడిన పార్టీ విధానాన్ని అమలుజరిపేందుకు సరియైన వాతావరణం వుండదనే ఉద్దేశంతో వారు ఆ విధంగా రాజీనామా యివ్వబడింది. తత్ఫలితంగా పొలిట్‌బ్యూరోను పునర్నిర్మించడం జరిగింది. కామ్రేడ్ అజయ్‌కుమార్ ఘోష్ కేంద్రకమటీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకోబడ్డాడు.

## తెలంగాణాపై 1951 మేలో కేంద్రకమిటీ చేసిన తీర్మానం

గత ఐదేళ్ళుగా తెలంగాణాలో సాగుతున్న పోరాటం విషయంలో అవలంభించిన విదానాన్ని గురించీ, పద్ధతులను గురించీ, అవలంభించవలసిన పద్ధతులను గురించీ, పార్టీలోనూ, తెలంగాణా రైతాంగపోరాటంవల్ల సానుభూతిగా వున్న కొన్ని వర్గాలలోనూ కొన్ని ప్రశ్నలు సందేహాలు తలెత్తాయి.

కేంద్రకమిటీ ఖచ్చితంగా ఒక విషయాన్ని నొక్కిచెప్పదల్చుకున్నది. అదేమిటంటే, తెలంగాణా పోరాటంలో అనుసరించవలసిన విధానాలను గురించి ఎత్తుగడలను గురించీ కేంద్రకమిటీకి సూచనలివ్వడానికి దేశంలోని అన్ని ప్రాంతాల్లోనూ వున్న పార్టీ యూనిట్లకూ, పార్టీసభ్యులకూ హక్కు వుంది. వాటిని గురించి వారు అలా సూచనలు చేయడం వారి విద్యుక్త ధర్మం కూడా అయితే, యీ సమస్యలను ప్రధానంగా నిర్ణయించవలసింది తెలంగాణా ప్రజానీకమే. ఫ్యూడల్ దోపిడీకి వ్యతిరేకంగానూ, భూమికోసం, స్వాతంత్ర్యం కోసం ఆ మహత్తర పోరాటాన్ని ప్రారంభించి, దాన్ని కొనసాగించి, అంతులేని బాధలు పడి, ఎనలేని త్యాగాలు చేసిన తెలంగాణా ప్రజానీకమే. ఆ ప్రజానీకంతో భుజంభుజం కలిపి, నిరంకుశ పీడనకు వ్యతిరేకంగా వారు సాగించిన వీరోచిత పోరాటానికి నాయకత్వం వహించానని చెప్పుకోవడానికి కమ్యూనిస్టు

పార్టీ గర్వపడుతూంది. అయినప్పటికీ ప్రజాభీష్టంతో నిమిత్తం లేకుండా, తన యిష్టం వచ్చినట్లు పోరాటాలను గురించి నిర్ణయాలు చేయడం, వాటిని కొనసాగించడమో, ఉపసంహరించడమో సాగించే అలవాటు గల కాంగ్రెసు కాంగ్రెసు పార్టీలాగా కమ్యూనిస్టు పార్టీ వ్యవహరించజాలదు.

భారత ప్రభుత్వం హైదరాబాద్ సంస్థానంలోకి తన సైన్యాలను పంపించింది. బూజుపట్టిన నైజాం ఫ్యూడల్ పరిపాలనను అంతంచేసి అక్కడ ప్రజాతంత్ర పరిపాలనను నెలకొల్పడానికేనని చెప్పుకున్నది. కాని, యీ మాటల బూటకత్వాన్ని సైన్యాలు ప్రవేశించిన అనంతరం మూడు సంవత్సరాల్లో అభ్యుదయ కాముకులంతా గుర్తించారు. వందలాది సభలు, ప్రదర్శనలు, విజ్ఞప్తులు మొదలైనవాటిద్వారా ప్రజలంతా ఏకకంఠంతో జరిపిన ఆందోళనే పన్నెండుమంది తెలంగాణా వీరులపై విధించబడిన ఉరిశిక్షను ప్రభుత్వం రద్దుచేసి, భూమి ప్రజలకు తిండి లభింపజేసేందుకు వ్యవసాయ సంస్కరణలను అమలుజరపాలనే సమస్యను ప్రభుత్వం వెనక తిష్టవేసుకునివున్న స్వార్థపర అభివృద్ధి నిరోధక వర్గాలు దేశంమొత్తంమీదనే బుట్టదాఖలు చేశాయి.

ఇలాంటి పరిస్థితుల్లో తెలంగాణా ప్రజా ఉద్యమాన్ని రక్షించడమంటే, లక్షలాది వ్యవసాయ కార్మికుల, రైతుల స్వాధీనంలో వున్న భూమిని కాపాడడమూ, కౌలు, వడ్డీల తగ్గింపును, వెట్టిచాకిరీ నుండి విముక్తి సాధించడమే కాగలదు. ఇవన్నీ వీరోచిత పోరాటాల ద్వారా సాధించబడినవే. వీటిని నేడు కాపాడుకోవడమంటే కాగితాలమీద వాగ్దానాల రూపంలోగాక, దేశం మొత్తంమీద వాస్తవంగా వ్యవసాయ సంస్కరణలను సాధించుకునే మార్గాన్ని చూపడమే కాగలదు.

అదే సమయంలో, తెలంగాణా రైతుల ప్రయోజనాలను సంరక్షించి, కాపాడే దృష్టితోనూ, ఆ ప్రాంతంలో శాంతియుత పరిస్థితులను పునరుద్ధరించే దృష్టితోనూ, సంప్రదింపుల ద్వారా అంగీకారం కుదుర్చుకుని యీ సమస్యను పరిష్కరించేందుకు కేంద్రకమిటీ తన సంసిద్ధతను వెల్లడి చేయదల్చుకున్నది.

తెలంగాణా పోరాటం నెహ్రూ ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి కొనసాగించబడుతున్నదని కొందరు భావిస్తున్నారు. కాని భూమికోసమూ, ఫ్యూడల్ భూస్వామ్య పీడననూ, నైజాం పాలననూ అంతమొందించడంకోసం తెలంగాణా రైతులు సాగిస్తున్న యీ పోరాటం నెహ్రూ ప్రభుత్వం ఏర్పడడానికి చాలా కాలం ముందే అంటే 1946లోనే ప్రారంభమైందన్న వాస్తవాన్ని వారు గుర్తించడంలేదు. నెహ్రూ సైన్యాలు ఆ నైజాం నశాబుతోనే చేతులు కలిపి, పారిపోయిన నూస్వాములను, తిరిగి తసీకునివచ్చాయి. కనుక నెహ్రూ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కూడా భూస్వాముల పీడనకు వ్యతిరేకంగా రైతుల ప్రయోజనాల రక్షణకోసం అదే పోరాటాన్ని కొనసాగించవలసి వచ్చింది. అందువలన తెలంగాణా రైతాంగ పోరాటం ప్రారభం కావడంగానీ, కొనసాగడంగానీ నెహ్రూ ప్రభుత్వాన్ని కూలద్రోయడానికికాదనీ, ఫ్యూడల్ భూస్వామ్య పీడనను తుదముట్టించడంకోసమేననే విషయం అందరూ తెలుసుకోవాలి. ఫ్యూడల్ భూస్వామ్య పీడనను నిర్మూలించేందుకు జరిగే పోరాటం అవసరమనుకున్న విషయాన్ని దేశం అభ్యుదయంవైపు పురోగమించాలని వాంఛించేవారంతా అంగీకరిస్తారు. ఎందువల్లనంటే, అలాంటి పోరాటం విజయం పొందడం ద్వారానే అందరికీ తిండి, అందరికీ పని, అభ్యుదయమూ, స్వాతంత్ర్యమూ చేరగలవు.

ఈ లక్ష్యాన్ని దృష్టిలో వుంచుకునే కేంద్రకమిటీ పొలిట్‌బ్యూరోను యీ క్రింది విధంగా ఆశించుతోంది

1. తెలంగాణా సమస్యను సమీక్షించి తెలంగాణా పోరాటాన్ని జయప్రదం చేసేందుకు అవసరమైన అన్ని మార్గాలను, పద్ధతులను అనుసరించాలి.
2. తెలంగాణా రైతుల డిమాండ్లకు దేశంలోని ప్రజలందరి సానుభూతి సహకారాలను సంపాదించాలి. తెలంగాణాలో ఇలిటరీ సాగిస్తున్న అత్యాచారాలనూ, నిరగింధ పనివిధానాన్ని ప్రతిఘటించడంలో దేశంలోని ప్రజలందరి, కార్మికుల, కర్షకుల సహాయాన్ని సమీకరించేందుకు పార్టీ యూనిట్లన్నీ పార్టీ సభ్యులందరూ పూనుకునేలా చేయాలి.
3. మిలిటరీ దాడుల నుంచీ, అత్యాచారాలనుంచీ తెలంగాణా ప్రజలను కాపాడేందుకు ముందుకు రావాల్సిందిగా ప్రజాతంత్రవాదులందరికీ కేంద్రకమిటీ విజ్ఞప్తిచేస్తోంది.
4. తెలంగాణా రైతాంగానికి సంబంధించిన యీ దిగువ కోర్కెలకు మద్దత్తుగా ప్రజలను సమీకరంచవలసిందిగా కేంద్రకమిటీ అందరికీ విజ్ఞప్తిచేస్తోంది.

**కోర్కెలు :**

ఇప్పుడు వ్యవసాయ కార్మికులు, రైతులు సేద్యం చేసుకుంటున్న భూములన్నీ వీరి హక్కు నుక్తంగా వుండాలి. సేద్యంచేస్తున్న ఏ రైతునుగానీ, వ్యవసాయ కార్మికుడ్నిగానీ భూమినుండి వెళ్ళగొట్టరాదు. రైతుల స్వాధీనం నుంచి బలవంతంగా లాక్కున్న బూములన్నింటినీ తిరిగి ఆయా రైతులకు యిచ్చివేయాలి.

అడవి ప్రాంతాల్లో నివసించేవారందరూ అటవీ సంపదను స్వేచ్ఛగా తమ స్వంత అవసరాలకోసం ఉపయోగించుకునేందుకు, షమ్ముకునేందుకు హక్కును కలిగివుండాలి. అలాగే తాము ఎన్నుకున్న పంచాయితీల అజమాయిషీకింద అడవుల్లోని భూములను స్వేచ్ఛగా సాగుచేసుకునేందుకు వారికి హక్కు వుండాలి.

గ్రామ వ్యవహారాలనన్నింటినీ స్త్రీ పురుషులంతా కలిసి ఎన్నుకునే పంచాయితీలే నిర్వహించాలి.

తెలంగాణాలో సాయుధ బలగాలన్నింటినీ వెంటనే ఉపసంహరించుకోవాలి. హోంగార్డు దళాలను రద్దుచేయాలి.

శిక్షలు పొందిన, డిటెయిన్ చేసిన రాజకీయ ఖైదీలనూ, తెలంగాణా ఉద్యమానికి సంబంధించిన వారందర్నీ విడుదలచేయాలి. పెండింగ్‌లో వున్న కేసులను, వారెంట్లను ఉపసంహరించుకోవాలి. ఉమ్మడిగా విధించబడిన జరిమానాలన్నింటినీ రద్దుచేయాలి. ఆంధ్ర మహాసభ, కమ్యూనిస్టు పార్టీలపై విధించిన నిషేధాన్ని ఉపసంహరించుకోవాలి. పౌరసత్వ హక్కులన్నింటినీ పునరుద్ధరించాలి.

నైజాం వంశ పరిపాలనను, హైదరాబాద్ సంస్థానాన్ని రద్దుచేసి అందులోని ఆయా భాషా ప్రాంతాలను ఆంధ్ర, మహారాష్ట్ర, కర్నాటక భాషా రాష్ట్రాల్లో విలీనంచేసే సమస్యను హైదరాబాద్ సంస్థానంలోని ప్రజలు వయోజన ఓటింగ్ ద్వారా ఎన్నుకునే ఒక రాజ్యాంగసభ నిర్ణయానికి వదిలివేయాలి.

1952 ఫిబ్రవరి మాసంలో ఐక్య తెలంగాణా కమిటీ ఏర్పాటుచేబడింది. కామ్రేడ్ సుందరయ్య యీ కమిటీకి కార్యదర్శిగా ఎన్నికయ్యారు. కామ్రేడ్స్ బసవపున్నయ్య, రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడిడ, మగ్దుమ్, దేవులపల్లి వెంకటేశ్వరరావు, బీమిరెడ్డి నర్సింహారెడ్డిగార్లతో సెక్రటేరియట్ ఏర్పడింది. ఏ సమస్యపైన అయినా విబేధాలు అదేపనిగా కొనసాగితే మూడింట రెండు వంతుల మెజారిటీతో నిర్ణయాలు తీసుకోవాలని అంగీకరించబడింది.

ఆయుధాలను అప్పగించనంతకాలం మన కామ్రేడ్స్‌ను వారు వేటాడడం తగ్గదని అర్ధమైంది. అప్పుడు తెలంగాణా కమిటీ సమావేశంపై ఆయుధాలు మనవారివద్ద వుండడం వలన ప్రయోజనమేమీ లేదనీ, పైపెచ్చు మనపై కక్షసాధించేందుకు ప్రభుత్వానికి అదొక సాకుగా ఉపయోగపడగలదని భావించి, ఆయుధాలను అప్పగింలని ఏకగ్రీవంగా నిర్ణయించింది.

తెలంగాణా సాయుధ రైతు గెరిల్లా పోరాటరూపాన్ని ఉమసంహరించుటకు గల కారణాలెట్టివో సవివరంగా పార్టీసభ్యులకు, సానుభూతిపరులకు తెలియజస్తూ 1952 నవంబరులో హైదరాబాదు స్టేట్‌కమిటీ కార్యదర్శివర్గంగా పనిచేస్తున్న సుందరయ్య, బసవపున్నయ్య, దేవులపల్లి వెంకటేశ్వరరావుగార్లు ప్రకటంచిన లేఖలోని అంశాలు.

విశాలంధ్ర సెక్రటేరియల్ సభ్యులు తెలంగాణాను గూర్చి, కేంద్రకమిటీముందు రిపోర్టునిచ్చే సందరాగింలో యీ క్రింది విషయాలను వివరించారు. 1. కాంగ్రెసు ప్రభుత్వం మూడు వారాలలోనూ, మూడు నెలలోనో గోటితో గిల్లివేస్తానని ప్రగలాగిలు పలికిన తెలంగాణా సాయుధ ప్రతిఘటన, మూడేండ్లయినా అణచివేయ విఫలమైంది; 2. భారత సైన్యలు ప్రవేశకాలంలో రెండు మూడు జిల్లాలకే పరిమితమైన తెలంగాణా పోరాటం, గత మూడేండ్లుగా దాదాపు అన్ని తెలుగుజిల్లాలకు (ఏదో ఒక ప్రాంతంలోనైనా) వ్యాపించింది; 3. ప్రభుత్వం ఏటా దాదాపు ఏడెనిమిద కోట్ల రూపాయల ఖర్చుపెట్టి యాభైవేల వరకూ పోలీసు, మిలిటరీ బలగాలను వినియోగించవలసివచ్చింది; 4. ఏండ్ల తరబడి యీ తెలంగాణా రైతాంగాన్ని హింసించ వినియోగించిన పోలీసు, సైనిక బలగంలో కొంతభాగానికి తమలాంటి పేదలైన తెలంగాణా రైతుకూలీ ప్రజలను హింసించడానికి వ్యతిరేకమైన భావాలు పుట్టసాగాయి. అందుకు నిదర్శనలున్నాయి. ఇంకా దీర్ఘకాలం సాగేకొద్దీ పేద, కూలీ రైతు ఎపజల నుండి వచ్చిన ప్రభుత్వ సైనికులలో

వ్యవసాయ విప్లవ భావాలు ఎపబలుతాయని ప్రభుత్వం భయపడసాగింది; 5. మిలిటరీ పశుబలప్రయోగంతో తెలంగాణా రైతాంగాన్ని పైకి అణచిపెట్టినట్లు కనిపించినా, వారిలో బహుసంఖ్యాకులకు కమ్యూనిస్టు పార్టీపైన అచంచల విశ్వాసం సడలలేదనీ, మరింత హెచ్చుతోందనీ, పండిత సుందర్‌లాల్, రామానంద తీర్థ, వినోభాభావే మొదలుగా గలవారి రిపోర్టులన్నీ ప్రభుత్వానికి అందినాయి; 6. మిలిటరీ గుడారాలున్న గ్రామాలలో తప్ప తక్కిన గ్రామాల నుండి పట్టణంలలోకి పారిపోయిన భూస్వాములగానీ, పటేలు పట్వారీలుగాని తిరిగివచ్చుటలేదు. వారికి విశ్వాసం కలిగించడంలో ప్రభుత్వం విఫలమైంది. తుదకు వినోభాభావే భూస్వాములను ''మీరంతా పనికిరాని పిరికివాళ్ళు. చావుకు తెగించైనా గ్రామాలకు పొమ్మ''ని ఉపదేశాలు యివ్వవలసివచ్చింది. ఒక్క మాటలో చెప్పవలసివస్తే కాంగ్రెసు ప్రభుత్వం మిలిటరీ పరిపాలనను కొనసాగగించగలుగుతుందేగాని, హెచ్చుభాగంలో సివిల్ పరిపాలన సాగించ పూర్తిగా విఫలమైంది. దాదాపు తెలంగాణా జిల్లాలలోని అన్ని అడవుల నుండి ఫారెస్టు ఉద్యోగులంతా పరారైపోయి అక్కడ ప్రజలు అడవి ఫలసాయాన్ని అనుభవి,చడం, ఏ దొంగ దోపిడీ పన్నులు చెల్ల,చకపోవడం జరుగుతోంది; 7. రైతులు పోరాటంలో తాము పంచుకున్న భూములను మిలిటరీ కేంద్రాలున్న చోట్ల తిరిగి కొంతభాగాన్ని భూస్వాములు ఆక్రమించుకున్నప్పటికీ హెచ్చుభాగం లోగడ కౌలుభూములన్నీ రైతుల స్వాధీనంలో వుంచక తప్పలేదు. పోలీసు జబర్దస్తీతో మాత్రము కౌళ్ళను కొంతమటుకు వసూలుచేసుకోగల్గుతున్నారు. రైతులను వెళ్ళగొట్టిన అనేక వేల ఎకరాల భూములు అట్టే బంజరులుగా పాడుపెట్టవలసివచ్చింది; 8. ప్రభుత్వం ప్రారంభించి బ్రిగ్సు పాల్ను అనేక వేల మంది ప్రాణాలను బలిగొన్నప్పటికీ విజయంగాక విఫలమైపోవడం ప్రభుత్వం గమనించింది.

మరొకవైపున మన పోరాటంలో పొడసూపిన బలహీనతలను కూడా మన విశాలాంధ్ర సెక్రటేరియట్ సభ్యులు వివరించారు. 1. వంటరిగా నిలిచి మూడేండ్లుగా సాగిస్తూవచ్చిన సాయుధ ప్రతిఘటన ఎన్నో కఠిన సమస్యలను విపరీతమైన శత్రుమిలిటరీ బలగాలను ఎదుర్కొనవలసివచ్చింది. దాని ఫలితంగా మన లీగల్ ప్రజాసంఘాలు నిర్మాణస్వరూపం కోల్పోయి దెబగితిన్నాయి. ఇల్లీగల్ ప్రజాసంఘాలు నిర్మించజాలకపోయాం. కాల్చివేయమడి, జైళ్ళలో బంధించబడి పార్టీకేడర్‌ను నష్టపోవడం జరిగింది. అందుచే పార్టీ నిర్మాణ,లో గండ్లుపడ్డాయి. సాయుధ గెరిల్లా పోరాటాన్ని విస్తృతంచేసి, మరింత హెచ్చుసంఖ్యలో ప్రజలను సమీకరించడానికి అవసరమైన పార్టీ నిర్మాణం, ప్రజాసంఘ నిర్మాణం లోపించాయి; 2. సాయుధ గెరిల్లా పోరాటంపై నిర్దిష్టమైన, సరియైన సిద్ధాంజ్ఞానం, ఏ రీతిగా నూతన పాలసీ డాక్యుమెంట్లు వివరిస్తున్నాయో, అట్టి వివరణ గతంలో లేకపోవుటచే, దాని ఫలితంగా పోరాటంపై అనేక పొరపాటు ప్రభావాలు పడ్డాయి. ఏ వర్గాల భూములు పంచాలి? ఏయే వర్గాలను ఐక్యసంఘటనలో సమీకరించాలి? ఏయే పోరాటరూపాలు అవలంభించాలి? ఏవి నిషేధించాలి? ఏ లక్ష్యాలతో ఏ దిశగా తెలంగాణా పోరాటాన్ని గుర్తించి పనిచేయాలి? మున్నగు సమస్యలపైబడ్డ చెడు ప్రభావాలున్నాయి. వాటిని తొలగించుకొనుట అవసరం; 3. పార్టీలో ఏర్పడ్డ అంతరంగిక చర్చలు, సంక్షోభం, తెలంగాణా పార్టీ యూనిట్‌లో కూడా ఏర్పడిన తీవ్ర బేధాభిప్రాయాలు పార్టీ ఐక్యతకు ప్రమాద లక్షణాలుగా ముందుకు వచ్చాయి.

1951 మే నెలలో భారత కమ్యూనిస్టు పార్టీ కేంద్రకమిటీ సమావేశ, జరిగింది. అదే సమయంలో తెలంగాణా పోరాట భవిష్యత్తును గురించి చర్చించేందుకు ఆంధ్రకు సంబంధించిన కేంద్రకమిటీ సభ్యులు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. తెలంగాణా సాయుధ గెరిల్లా పోరాటాన్ని కొనసాగించుటకు గల అవకాశాలు హెచ్చుగా వునాయన్న తన అభిప్రాయాన్ని వ్యక్తపరిచే ఒక థీసిస్‌ను రాజేశ్వరరావుగారు ఆ సమావేశంలో చర్చకు పెట్టారు.

1. వీరోచిత తెలంగాణా సాయుధ రైతాంగ గెరిల్లా పోరాటం, గత ఐదేండ్లుగా వొంటరిగా నిలబడి, మొదట నైజాం, అతని రజాకారు మూకలనూ ఆ తరువాత నెహ్రూ-నిజాం నవాబుల ఉభయుల సైన్యాలనూ వ్యతిరేకించి పోడగలగడం, అందులోనూ కాంగ్రెస్ హోమ్‌గార్డులను మినహాయించినప్పటికీ సుమారు యాభై వేల సైనికులను ఎదిరించి నిలబడగలగడం. పోరాటాన్ని తెలంగాణాలోని ఎనిమిది జిల్లాలకు విస్తరింపజేయగలగడం ఇదంతా కూడా పార్టీ అనుసరించిన సంస్కరణ, సెక్టేరియన్ పాలసీల ఫలితంగా ఉద్యమానికి సంభవించిన తీవ్ర హాని. తరువాత సైతం సాధించగలగడం చూస్తే, ఆ ఉద్యమానికి గల అపారమైన అవకాశాలు మనకు ప్రస్ఫుటం చేస్తున్నాయి. ఏమైనప్పటికీ, అత్యున్నతమైన అంతర్జాతీయ

కమ్యూనిస్టు నాయకత్వంచే ఆమోదించబడిన నూతన కార్యక్రమం, ఎత్తుగడల పంథా మన ముందున్న దృష్ట్యా, తెలంగాణాలోని నేటి పరిస్థితులను క్లుప్తంగా సమీక్ష చేసుకుని తదనుగుణ్యంగా మన లక్ష్యాలను, కర్తవ్యాలను, ఎత్తుగడలను పునర్నిర్దేశించుకోవడం ఎంతైనా అవసరం.

2. పరిస్థితులు స్థూలంగా యీ క్రింది విధంగా వున్నాయి :

అ) సాయుధ గెరిల్లాదళాలను, కార్యకర్తలను వర్ణనాతీతమైన చిత్రహింసలకు గురిచేస్తున్నప్పటికీ, ప్రజలు వారికి భోజన, రక్షణ సౌకర్యాలను కలుగజేయడం, శత్రువులయొక్క రాకపోకలను గురించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు వారికి అందజేయడం వగైరా చేస్తూనే వున్నారు. వారు కొద్ది సంఖ్యలో దళాలుగా కూడా ఏర్పడుతున్నారు. తాము పంచుకున్న భూములను, సాధించుకున్న విజయాలను అనేక పద్ధతుల ద్వారా కాపాడుకుంటూనే వున్నారు. తమ దైనందిన సమస్యలపై వారు పాక్షిక పోరాటాలను సాగించడమేగాక శత్రువర్గం యొక్క సాయుధ బలగాలపై జరిగే దాడుల్లో కూడా పాల్గొంటున్నారు. అయితే యిది సాయుధ రైతాంగ గెరిల్లా పోరాటాన్ని పటిష్టంగా సాగించడానికి అవసరమైన విస్తృత స్థాయిలో లేదు. ఇందుకు ప్రధాన కారణం, ఈ బలహీనతలను మనం తొలగించుకుంటే ప్రజలను వారి కోర్కెలపైన విస్తృత వ్యాపిత పోరాటాల్లోకి తీసుకునిరావడం సాధ్యమవుతుంది.

అయితే యింతమాత్రాన శత్రువు తన పరిపాలనను తిరిగి నెలకొల్పుకున్న ప్రాంతాలుగానీ, భారీయెత్తున మిలిటరీని కేంద్రీకరించడం ద్వారా రైతుల స్వాధీనం నుండి భూములను లాక్కున్న పరిస్థితులుగానీ లేవని అర్థంచేసుకోరాదు. ఉదాహరణకు, భారత యూనియన్ సైన్యాలు జోక్యంకలిగించుకున్నప్పటి నుండీ నల్లగొండ, వరంగల్ జిల్లాలోని మైదానపు ప్రాంతాల్లో మన కాంటాక్టులను తిరిగి నెలకొల్పుకోలేకపోయాం. అయితే తెలంగాణా మొత్తంలో అలాంటి పరిస్థితి లేదు.

ఆ) పార్టీ నిర్మాణ పరిస్థితి, గెరిల్లాదళాల, ప్రజాసంస్థల పరిస్థితి చాలా బలహీనంగా వుంది. పార్టీ నేడు ప్రాంతీయ, ఏరియా కమిటీల రూపంలోనూ, గ్రామసీమల్లో జోనల్ ఆర్గనైజర్ల, రాజకీయ దళాలు లేదా పార్టీసభ్యుల రూపంలోనూ వుంది. వున్న పెద్ద లోపమేమంటే, గ్రామాల్లో ప్రాథమికంగా పార్టీ యూనిట్‌గా పనిచేసే సెల్ లేకపోవడం.

గెరిల్లాదళాల రాజకీయ, మిలిటరీ స్థాయి తక్కువగా వుండం మూలంగా శత్రువుయొక్క సాయుధ బలగాలపై తమ దాడులను కేంద్రీకరించకుండా, ప్రధానంగా వ్యక్తిగత భూస్వాములపైనా, వారి తైనాతీలపైనా కేంద్రీకరించడం జరుగుతున్నది.

ఆంధ్ర మహాసభ లాంటి ప్రజాసంస్థను ప్రతి ఒక్కరూ ఆదరాభిమానాలతో ఆహ్వానించుతున్నప్పటికీ, దానికి ఒక రూపం అంటూ లేదు.

ఇంకా యితర బలహీనతలు వున్నప్పటికీ మన సాయుధ గెరిల్లా పోరాటానికి ఆటంకదాయకంగా వున్న ప్రధానమైన బలహీనత యిదే.

దీనికి తోడు నేడు పార్టీలో వున్న ఆంతరంగిక విబేధాలు విచ్ఛిన్నానికి ఉపయోగపడుతున్నాయి.

ఇ) మన ఉద్యమంలో వున్న మరో తీవ్రమైన బలహీనత ఏమంటే, నగరాల్లోనూ పట్టణాల్లోనూ కార్మికవర్గ, విద్యార్థి, తదితర మధ్యతగతి ఉద్యమాలు బలహీనంగా వుండడం. దీని మూలంగా శత్రువు తన బలాన్నంతటినీ గెరిల్లాపోరాట ప్రాంతాలపై కేంద్రీకరించడానికి స్వేచ్ఛను కలిగివుంటున్నాడు.

ఈ) ఆంతరంగిక వైరుధ్యాల ఫలితంగానూ, ప్రజల నుండి అది వేరుపడి వుండడంవల్లనూ శత్రుశిబిరం నేడు గందరగోళ పరిస్థితిలో వుంది. కాంగ్రెసులో విబేధాలు, ముల్కీ-నాన్ ముల్కీ వివాదం, మొత్తంగా ముస్లిం ఆఫీసర్లను తొలగించడం వగైరాల మూలంగా రాజ్యాంయంత్రం తీవ్రంగా బలహీనపడడం ఇందుకు తోడ్పడుతున్నది. ఇదేగాక గత మూడు సంవత్సరాలుగా నెహ్రూ ప్రభుత్వం గెరిల్లా పోరాటాన్ని అణచలేక విఫలంపొందడంతో భూస్వాములలో కొందరు ముఖ్యంగా చిన్న భూస్వాములు యీ ఉద్యమాన్ని ప్రభుత్వం అణచివేయడం అసాధ్యమనే అభిప్రాయానికి వచ్చి రైతాంగంతో రాజీపడడానికి వస్తున్నారు,

3. తెలంగాణాలో ప్రజాసామాన్యం సాయుధ రైతాంగ గెరిల్లా పోరాటాన్ని కొనసాగించడానికి సంసిద్ధతను

చూపెడుతున్న దృష్ట్యానూ, శత్రుశిబిరం ప్రజల నుండి వేరుపడి, ఆంతరంగిక వైరుధ్యాలలోనూ, గందరగోళంలోనూ చిక్కుకున్న దృష్ట్యానూ, భారతదేశంలోని పలు ప్రాంతాల్లో తీవ్రతరమవుతున్న ఆర్థిక సంక్షోభ ఫలితంగా విశాల ప్రజానీకం తమ దైనందిన కోర్కెలకోసం విస్తృత ప్రజాపోరాటాల్లోకి తమంతట తామే ముందుకు రావడందృష్ట్యా, అఖిల భారత స్థాయిలో కాంగ్రెసు విచ్ఛిన్నమవుతున్న దృష్ట్యా, మన బలహీనతలను తొలగించుకుని తెలంగాణాలో సాయుధ గెరిల్లా పోరాటాన్ని కొనసాగించుకోగలం. అయితే మన ఉద్యమాన్ని పార్టీ నూతన కార్యక్రమం, ఎత్తుగడల పంథాకు అనుగుణంగా పూర్తిగా కొత్త పట్టాలపై నడుపుకోవలసివుంటుంది.

4. మన ఉద్యమ లక్ష్యం నెహ్రూ ప్రభుత్వాన్ని కూలదోసి ప్రజారాజ్యాన్ని నెలకొల్పుకోవడంగా పెట్టుకొనకుండా భూములనూ, ప్రజా ఉద్యమాన్ని సంరక్షించుకోవడంగనూ, మిలిటరీ హోమ్‌గార్డుల, భూస్వాముల నిరగింధ విధానాన్ని ప్రతిఘటించే లక్ష్యాన్ని వుంచుకోవాలి. ఈ కనీస కోర్కెల సాధనకోసం సాయుధ పోరాటాన్ని కొనసాగించాలి. అలాగే వయోజన ఓటింగ్ ప్రాతిపదికపైన ఎన్నికైన రాజ్యాంగసభ ద్వారా సంస్థాన భవష్యత్తును నిర్ణయించాలని డిమాండ్ చేయాలి.

## ఎత్తుగడల మార్పు

1. బడా ఫ్యూడల్ భూస్వాములను వేరుచేసి చిన్న భూస్వాములతో రాజీలు చేసుకోవాలి.
2. మన పోరాటాన్నంతా సాయుధ బలగాలపైనా, పోలీసు హోంగార్డులపైనా కేంద్రీకరించాలేగాని చిన్న భూస్వాములపై కాదు.
3. పార్టీని, దళాలను ప్రజాసంస్థలను నిర్మించడంపైనా వాటిని ఎడ్యుకేట్ చేయడంపట్ల మనం కేంద్రీకరించి పనిచేయాలి.
4. పైన ఉదహరించిన డిమాండ్లపై విస్తృత ప్రచారాన్ని సాగించి, అభ్యుదయ గ్రూపులతోనూ, పార్టీలతోనూ ఐక్యంగావాలి.
5. తెలంగాణా సాయుధ గెరిల్లా ఉద్యమానికి మద్దత్తుగా ముందుకువచ్చేందుకు పట్టణాల్లో బలమైన కార్మికోద్యమాన్ని నిర్మించాలి.
6. పైన పేర్కొన్న డిమాండ్ల ప్రాతిపదికపై అవకాశం ఏర్పడినప్పుడు ప్రభుత్వంతో రాయబారాలు సాగించవచ్చు.

# విషయసూచిక


I. 1. బ్రిటీషువారు భారతదేశాన్ని ఆక్రమించుకొనముందున్న పరిస్థితి ........ 2

వర్తమాన, పారిశ్రామిక రంగం ........ 2

వ్యవసాయ రంగం ........ 5

''పారిశ్రామిక విప్లవం'' ........ 7

2. భూస్వామ్య విధానం - స్వయంపోషక గ్రామాలు ........ 9

3. 18వ శతాబ్దంలో భారత సంస్థానాలు, సమాజం ....... 15

4. ఐరోపా వర్తక స్థావరాల ఆరంభం ....... 25

5. బ్రిటీషువార భారతదేశ ఆక్రమణా క్రమం ....... 27

6. భారతదేశంలో బ్రిటీషువారి ఆర్థిక విధానాలు ....... 33

భూమిశిస్తు విధానం ....... 33

జమీందారీ విధానం ....... 34

రైత్వారీ విధానం ....... 35

మహల్వారీ విధానం ....... 36

7. వలసపాలనా ఫలితాలు ..........
36

8. ప్రథమ భారత స్వాతంత్ర్య సంగ్రామం ....... 39

9. ఆదివాసీ తిరుగుబాట్లు ....... 48

10. రైతాంగ తిరుగుబాట్లు ....... 51

11. 1858 తర్వాత వలస పాలనలో మార్పులు ....... 55

II. 1. భారతదేశంలో పెట్టుబడిదారీ విధానపు ప్రారంభదశ ....... 59

స్వదేశీ పరిశ్రమల పతనం ....... 59

పెద్ద స్వాతంత్ర్య వ్యాపారుల నాశనం - దళారీలు జననం ....... 60

దళారీ బూర్జువాజీ ....... 66

పెట్టుబడిదారీ ఉత్పత్తి ....... 69

2. 19వ శతాబ్దంలో సంస్కరణోద్యమాలు ....... 73

3. 19వ శతాబ్దంలో, 20వ శతాబ్ద ప్రారంభంలోనూ కుల ఉద్యమాలు ....... 74

4. పారిశ్రామిక పెట్టుబడిదారీ విధానపు రెండవ దశ ....... 77

మొదటి ప్రపంచయుద్ధం నుండి 1947 వరకు ....... 77

విదేశీ పెట్టుబడికి, భారత బడా పెట్టుబడికి గల వైరుధ్యాల ఫలితం ....... 82

1942, భారత బడా బూర్జువాజీ ....... 83

III. 1. బ్రిటీషు సామ్రాజ్యవాద వ్యతిరేక జాతీయోద్యమంలోని వివిధ దశలు ....... 88

కాంగ్రెసు ఆవిర్భావం ....... 88

**మొదటి వెల్లువ** ....... 89

**రెండవ వెల్లువ** ....... 91

మన్యం తిరుగుబాటు ....... 95

భారత పారిశ్రామిక కార్మికవర్గం పోరాటాలు ....... 96

**మూడవ వెల్లువ** ..... 115

చిట్టగాంగ్, పెషావర్, షోలాపూర్ ..... 120

పునప్రా-వాయలార్ ..... 121

**నాలుగవ వెల్లువ 1942** ..... 124

క్విట్ ఇండియా ..... 129

బడాబూర్జువాల పాత్ర ..... 132

**ఐదవ వెల్లువ (1944-1947)** ..... 134

రైతాంగ పోరాటాలు ..... 138

2. భారత స్వాతంత్రోద్యమంలో జాతీయ విప్లవకారుల పాత్ర ..... 140

IV. నూతన ప్రజాస్వామికం ..... 146

అనుబంధం - 1 : అర్ధఫ్యూడల్ గురించి ..... 150

అనుబంధం - 2 : అర్ధవలస గురించి ..... 162

అనుబంధం - 3 : తెలంగాణా సాయుధపోరాటం (1946-51) ..... 171

అనుబంధం - 4 : వివిధ దశలలో భారతదేశం పటాలు ..... 199

# నూతన ప్రజాస్వామిక విప్లవం